
EDITORIAL



# TRUTH AND UNDER - STANDING

*J.C. CHOATE*
Editor -in- chief

When Jesus stood before Pilate, He said, "My kingdom is not of this world : if my kingdom were of this world, then would my servants fight, that I should not be delivered to the Jews: but now is my kingdom not from hence.

"Pilate therefore said unto him, Art thou a king then?

"Jesus answered, Thou sayest that I am a king. To this end was I born, and for this cause came I into the world, that I should bear witness unto the truth. Every one that is of the truth heareth my voice.

"Pilate saith unto him, What is truth? And when he had said this he went out again unto the Jews, and saith unto them, I find in him no fault at all" (John 18:36-38).

"Pilate asked the age old question, What is truth? Man has forever been searching for the answer but it seems hard to come by. Watch the evening TV News, read the daily newspaper, as well as the weekly magazines, and you will discover that in the secular world it is difficult to get the truth on anything. Spiriually, Listen to the preachers of our day and read their writings, and you will find them to be contradictory on almost every subject.

**What is the truth then ?** How may we know what it is? First of all, we must go to the right source- to the Bible, to the Scriptures, to the word of God - and to that authority alone. We read that **God hath spoken** (Hebrews 1:1,2) and that **all the scripture is inspired of God** (2 Timothy 3:16,17). Finally, the Lord Himself says that we will be judged by His word (John 12:48). We therefore cannot add to it, subtract from it, or substitute for it. (Revelation 22:18,19). We must leave it alone, accepting it as it is. The Lord has told us in His word what He wanted us to know, and we cannot improve on that.

Christ said, "And ye shall know the truth, and the truth shall make you free" (John 8:32). Again, He said, "Sanctify them through thy truth: thy word is truth" (John 17:17). Then the Lord declared, "I am the way, the truth, and the life: no man cometh unto the Father, but by me" (John 14:6).

**But how can we know the truth?** by hearing it proclaimed and by reading the Scriptures. Christ said, "Go ye therefore and teach all nations..."(Matthew 28: 19). "Go ye into all the world, and preach the gospel to every creature" (Mark 16:15). Paul said, "So then faith cometh by hearing, and hearing by the word of God" (Romans 10:17). Again, he said, "Study to shew thyself approved unto God, a workman that needeth not to be ashamed, rightly dividing the word of truth" (2 Timothy 2:15). Then he said, "Preach the word; be instant in season, out of season; reprove, rebuke, exhort with all long suffering and doctrine" (2 Timothy 4:2).

Why is it so necessary to read and study the word of God and to hear it faithfully proclaimed? So that we might know God's will and understand it. We need to know and understand who our Creator is, who died for us, what the gospel is, the importance of the Church, what the Lord requires in worship, and how to live the Christian life, what is


involved in repentance, baptism, the saved being added to the church, the kind of music God wants in worship, the role of the women in the church, and on and on with many other importance matters.

Read through the book of Acts and observe the role that preaching played. For example, read of Philip asking the man of Ethiopia if he understood what he was reading in Isaiah 53, and read of this man's response as he asked, "How can I except some man should guide me?". Philip proceeded to teach him and only then did he obey the Lord (Acts 8:26-39). Paul said to the Ephesians, "Wherefore be ye not unwise but understanding what the will of the Lord is" (Ephesians 5:17).

How can one obey the Lord, be scripturally baptized, become a member of the Lord's church, and abide by the many other truths, if he doesn't know and understand what the Lord requires? One doesn't haphazardly obey God. Salvation is not granted to one who doesn't know the truth well enough to comply with God's Will. If it were, why would the Scripture even talk about the need for hearing the word of the Lord, studying the scripture, being taught God's will? Salvation is not based on ignorance but on **teaching, under- standing, faith and compliance with what the Lord requires.**

Once one comes to know God's will, understands it, and obeys His teaching, God saves that person and adds him to His family, the church. It is only then that he is saved, is a child of God, and has the hope of enternal life.

But even after one has been saved from his past sins, he must continue to read, study and learn how to worship, how to serve the Lord, and how to live the Christian life. One must practice truth.



# THE KEY TO SUCCESS

Byron Nichols

I never knew him at all. In spite of the fact that thousands of people had come to know him through the years, his name was still unknown to me and to most other folks in the church. Yet he was a Christian who was more actively involved in serving the Lord than most of us ever have been or ever will be.

The passing of C.W. Peacock over twenty years ago brought sadness to many, many people. But you may ask, "Who in the world was C.W. Peacock? It this some kind of a joke? I've never even heard his name before".

You might never have heard of this man, but let me assure you that multitudes of people have and are grateful for having met this dedicated Christian.

Let me tell you a little bit about C.W. Peacock. A member of one of the congregations in Little Rock, Arkansas, he died at the age of 90. Now get this - For 25 years this old soldier of the cross rode city buses to four major hospitals in Little Rock, visiting 100 Patients per week!

Now, let's do some arithmetic together, one hundred

visits per week for 52 weeks equals 5,200 visits per year, and 5,200 visits per year over the span of 25 years equals the utterly amazing figure of 130,000 hospital visits! Can you feature such a thing? In spite of the fact that I have known of this man's accomplishment since shortly after his death, I still can hardly fathom the reality of what he did.

Do you suppose that brother Peacock ever said to himself, "It's so rainy and cold today, I think I"ll Just not do any visiting today"? Or, might he have said to himself, "I don't feel all that great today myself - Somebody ought to be visiting me instead of me going out all over the city to see others like I do"? Just think about all of the sadness and heartache that he witnessed in those 130,000 hospital, visits. Surely there were occasions when he became weary of being around so much sickness and misery. undoubtedly he struggled at times as he saw firsthand the problems of others and was unable to keep them from becoming some what his own problems.

I'm confident that C.W. Peacock was just as human as the rest of us, resulting in his feeling unqualified, whithout much to offer to the Lord, unappreciated, neglected, and overlooked by others. However, a desire to serve the Lord through serving others enabled him to overcome his times of disappointment and his feelings of inadequacy.

I truly believe that a great many Christians would become more active in their sevice in the church if they could only become convinced that they are needed and have something of significance to offer. But man say to themselves, "What can I do in the church? I don't have any real talent; I cant preach; I could never serve as an elder. I'm just not a leader".

Friends, most people are not leaders. Futhermore, that is good

- very good. There must always be many more good followers than good leaders. Good leaders are indeed of great improtance, and are usually hard to find, but the fact remains that faithful and supportive followers are the backbone of every organization and society. .

We all have something to give, whether we recognize our talents or capabilities or not. Most, if not all, of us have had the experience of surprising ourselves by accomplishing something that we didn't really think we could do. We undertook the task with serious doubts about our ability to be successful, but with the atitude of at least giving our best effort, and some how that which we thought within ourselves was impossible became possible. this same thing has happened countless times in spiritual matters, too. Every day there are Christians around the world who are discovering that the Lord is true to His word , that He will indeed be with us in our efforts to serve Him.

Let there be no doubt whatsover - the real strength of the church will never lie in those few who are in leadership roles that put them in a position of being well-known and recognized as prominent and prestigious. While the church will never be successful in accomplishing the Lord's will in this world without godly leaders, the ultimate success of the church of Christ is dependent upon those soldiers in His army who are daily dedicating themselves to doing whatever they can to glorify Him and cause His name and His fame to be spread throughout the earth.

Do you suppose that Jesus will one day say, "C.W. Peacock., I was sick, and you visited Me"?

I wonder what He will say to me ..... and to you.

# విషయసూచిక


**దేవుడు**

ఊరకుండుడి నేనే దేవుడనని.... 9

మరియు దేవుడు.... 11

యేసు ఎవరు?.... 13

యేసు యొక్క దైవత్వము.... 16

**ఋజువులు**

ఆదికాండములో రోజులు 21

సన్హెరీబు 23

చరిత్రలో క్రీస్తు రుజువులు 25

**దేవుని వాక్యము**

బయల్పాటు యొక్క ఆవశ్యకత 30

అప్పుడతడు మృతి బొందెను 32

**క్రీస్తు క్రైస్తవ్యము**

గొప్ప సువార్త ప్రకటన 33

ఏ అధికారము చొప్పున ? 35

సంఘములో స్త్రీలు మాట్లాడవచ్చునా? 36

**క్రియలో క్రైస్తవ్యం**

మార్పు జెందుటలో పరిశుద్ధాత్ముడు 39

కాపరిలేని గొర్రెలు 42

క్రొత్త నిబంధన సంఘము 43

యేసు నిర్మించిన సంఘ ప్రాముఖ్యత.... 46
ఆయన సమరయ గుండా వెళ్లవలసి వచ్చెను 49
నీ దేవుడు సమర్ధుడా ? 51
నీవు విలువైన వాడవు 53
నిత్యత్వము కొరకు నిర్మాణికులు 55

**క్రైస్తవ గృహాం**

పందుల పాక పాఠములు 57
దుర్మార్గతకు నేర్పించబడిన వాడు 60

**బైబిలు వ్యక్తులు**

సౌలు రాజు 61
దేవుని ప్రజలను మోసగించిన మనష్షే 64
యెహోషాపాతు ప్రఖ్యాతి, పతనము 66
మరియ భర్తయైన యోసేపు 69
బర్నబా, హెచ్చరిక పుత్రుడు 71

**ప్రత్యేకాంశములు**

మీరు బోధకులై యుండవలసిన వారు.. 73
మూడు చెట్లు ఉపమానము 75
యెషయా యొక్క పిలుపు 77

**ధ్యాన మాలిక**

మరణమైన తరువాత ఏమిటి? 79

# ఊరకుండుడి, నేనే దేవుడని తెలిసికొనుడి

## (Be Still and know that Iam God)

*- Danny Boggs*



"దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్మకొనదగిన సహాయకుడు. కావున భూమి మార్పునొందినను నడిసముద్రములో పర్వతములు మునిగినను వాటి జలములు ఘోషించుచు నురుగుకట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము". "యెహోవా కార్యములు వచ్చి చూడుడి. ఆయనే భూమిమీద నాశనములు కలుగజేయువాడు. ఆయనే భూదిగంతముల వరకు యుద్ధములు మాన్పువాడు, విల్లు విరచువాడును, బల్లెము తెగ నరకువాడును ఆయనే. యుద్ధ రథములను అగ్నిలో కాల్చి వేయువాడు ఆయనే. ఊరకుండుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి. అన్యజనులలో నేను మహోన్నతుడనగుదును, భూమిమీద నేను మహోన్నతుడనగుదును. సైన్యముల కధిపతి యగు యెహోవా మనకు తోడైయున్నాడు. యాకోబు యొక్క దేవుడు మనకు ఆశ్రయమై యున్నాడు" (కీర్తన 46:1-3, 8-11).

యూదా దేశమును యెహోషాపాతు పాలించుచున్న కాలములో అమ్మోనీయులు, మోయాబీయులు, మెయోనీయులు తమపై దండెత్తుటకు సిద్ధముగా యున్నారని యూదా వారు భయపడిరి. అందువలన యెహోషాపాతును, యూదా ప్రజలును యెహోవా వలని సహాయము కొరకు వేడుకొనుటకు కూడుకొనిరి. అంతట ఆ సమాజములో యున్న లేవీయుడగు యహజీయేలు మీదికి యెహోవా ఆత్మరాగా అతడీలాగు ప్రకటించెను. "యెహోవా సెలవిచ్చిన దేమనగా ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి. యీ యుద్ధము మీరు కాదు, దేవుడే జరిగించును" (2దిన 20:15). ఆ యుద్ధములో దేవుడు వారికి తోడుగా నుండునని, వారు నిలువబడి యెహోవా దయ చేయు రక్షణను చూడవలెనని వారికి చెప్పబడెను. అప్పుడు కహాతీయులు, కోరహీయులు గొప్ప శబ్ధముతో దేవుని స్తుతించిరి.

మరునాడు సైన్యము యుద్ధమునకు బయల్వెడలెను. లేవీయులు స్తుతిగీతములు పాడుచుండగా వారు ముందుకు సాగిరి. వారు పాడుచుండగా యూదా వారి మీదికి వచ్చిన అమ్మోనీయుల మీదను, మోయాబీయుల మీదను, సేయీరు మన్యవాసుల మీదను యెహోవా మాటుగాండ్రను పెట్టెను గనుక వారు హతులైరి. (2 దినవృత్తాం 20 అధ్యా)

మన దేవుడు ఎంత గొప్పవాడో! సర్వము ఆయన కంట్రోలులో యున్నది. ఆయన మనందరి కొరకు వేచియున్నాడు. మన కొరకు దేవుడు యుద్ధము చేయునను సంగతి ఎరిగినప్పుడు సమాధానము కలిగి జీవించ గలము. దేవుడుమనకు ఆశ్రయమును దుర్గమునైయున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్మకొన దగిన సహాయకుడు. ఈ లోకంలో మనకేమి సంభవించినా ఆయన మనకు సహాయము చేయగోర్తారు (1పేతురు 5:6,7). మన చింతను ఆయనపై వేసినప్పుడు "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండునని" మనకు వాగ్దానము చేయబడియున్నది (ఫిలిప్పీ 4:7) ఊరకుంకుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి!

– దేనీ బాగ్స్

# మరియు దేవుడు....

## ("And God...)

*- Peter Mostert*



"ఆది యందు దేవుడు భూమ్యాకాశము లను సృజించెనని" బైబిలు చెప్పుచున్నది. సృష్టి జరిగినప్పుడు దేవుడు తప్ప ఇంకెవరు లేనందున బైబిలు చెప్పునది యదార్థమని క్రైస్తవులు విశ్వాసముతో అంగీకరించెదరు. అయితే ఈ భూమియు, తదితర సంగతులు వాటికవే వచ్చిపడెనని అనేకులు నమ్ముదురు.

జీవము గనుక దానికదే కలిగియుంటే మనం ప్రయోజనహీనముగా జీవించు చున్నాము, చనిపోవుచున్నాము, మన ఉనికి దౌర్భాగ్యమైనది. గాని దేవుని యందును, ఆయన వాక్యమునందును విశ్వసించుట న్యాయ సంబంధమును, నిశ్చయతనను గ్రహించుచున్నదియై యున్నది.

ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ యిట్లు చెప్పుచున్నది. "ప్రకృతి మీదను, మానవుని మీదను శక్తిని, కంట్రోలును కలిగిన మూర్తియై దేవుడు ఆరాధింపబడువాడు".ఒక బైబిలు నిఘంటువు "దేవుడు జ్ఞాని నిత్యుడు, సత్యుడు మంచివాడు పవిత్రుడు యదార్థవంతుడు దయగలవాడు, సర్వస్వాతంత్ర్యము కలిగి అనంత జ్ఞానియు శక్తిమంతుడునై యున్నా డని" చెప్పుచున్నది. దేవునియందు విశ్వాసముంచుట జ్ఞానయుక్త మైనది.

బైబిలు మాత్రమే దేవుని వాక్యమనే విశ్వాసమును నేటి ప్రజలు అంగీకరించవల యును. భక్తిగల వారనేకులు దేవుడు తమతో మాట్లాడారని చెబుతు పుస్తకాలు, గ్రంథాలు

వ్రాసారు. దేవుడు వారికి ప్రత్యేక వర్తమానము నిచ్చారని వారు చెబుతారు. అయితే "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింప బడిన బోధ నిమిత్తము మీరు పోరాడుడి" యని బైబిలు చెప్పుచున్నది (యూదా 3). మరల "ఆయన దైవశక్తి జీవమునకును, భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయు చున్నందున "దేవుని గూర్చియు యేసుక్రీస్తును గూర్చియు అనుభవ జ్ఞానము మనము కలిగియుండాలని పేతురు చెప్పాడు (2 పేతురు 1:2-3).

పౌలు కూడా ఇట్లు వ్రాసాడు : "క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటి యందు నిలకడగా ఉండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకర మైయున్నది" (2 తిమో 3:14-17).

మానవుని దేవుని నుండి, బైబిలు నుండి మళ్లించుటకు అనేక తంత్రములు వుపయోగిం పబడుచున్నది. యివి ఆకర్షణీయంగా కనబడువచ్చునుగాని నిజానికి అవి నీరులేని మేఘములు. నెరవేర్చలేని వాగ్దానములు వారు చేయుదురు. సర్వసృష్టికి పైగా యున్న దేవుడు మాత్రమే వాగ్దానము చేసి దానిని నెరవేర్చ గలడు. ఆయన వాక్యము ఒక్కటి మాత్రమే యదార్థమైనది, నమ్మదగినది!

– పీటర్ మోస్టెర్ట్

> "ఆయన భూమండలము మీద
> ఆసీనుడై యున్నాడు
> దాని నివాసులు మిడతలవలె
> కనబడుచున్నారు.
> ఒకడు తెరను విప్పినట్లు ఆయన
> ఆకాశవైశాల్యమును వ్యాపింపజేసెను
> ఒకడు గుడారము వేసినట్లు
> ఆయన దానిని నివాస స్థలముగా
> ఏర్పరచెను.
> రాజులను ఆయన లేకుండచేయును
> భూమియొక్క న్యాయాధిపతులను
> మాయాస్వరూపులుగా చేయును.
> వారు నాటబడగనే విత్తబడగనే వారి
> మొదలు భూమిలో వేరు
> తప్పకమునుపే ఆయన వారిమీద
> ఊదగా వారు వాడిపోవుదురు.
> సుడిగాలి పొట్టును ఎగరగొట్టునట్లు
> ఆయన వారిని ఎగరగొట్టును
> అని పరిశుద్ధుడు అడుగుచున్నాడు "
> యెషయా 40 : 22-26

# యేసు ఎవరు?
## (Who is Jesus)

*- Bobby Wheat*



ఇప్పటికి రెండు వేల సంవత్సరములకు పైగా ప్రజలు ఈ యేసు ఎవరు? అని ప్రశ్నించు చున్నారు. యేసు 'యెరూషలేము లోనికి వచ్చినప్పుడు పట్టణమంతయు ఈయన ఎవరో యని కలవరపడెనని" మత్తయి చెప్పుచున్నాడు (మత్త 21:10). గలిలయ సముద్రపై యేసు తన శిష్యులతో కలిసి ఒక దోనెలో యుండెనొకసారి. వారొక భయంకర తుఫానులో చిక్కుకొనిరి. సముద్రములో పడిగల్లంతయ్యే ప్రమాదములో చిక్కుకొనిరి. గాని యేసులేచి గాలిని సముద్రమును గద్దింపగా అవి నిమ్మళ మాయెను. వారు మిక్కిలి భయపడి ఈయన ఎవరో, గాలియు సముద్రమును ఈయనకు లోబడుచున్నవని ఒకనితో నొకడు చెప్పుకొనిరి" (మార్కు 4:41). గనుక ఈ యేసు ఎవరో బైబిలు నుండి జవాబును కనుగొనుటకు ప్రయత్నించుదము.

### యేసు దేవుని కుమారుడు

యేసు జీవిత చరిత్రను వ్రాయుచు యోహాను యేసు ఎవరో కాదుగాని దేవుడే యని దానిని ప్రారంభించాడు. "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెనని"

అతడు తను వ్రాసిన సువార్త నారంభించెను. (యోహాను 1:1). ఆ వాక్యమే యేసు (14:18 వచనములు). ఆదియందు ఆయన దేవునితో యుండుట మాత్రమే గాక, వాక్యమైన దేవుడై యుండెను! (యోహాను 1:2).

యేసు చేసిన అద్భుతములను గూర్చి యోహాను వ్రాస్తు వాటిని గూర్చి చదువువారు "యేసు దేవుని కుమారుడని నమ్మునట్లు" అతడు వ్రాసెనని కూడా యోహాను చెప్పుచున్నాడు (యోహాను 20:30-31). ఆయన చేసిన సూచక క్రియలు యొక్క సాక్ష్యము నిజంగా బ్రహ్మాండమైనది. యేసు చనిపోయిన వారిని బ్రదికించడము, దయ్యములను వెళ్లగొట్టడము, గ్రుడ్డి వారికి చూపునియ్యడం, కుంటివారు నడువ శక్తి నీయడం, ఆయనే నీళ్ల మీద నడువడము మొదలగు వాటిని గూర్చి కూడా యోహాను మనకు తెలియజేయుచున్నాడు.

యేసు యొక్క దైవత్వాన్ని గూర్చిన మరి కొంత సాక్ష్యము బాప్తిస్మమిచ్చు యోహాను యిచ్చుచున్నాడు. "ఈయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితినని" అతడు చెప్పాడు (యోహాను 1:34). యోహాను చేత యేసు బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మ పావురము వలె ఆయనపై దిగుటయు, మరల ఈయనే నా ప్రియ కుమారడనే శబ్ధము ఆకాశము నుండి వచ్చుటయు గమనించి అతడు మనకు సాక్ష్యమిచ్చాడు (మార్కు 1:9-11).

చివరిగా పైన చూచుకొనినట్లు పరమందున్న దేవుడే యేసు తన ప్రియ కుమారుడని సాక్ష్యమిచ్చారు. ఈ రీతిగా యేసు నిజమైన దేవుని కుమారుడని లేఖనములు విపులీకరించుచున్నవి.

## యేసు మన క్రయధనము

యోహాను తాను చూచిన పరలోక దృశ్యాన్ని గూర్చి మనకు తెలియజేయుచున్నాడు. వారొక క్రొత్త కీర్తన పాడిరి :

"నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడిన వాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆయాభాషలు మాటలాడు వారిలోను ప్రతి ప్రజలోను ప్రతి జనములోను దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులను గాను చేసితివి; గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్త పాట పాడుచుండిరి" (ప్రకటన 5:9-10).

యేసు తాను ఈ లోకమునకు పాప పరిహార్థారబలిగా అర్పింపబడుటకు వచ్చితినని తన శిష్యులతో చెప్పెను. "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అనేకులకును ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెనని యేసు తన శిష్యులకు చెప్పెను (మార్కు 10:45).

**యేసు మన తీర్పరి :**

యేసు మనకొరకు చనిపోయెనను వాస్తవము మనకొక తీవ్రమైన బాధ్యతను కల్పించుచున్నది. మనం ఇక మీదట క్రీస్తుకే గాని మరెవనికిని చెందము (1కొరింథి 6:19-20). మనం ఆయనకు చెందితే, ఆయనకు విధేయత చూపుటకు ఇష్టపడాలి. ఆయన మనకొరకు చనిపోయెను, మన తీర్పరి గనుక యిది న్యాయపరమైన కోరికయే.

"ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడు పొందునట్లు మన మందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2కొరింథీ 5:10). ఈ రోజు మనం యేమి చేసినా నీతిగల న్యాయాధిపతియైన యేసు ఎదుట దానిని గూర్చి లెక్క యొప్పగించవలసినదే.

మన తీర్పుస్థాయి ఇప్పటికే నిర్ధారించబడినది. అది దేవుని వాక్యమైన బైబిలు. "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మన మెవనికి లెక్క యొప్ప చెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది" (హెబ్రీ 4:12-13).

ఈ లేఖకుడు మనకు రెండు సంగతులు చెప్పుచున్నాడు. మొదటిగా దేవుని వాక్యము న్యాయము తీర్చే పరికరము. రెండవది ఆ పరికారాన్ని వినియోగించువాడు యేసు. ఆయనకు మనం లెక్క యొప్పగించవలసి యున్నది. తీర్పరిగా యేసును యోహాను ప్రకటన 1:16లో చిత్రీకరించాడు. "ఆయన తనకుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను; ఆయన నోటినుండి రెండంచులు గల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలు చుండెను". అది తీర్పు తీర్చు ఖడ్గము, అది దేవుని వాక్యము.

ఈ మూడు అంశములే గాక యేసును గూర్చి క్రొత్త నిబంధన బోలెడు చెబుతున్నది. ఈ సంగతుల సత్యముల నొకడు గ్రహించక పోతే అతడు యేసును గూర్చి ఎక్కువ తెలిసికొనలేడు. యేసు దేవుని కుమారుడు మన పాపముల అపరాధ రుసుమును ఆయనే చెల్లించారు. యేసు మన తీర్పరి.

యేసు ఎవరు? యిదే నీ ప్రశ్న అయితే దానికి జవాబీయబడియున్నది. బైబిలును పరిశోధించుము.

యేసును గూర్చి అది బయలు పరచు సత్యములను గ్రహించుము. అప్పుడీ ప్రశ్నకు జవాబీయుము–"నీవుయేసును ఎరుగుదువా?"

–బాబీ వీట్

# యేసుక్రీస్తు యొక్క దైవత్వము
## (The Divinity of Jesus)

*- Joshua Gootam*



మొదటి శతాబ్ధము నుండి నేటి వరకు జీవించియున్న మానవులందరు ఈ లోక మందు అవతరించిన యేసుక్రీస్తు యొక్క అ సామాన్య జీవితమును, ఆశ్చర్యక్రియలను, గంభీరమైన జ్ఞానమును, ఘోరమైన మరణము ను గూర్చి తలంచునప్పుడు ఆశ్చర్యచకితుల వుచున్నారు. ఆయన ఒక అసాధారణ మానవుడని కొందరు అన్నారు. కొందరు ఆయన ఒక ప్రవక్త అన్నారు. మరి కొందరు చనిపోయిన బాప్తిస్మమిచ్చు యోహానే తిరిగి వచ్చాడన్నారు. మరికొందరయితే ఆయన దేవుని కుమారుడు, అందువలన ఆయనే దేవుడు అని అన్నారు.

అయితే యేసుక్రీస్తు నిజముగా యెవరు? ఆయన విషయమై బైబిలు ఏమి బోధించు చున్నది? ఈ రోజు ఆ సంగతులను గమనిం చుదాం. యేసుక్రీస్తు కేవలం మనుష్యమాత్రుడే యనుకొనువారు ఆయనను గూర్చి బైబిలు

నందు చదువుచున్నప్పుడు అభ్యంతరపడుదురు.

యేసుక్రీస్తు మానవుని కంటె మిన్నయైన వాడని క్రొత్త నిబంధన సూచించుచున్నది. తండ్రియైన దేవుడు నేను ఏకమైయున్నామని క్రీస్తు బోధిస్తుయుండేవారు (యోహాను 10:30). యోహాను 14:10లో తండ్రియందు నేనును, నాయందు తండ్రియు యున్నాము అని ఆయన చెప్పెను. మరల, తన అనుచరులను గూర్చి క్రీస్తు ప్రార్థిస్తూ, "పరిశుద్ధుడవైన తండ్రీ, మనము ఏకమై యున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము" అని యోహాను 17:11లో పలికెను. అదే ప్రార్థనలో, తండ్రీ, నాయందు నీవును, నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమై యుండవలెనని తన శిష్యులకొరకు ఆయన విజ్ఞాపనచేసెను(17:20).

యేసుక్రీస్తు దేవునితో సమానుడు. ఫిలిప్పీ 2:5-11లో మనము చూచిన అపో. పౌలు ఇట్లు మనకు బోధించుచున్నాడు : "క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువనిఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి,ప్రతి నామమునకుపై నామమును ఆయనకు అనుగ్రహించెను".

యేసు యూదుల "విశ్రాంతి దినాచారమును మీరుట మాత్రమే గాక దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను గనుక ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నము చేసిరి"యని యోహాను 5:18లో వ్రాయబడియున్నది.

యేసుక్రీస్తు దేవుడై యుండెను. తండ్రియైన దేవుడు కుమారుడైన యేసుక్రీస్తును ఉద్దేశించి, "దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది ... అందుచేత దేవుడు నీ దేవుడు నీతోడి వారి కంటె నిన్ను హెచ్చించునట్లుగా ఆనంద తైలముతో అభిషేకించెను". అని పలికెను (హెబ్రీ 1:8-9). యేసు ఆదినుండి దేవుడై యుండి, దేవుని యొద్ద ఉండెను అని అపొస్తులుడైన యోహాను వ్రాసెను (యోహా 1:1-2). దీనిని బట్టి త్రియేక దేవునిలో యున్న ముగ్గురు వ్యక్తులు ఏకమై యున్నారని

మనము గ్రహించుకొన గల్గుచున్నాము. "దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" యని అపో.పౌలు కొలస్స 2:9లో వ్రాసెను.

ఇంతవరకు మనము చూచిన లేఖనములను బట్టి యేసుక్రీస్తు దేవునితో ఏకమైయున్నాడనియు, దైవ సమాను డనియు, దేవుడనియు గమనించి యుంటిమి. ఆయనలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, ఆయన ఈ లోకములో కన్యయైన మరియ గర్భమున జన్మించక ముందునుండే యున్నవాడు. ఆయన ఎల్లప్పుడు ఉండువాడు. అనంతము నుండి, అనంతము వరకు ఉండువాడు.

అందువలననే బాప్తిస్మమిచ్చు "యోహాను ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు నా వెనుక వచ్చువాడు నాకంటే ప్రముఖుడు గనుక ఆయన నాకంటే ముందటివాడు" అని పలికెను (యోహాను 1:15,30). యోహాను కంటే రెండువేల సంవత్సరములకు ముందు జీవించిన అబ్రాహాము కంటే ముందు నుండి యేసుక్రీస్తు ఉండెను. "యేసు అబ్రహాము పుట్టక మునుపే నేను ఉన్నాని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను"(యోహాను 8:58).

ఈ లోకము పుట్టక మునుపు నుండే నేను ఉన్నాని యేసుక్రీస్తు ప్రకటించెను. తండ్రియైన దేవునికి ఆయన చేసిన ప్రార్ధనలో, "తండ్రీ, లోకము పుట్టక మునుపు నీ యొద్ద నాకు ఏ మహిమయుండెనో, ఆ మహిమలో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమ పరచుము" అని ప్రార్థించెను (యోహాను 17:5, 24).

ఈ లోకము, అందున్న సమస్తమును యేసుద్వారా కలిగెను. అందువలన సమస్తమును కలుగక ముందునుండే ఆయన ఉండెను. "సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు" అని భక్తుడైన యోహాను వ్రాసెను (యోహాను 1:3). ఎఫెసులో యున్న సంఘమునకు వ్రాస్తూ, "శోధింప శక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవుని యందు పూర్వకాలము నుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికినీ తేట పరచుట కును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను" అని అపో.పౌలు వ్రాసెను (ఎఫెసీ 3:9).

"ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమి యందున్నవన్నియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను సర్వమును ఆయన యందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింప బడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు ఆయనే సమస్తమునకు ఆధార భూతుడు" అని పౌలు కొలస్సయులకు వ్రాసెను (కొల్స 1:16, 17), "పూర్వ కాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా

మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను" అని హెబ్రీ 1:1-2 చెప్పుచున్నది.

యేసుక్రీస్తు ఆది నుండియు దేవుడై యుండెను. అందువలన దేవుడు నరులను చేయతలంచినప్పుడు "మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము" అని తన్ను తాను బహువచనములో సంబోధించుకొనెను (ఆది 1:26). "పురాతన కాలము మొదలుకొని, శాశ్వత కాలము ఆయన ప్రత్యక్ష మగుచుండెను" అని యేసును గూర్చి మీకా ప్రవచించెను (మికా 5:2) ఆయన శాశ్వతకాలము నుండి యున్నవాడు గనుక, "యేసుక్రీస్తు నిన్న, నేడు ఒక్కటే రీతిగా ఉన్నాడు; ఆయను యుగ యుగములకును ఒక్కటే రీతిగా ఉండును" (హెబ్రీ 13:8).

యేసుక్రీస్తు కుమారుడైన దేవుడైయుండి, దేవునితో సమానత్వము కలిగియుండగా ఈ లోకమునకు ఆయన రావలసిన పని యేమున్నది? అని కొందరు ప్రశ్నించెదరు. అట్లు ప్రశ్నించుట మంచిదే. యేసుక్రీస్తు ఈ లోకములోకి ఎందుకు అవతరించారు?

మొదటి స్త్రీ పురుషులను దేవుడు సృజించి, వారిని ఏదేను అను ఒక వనములో ఆయన ఉంచి, "ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచిచెడ్డల తెలివి నిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" (ఆది 2:16-17). అయితే సాతానుడు సర్పము రూపమున వచ్చి స్త్రీని మోసగించగా "ఆమె దాని ఫలములను కొన్ని తీసికొని తిని, తనతో పాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ తినెను" (ఆది 3:6).

దేవుడు నిషేధించిన క్రియను మొదటి మానవులు చేయుట వలన ప్రపంచ చరిత్రలో మొట్టమొదటిగా వారు దేవుని ఆజ్ఞను అతిక్రమించిరి. దేవుని "ఆజ్ఞాతిక్రమమే పాపము గనుక", పాపము ఈ లోకములో అట్లు ఉద్భవించెను (1యోహాను 3:4).

"అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో నీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ సర్పము నన్ను మోసపుచ్చినందున తింటిననెను. అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు



దీనిని చేసినందున పశువులన్నిటిలోను, భూజంతువు లన్నిటిలోను నీవు శపించ బడినదానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు దినములన్నియు మన్ను తిందువు. మరియు నీకును స్త్రీకిని, నీ సంతానమున కును ఆమె సంతానమునకును వైరముకలుగ జేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమెమీద కొట్టుదువని చెప్పెను. ఆయన స్త్రీతో నీ ప్రయాసమును, నీ గర్భవేద నను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలును అని చెప్పెను. ఆయన ఆదాముతో నీవు నీ భార్యమాట విని తినవద్దని నేను నీకాజ్ఞాపిం చిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాస ముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు. నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నీవు నేల నుండి తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను" (ఆది 3:13-19).

"ఇట్లు ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" రోమా (5:12).

మానవుల పాపములు వారిని దేవుని నుండి వేరుపరచెను (యెష 59:1-2). ఆదామును దేవుడు ఏదేనుతోట నుండి వెళ్ళగొట్టెను (ఆది 3:24). అయితే పాప విమోచన కొరకు మానవుడు బలుల నర్పించ మొదలిడెను. గాని జంతు బలులు పాపము లను తీసివేయలేకపోయెను. "అయితే ఆ బలులు అర్పించుటచేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఏలయనగా ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ 10:3-4).

మానవుని తిరిగి తన యొద్దకు చేర్చుకొను నిమిత్తము దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును విమోచనముగా పంపించెను. క్రీస్తును ఈ లోకమునకు పంపించుట ద్వారా దేవుడు తన ప్రేమను మనయెడల వెల్లడి పరచెను. ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము (రోమా 5:8-9).

రాబోవు ఉగ్రత నుండి తప్పించుకొనవలె నంటే యేసుక్రీస్తు దేవుని కుమారుడని నీ హృదయ పూర్వకముగా విశ్వసించుము. నీ పాపముల విషయమై దైవ చిత్తానుసారమైన దుఃఖమును వ్యక్తపర్చుచూ, నీ అంతర్య మందున్న విశ్వాసమును నోటితో వెల్లడి పర్చుచూ, క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుము. అప్పుడు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నీకు శాంతి సమాధానముల ననుగ్రహించును.

- జాషువా గూటం

# ఆదికాండము మొదటి అధ్యాయములో రోజులు
## (The Days of Genesis one)

*- Max Patterson*

ఆదికాండమును పరిణామ సిద్ధాంతమున కనుగుణముగా మార్చే ప్రయత్నములో, ఆదికాండము మొదటి అధ్యాయములో చెప్ప బడినదినములు ఒక్కొక్కటి దీర్ఘకాల యుగము లని కొందరు చెబుతారు. అది సత్యము కాదని బైబిలు విశ్వాసులు అనేక రీతులుగా వాదించారు. దిగువ గమనించుము.

1. బైబిలు చెప్పు దినములు ఒక్కొక్కటి సగం పగలు, సగం రాత్రి, 24 గంటల వ్యవధి గల రోజులు గాక వేరే యిది ఎట్లు సాధ్యమవును?
2. హెబ్రీ భాషలో యామ్ అనుమాటకు 24 గంటల వ్యవధిగల రోజనియర్థము. 24 గంటల సూర్యాధారమైన రోజని యర్థము (ఆదికా 8:3; సంఖ్యా 13:25; యోనా 1:17).
3. నిర్గమ 20:11లో దేవుడే ఈ సమస్య తీర్చారు : "ఆరు దినములో యెహోవా ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోను సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను".
4. ఈ దినములకు ఉదయము, సాయంత్రము వున్నది. యిది సాధారణమైన ఒకరోజు, హెబ్రీ అక్షరాను సారమైన అనువాదం : "సాయంత్రం వుండెను, పగలుండెను, ఒకరోజాయెను".
5. ఆదాము 6వ దినమందు సృజింపబడెను. 7వ దినమందు ఏదేనులో జీవించెను. ఒక్కోదినము ఒక్కో యుగం అనేవారి ప్రకారము ఆదాము 6వ దినమందు సృజింపబడి ఏడవ యుగము వరకు జీవెంచెనన్నమాట! అదెట్లు జరుగును?
6. హవ్వను గూర్చిన అద్భుతమును వారెట్లు వివరిస్తారు?
7. ప్రతి జీవరాశియు పరిపూర్ణదశలో యున్నట్లు సృజింపబడెను.

డా॥ జేమ్స్‌బార్ అను హెబ్రీ లేఖనముల భావార్థము చెప్పు ప్రొఫెసరు 1984లో డేవిడ్ వాట్సన్ అను ఒక బ్రిటీషు విద్యావేత్తకు వ్రాసిన ఉత్తరములో పై ప్రశ్నను గూర్చి చర్చించాడు. అతడిట్లు వ్రాసెను.

"నాకు తెలిసినంతవరకు హెబ్రీ ప్రొఫెసరు గాని, పాత నిబంధన ప్రొఫెసరుగాని ఎవడు ఆదికాండము 1లో చెప్పబడిన రోజులు 24 గంటల రోజులు కాదనే వాడెవడు లేడు. ఎ) సృష్టిక్రమబద్ధముగా అంతా ఆరురోజులలో

జరిగిపోయెను. బి) ఆదికాండములో చెప్పబడిన వంశావళులన్నీ సృష్టి జరిగిన నాటి నుండి సంభవించిన కాలమును ఖచ్చితముగా చెప్పుచున్నవి. సి) నోవహు జలప్రళయము విశ్వవ్యాప్తం, అది ఓడలోనున్న వారిని గాక మిగతా మనుష్యులను జీవరాశులను అన్నిటి నీ నాశనం చేసేసింది.

ఒక్కొక్క దినము దీర్ఘకాల యుగములనేది, చెప్పబడిన సంవత్సరములు క్రమ ప్రకారము ఏర్పాటు చేయడం, నోవహు కాలమునాటి జలప్రళయం స్థానికం అనే విషయములను ఖాతరు చేసే ప్రొఫెసరు ఎవరు నాకు తెలిసినంత మట్టుకు లేదు".

**సమస్తము పరిపూర్ణముగా సృజింపబడెను**

ఈ హెబ్రీ ప్రొఫెసర్లలో అనేకమంది బైబిలు దైవావేశము వలన కలిగినది కాదంటారు. గాని వారు లేఖనములను పరిశీలించి ఆదికాండములోని సృష్టి దినములు ఒక్కొక్కటి 24 గంటలు వ్యవధిగల వేయని నమ్మడం ఆశ్చర్యంకాదా? బైబిలును గూర్చిన వారి యభిప్రాయములను ఈ పండితులు ఇతరులపై మోపుచున్నారని వారిని నిందించ నవుసరం లేదు గాని గొప్ప విద్యావేత్తలవలె వారి పరిశోధనల ఫలితమును తెలియజేసారు.

బైబిలు చెప్పుదానిని, బైబిలు వేత్తలు తదితర ప్రొఫెసర్లు చేసిన పరిశోధనలను బట్టి బైబిలు చెప్పు దినముల వ్యవధి 24 గంటలే యని దృఢముగా చెప్పవచ్చును. బైబిలు మాటలను పరిణామ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చ ప్రయత్నము చేయకుంటే, "దైవిక పరిణామము"(Theistic Evolution) అనే భావార్ధమే కలుగకపోవును.

దేవుడు చెప్పుచున్నది నమ్ముటయే ఎల్ల వేళలా శుభము.

– మేక్స్ పేటర్సన్



# సన్హెరీబు
## (Sennacherib)

*- Harvey Porter*



సన్హెరీబు యెవరు? ఇతని పేరు చాలా మందికి తెలియదు గాని పాతనిబంధనను, అష్షూరు దేశ చరిత్రను చదువు వారికి అతని పేరు బాగుగా తెలియును. సన్హెరీబు అష్షూరు దేశము యొక్క గొప్ప రాజులలో ఒకడు. క్రీస్తు పూర్వము 8వ శతాబ్ధములో అతడు నీనెవ నుండి పాలించాడు. అతడు క్రీ॥పూ 732లో యూదయ పై దండెత్తిన రాజు. బైబిలులో ఈ సంఘటన 2 రాజులు 18,19 అధ్యాయములలో వ్రాయబడియున్నది. దానికి సంబంధించిన సమానాంతర భాగము యెషయా 36,37 అధ్యాయములలో కూడ కలదు.

బైబిలు యొక్క పురాతత్వ విద్యార్ధులు ఒక దానినితో నొకటి నిర్ధారించే సంగతులపై ఆసక్తి గలవారు. ప్రపంచములో యున్న అన్ని మత గ్రంధముల కంటే బైబిలు లో మాత్రమే ప్రజల చరిత్రను, దేశముల, జనాంగముల చరిత్రను యిట్టి రీతిగా పఠించవీలగును.

సన్హెరీబు తన తండ్రియైన సర్గోను యొక్క సింహాసనమును అధీష్టించుటలో సఫలుడాయెనని బైబిలు చెప్పుచున్నది. సర్గోను యొక్క పేరు కూడ పవిత్ర రికార్డులో యున్నది. 2వ రాజుల గ్రంధమును బట్టి సర్గోను గొప్ప శిలా ఖండములను చేయించెనని, అవి నీనెవెలో

రాజుభవనములో యంచబడెనని మనము గ్రహించుకోగలము. అవి 110 అడుగుల పొడవు గలవియై అతడు యూదయను జయించిన సంఘటనలు వివరించుచున్నవి. అవి ఇప్పుడు బ్రిటీషు మ్యూజియంమ్‌లో యున్నవి.

యూదయలో సన్హెరీబు చేసిన యుద్ధములు వివరించు మూడు త్రికోణము లున్నవి. లాకీషును అతడు పట్టుకొనుట, యెరూషలేమును ముట్టడివేయుటను గూర్చి వాటిపై చెక్కబడియున్నది. సన్హెరీబు యెరూషలేమును గాని, రాజైన హిజ్కియాను గాని పట్టుకొనకుండ దేవుడు సంకల్పించెనని బైబిలు చెప్పుచున్నది. అయితే దేవుని ప్రవక్తయైన యెషయా సన్హెరీబు యెరూషలేములో తన కాళ్లు మోపడని ప్రవచించెను.

సన్హెరీబు చెక్కించిన ఈ మూడు త్రికోణములలో, "ఒక పక్షిని బంధించినట్లు హిజ్కియాను తన సొంత పట్టణమందే బంధించితినని" చెప్పెను. అతడు యెరూషలేమును, హిజ్కియా రాజును పట్టుకొన్నానని చెప్పుట లేదు. సన్హెరీబు యొక్క ఈ మూడు రికార్డులు లండన్‌లో బ్రిటీష్ మ్యూజియం లోను, చికాగోలోని ఓరియంటల్ ఇన్‌స్టిస్ట్యూట్ లోను, బెర్లిన్‌లోస్టేట్ మ్యూజియంలోను వున్నవి. క్రీ॥పూ॥772లో జరిగిన ఈ చారిత్రాత్మక సంఘటన యొక్క యదార్ధతను అవి మనకు బలముగా తెలియజేయుచున్నవి.

సన్హెరీబు తన యింటికి తిరిగిరాగా అతని ఇద్దరి కుమారులు అతని హత్యగావించిన సంగతిని బైబిలు మనకు చెబుతున్నది. బైబిలు వారిద్దరి పేర్లు కూడ చెప్పుచున్నది. అద్రమ్మెలెకు, షెరెజరు, అతని తరువాత రాజైన అతని కుమారుడు ఎసర్హద్దోను యొక్క పేరును కూడా బైబిలు చెప్పుచున్నది. సామాన్య చరిత్రలోను, బైబిలులోను కూడ ఒకే సంఘటనలు, స్థలములు, పేర్లు ఒకే సమయమందు జరిగిన వాటిని గూర్చి చూడగలము. యిది గొప్ప నిర్ధారణ.

విశ్వాసముతో బైబిలు నందలి ఆత్మీయ సత్యములను మనం అంగీకరించాలి. గాని బైబిలు చెప్పు చారిత్రక సంఘటనలు, మట్టి పలకల మీదను, రాళ్ల మీదను, భవనముల మీదను, విగ్రహముల మీదను, చివరకు పేపిరస్ మీదను చెక్కబడి యుండుటచే మరియే మతమునకు లేనంత నిర్ధారణ, ఋజువులు బైబిలుకున్నవి. నిజానికి "బైబిలు యదార్థమని శిలాజములు పలుకుచున్నవి".

– హార్వే పోర్టర్



# చరిత్రలో క్రీస్తు యొక్క రుజువులు
## (Evidence of Christ in History)


*- Richard Ady*

క్రొత్త నిబంధనను మినహాయించియేసును గూర్చి నమ్మదగిన వాస్తవములేమీ ఎక్కడా లేవని కొందరు శంకింతురు. ఆయన జీవించారనీ, గొప్ప సూచకక్రియలు చేసారనీ, రోమీయుల సిలువపై చనిపోయారని, మరణాన్ని జయించి తిరిగి లేచారనీ నమ్మదగిన వాస్తవము లేవీ లేవని వారంటారు.

అది నిజమా? బైబిలులో గాక వేరే ఏమైనా రుజువులున్నాయా? నీవే నిర్ణయించు. యేసు యొక్క పరిచర్య రోమా సామ్రాజ్యములో ఏమంత ప్రాముఖ్యత లేని ప్రాంతములో జరిగినందున ఆయనను గూర్చి లౌకిక చరిత్రలో బోలెడంత సమాచారము ఉన్నందున ఆశ్చర్యమే. ఈ పాఠములో యూదుల యొక్కయు, రోమీయుల యొక్కయు కొన్ని దస్తావేజులను పరీక్షింతము.

**జోసిఫస్**

క్రైస్తవేతరుడైన ఫ్లేవియస్ జోసిఫస్ మొదటి శతాబ్దములో జీవించిన ప్రముఖ చరిత్రకారుడు. అతడు యేసుక్రీస్తును గూర్చి మొదట వ్రాసెను. క్రీ॥శ 66–74 లో యూదులకు రోమీయులకు జరిగిన యుద్ధములో గలిలయలో యూదుల విప్లవ సైన్యములను నడిపించిన యోధుడు జోసిఫస్. రోమా సైన్యముల జనరల్ వెస్పేసియన్ యోటాపాట



పట్టణమును పట్టుకొనగా జోసిఫస్ తన్నుతాను బందీగా అర్పించుకొని తదుపరి తన జీవిత కాలమంతా రోమీయులకు సేవచేసెను.

జోసిఫస్ క్రీ॥శ 37లో జన్మించి 94లో చనిపోయెను గనుక అతడు అపోస్తలుల సమకాలికుడు. మొదటి శతాబ్ధము చివరి భాగములో అతడు యూదుల యుద్ధములు, యూదుల పూర్వోత్తరములు (The Jewish wars & The Jewish Antiquities) అను

చారిత్రక గ్రంథములు వ్రాసాడు.

యూదుల పూర్వోత్తరాలు 20వ గ్రంథము 9వ అధ్యాయములో యేసును ఆయన సహోదరుడగు యాకోబును గూర్చి అతడు వ్రాసాడు. అతడిట్లు వ్రాసాడు : "ఫేస్తు ఇప్పుడు చనిపోయెను, అల్బేనియస్ ఇప్పుడు మార్గములో యున్నాడు. గనుక అన్నా సమాజమందిరపు న్యాయాధిపతులను కూడబెట్టి క్రీస్తు అనబడిన యేసుయొక్క సహోదరుడగు యాకోబును, మరికొందరిని వారి మధ్యకు తెచ్చెను. వారందరు చట్ట విరుద్ధముగా ప్రవర్తించుచున్నారనే ఆరోపణ చేసి, రాళ్లతో కొట్టబడి చంపబడునట్లు వారిని అప్పగించెను".

యూదుల ప్రధాన యాజకుడు అన్నా అహంకారుడు, ధైర్యవంతుడు. రోమా గవర్నరయిన ఫేస్తు చనిపోగా, క్రొత్త గవర్నరు రాకముందే అతడనేక క్రైస్తవ నాయకులను, యేసు సహోదరుడగు యాకోబును కూడ హత మార్చుటకు ఆ తరుణమును వినియోగించుకొనెను.

జోసిఫన్ వ్రాసిన ఈ చారిత్రక వాస్తవమును ఎవరు విమర్శించలేదు, ప్రశ్నించలేదు, అతని మాటలు యేసే క్రీస్తేని, అభిషిక్తుడని మనకు రుజువు చేయుచున్నవి.

యూదుల పూర్వోత్తరాలు 18: 63,64 లో జోసిఫన్ ఈలాగు కూడ వ్రాసాడు : "ఈ కాలమందు యేసు అను ఒక జ్ఞానియుండెను. ఆయన అద్భుతములు చేసెను. సత్యమును సంతోషముతో అంగీకరించువారికి ఆయన ఉపదేశకుడు, ఆయనను యూదులు అన్యులు కూడ వెంబడించిరి. ఆయనే క్రీస్తు. మాలో కొంతమంది ఒత్తిడి వలన పిలాతు సిలువ వేయ బడుటకు అప్పగింపగా, ఆయనను వెంబడించిన వారు మొదట ఆయనను విసర్జించలేదు. ఏలయనగా ఆయనను గూర్చి ప్రవక్తలు ముందుగానే వేవేలసార్లు ప్రవచించిన రీతిగా మూడవ దినమున ఆయన తిరిగి లేచెను. వారికి అగుపడెను. ఆయనను బట్టి క్రైస్తవులు అనిపిలువ బడు గుంపువారునేటికిని నశించకుండా యున్నారు".

ప్రత్యక్ష సాక్షులు ఇంకను బ్రదికి యుండగా క్రైస్తవేతరుడైన చరిత్రకారుడు వ్రాసిన మాటలు చాల శక్తివంతమైనవి. పైన చెప్పబడిన దంతా నూటికి నూరుపాళ్లు వాస్తవ లిఖితమేయని అందరు అంగీకరించారు. యేసు జ్ఞానియని, అద్భుతములు చేసారని ఆయన అనేకులను ఆకర్షించారని మనకు రుజువున్నది. యూదుల యొక్క ప్రోద్బలము వలన ఆయనకు శిక్ష విధింపబడి సిలువ వేయబడెను. గాని ఆయనను ప్రేమించిన వారాయనను విసర్జించలేదు. జోసిఫన్ ఈ వాస్తవములు వ్రాసేసరికి (క్రీ॥శ 90లో) క్రైస్తవ జాతి మరుగైపోలేదు.

## యూదుల తాల్మడ్

బబులోను తాల్మడ్‌లో 63 గ్రంథములు

న్నవి. దానిలో యూదులకు నైతిక, ఆధ్యాత్మిక చారిత్రక, న్యాయపరమైన, ఆచార కర్మలు వగయిరా వ్రాయబడి యున్నాయి. అనేక శతాబ్ధముల తరబడి వ్రాయబడిన గ్రంథము లవి. గాని యేసును గూర్చి వ్రాయబడిన భాగము క్రీ॥శ 70 నుండి 200లోగా వ్రాయ బడెను. దానిలో సమాజ మందిర భాగము 43Aలో ఈలాగు వ్రాయబడియున్నది :

"పస్కా సాయంకాలమున వారు నజరేతు వాడైన యేసును వ్రేలాడదీసిరి. అతడు గారడీ చేస్తూ ఇశ్రాయేలీయులను దారి తప్పించాడు గనుక అతనికి రాళ్లు రువ్వబడుననే ప్రకటన 40 దినముల మట్టకు చేయబడెను. అతని పక్షముగా ఎవరైనా ఏదైనా చెప్పాలనుకొంటే ముందుకు రావచ్చును. అయితే అతని పక్షముగా ఏమీ కనబడనందున పస్కానాడు వారతని వ్రేలాడదీసిరి".

యిది శత్రు స్థావరమునుండి వచ్చిన దృఢపరచు సమాచారము. ఆయనను వ్యతిరే కించిన యూదుల నాయకులు వలన యేసు వ్రేలాడదీయ బడెను (సిలువవేయబడెను) అని అంగీకరించిరి (అపొ.కా. 5:30; 10:39). ఆయన అద్భుతములు చేసెనని (వారు గారడీ అన్నారు) అనేకులను ఆయన యూదుల బోధనుండి మళ్లించారని, పస్కానాడు ఆయన సిలువవేయబడెనని వారంగీకరించారు. ఆయనను రాళ్లు రువ్వి చంపాలని యూదుల నాయకులు కుట్రపన్నారు గాని ఆయన చివరకు సిలువ వేయబడ్డారు. ఈ చారిత్రక వాస్తవములలోని ముఖ్యాంశములు సువార్తలలో వ్రాయబడిన దానితో పూర్ణముగా ఏకీభవించుచున్నవి.

## ప్లీనీ ద యంగర్

రెండవ దశాబ్ధపు ఆరంభములో ప్లీనీ ద యంగర్ అనునతడు బితూనియకు గవర్నరు



గా యుండెను.(అది టర్కీ దేశములో వాయవ్య భాగము) గాని అతడొక సందిగ్దము లోపడెను. అతని యొద్దకు విచారణకు తేబడిన క్రైస్తవులు హాని కలిగించే వారుగా అతనికి కనబడలేదు. గానివారు రోమాచక్రవర్తిని మాత్రం ఆరాధిం చుటకు నిరాకరించిరి. తద్వారా స్థానికంగా విగ్రహాలను తయారుచేసే వ్యాపారానికి నష్టము కలిగించు చుండిరి. అందువలన ప్లీనీ

క్రీస్తును నిరాకరించని కొంతమంది క్రైస్తవులను చంపుటకు నిర్ణయించాడు. అతడు చేసేది సరియోకాదో గ్రహించలేక ప్లీనీ తన మిత్రుడైన ట్రాజన్ చక్రవర్తికి ఉత్తరం వ్రాసి అతని సలహాకోరాడు. ఆ లేఖ క్రీ॥శ 112లో వ్రాయబడింది.

**ప్లీనీ ఇట్లువ్రాసాడు :** "నేను క్రైస్తవుల విమర్శలో ఎన్నడు పాల్గొనలేదు. అందువలన వారాచరించేది నేరమని చెప్పుటకు ఎంత మట్టుకు పరిశోధించాలో తెలియడం లేదు. ఈలోగా నేను దిగువ సంగతులను అనుసరించాను. వారు క్రైస్తవులో కాదోయని వారిని ప్రశ్నించాను. అవునని ఒప్పుకొన్నా వారిని రెండవసారి ప్రశ్నించాను. వారికి శిక్ష విధిస్తానని భయపెడుతు మూడవసారి ప్రశ్నించాను. అయినను క్రైస్తవులమే యని ఒప్పుకొన్న వారిని చంపాలని ఆదేశించాను. వారి మతం యేమిటో గాని వారి పట్టుదల, మొండితనం తప్పక శిక్షించబడాలి. యిదే వెర్రి నమ్మకాన్ని కలిగిన మరి కొందరు కూడ యున్నారు. గాని వారు రోమాదేశ పౌరులైనందున వారిని రోమాకు తరలించాను...

"అయితే క్రైస్తవులు మాత్రం వారొక ప్రత్యేక దినమున కూడుకొనుటకు, క్రీస్తు అను దేవునికి పాటలు పాడుటకు అలవాటు పడ్డామని చెబుతారు. వారు మోసము, అబద్ధము, దొంగతనము, వ్యభిచారము, జారత్వము, జరిగించకూడదని ఆదినమున ప్రమాణము చేస్తారు. యిది జరిగిన అనం తరం వారు వెళ్లిపోయి మరల సామాన్యమైన ఆహారము తినుట కొరకు తిరిగి కూడు కొందురు.

"అందువలన నేను నా పరిశోధనను అపుచేసి తమరిని సలహా అడుగుటకు తొందరపడ్డాను. వారు అసంఖ్యాకంగా యున్నందున మిమ్మును సలహానడుగుటకు తొందరపడ్డాను. ఏలయనగా అన్ని స్థాయిలలోను, వయసులోనుయున్న స్త్రీ పురుషులు, ప్రమాదములో యున్నారు. ఈ అంటువ్యాధిలాంటి వెర్రి నమ్మకము పట్టణములలోనే గాక, పల్లెలలోను పొలములలోను కూడ వ్యాపించియున్నది".

రెండో శతాబ్ధపు ఆరంభములో యున్న క్రైస్తవ్యమును గూర్చిన సమాచారము కొరకు ఈ లేఖ చాల ప్రాముఖ్యమైన ఆధారము. దానిని బట్టి బితునియాలో యున్న క్రైస్తవులు క్రీస్తును దేవునిగా ఆరాధించేవారు, వారికి నైతిక సాంఘిక విలువలుండేవి, క్రీస్తును నిరాకరించడం కన్నా చనిపోవుటకే వారు యిష్టపడే వారు, మరియు క్రైస్తవ్యము ప్రతి జాతిలోను, స్త్రీ పురుషులలోను, రోమా పౌరులలోను కూడ వ్యాపించుచుండెనని మనం గ్రహించ గలుగుచున్నాము.

## కొర్నేలియస్ టేసిటస్

రెండవ శతాబ్ధములో టేసిటస్ అనునతడు చాలా ప్రాముఖ్యమైన రోమాచరిత్రకారుడు.

అతడు క్రీస్తును గూర్చి ప్రాముఖ్యమైన సంగతిని చెప్పాడు.

క్రీస్తు మరణించిన తరువాత క్రీ॥శ 54లో జన్మించి టేసిటస్ వెస్పేసియన్ కాలములో సెనేటర్‌గా పనిచేసాడు. అతడు వ్రాసిన 5 చరిత్ర గ్రంథములు ప్రఖ్యాతిగాంచాయి. అందులో 4 ఇంకా భద్రంగానే యున్నాయి. అతడు చారిత్రక వృత్తాంతములు (Annals) అనే 12 సంపుటిలను కూడ వ్రాసాడు.

అతడు వ్రాసిన వృత్తాంతములు (Annals) 15:44 లో క్రీ॥శ 64లో నీరో చక్రవర్తి తాను రోమా పట్టణాన్ని తగులబెట్టి, ఆ పట్టణం నాశనం కాగా తన మీద నింద రాకుండా క్రైస్తవులను హింసించాడు. క్రీ॥శ॥ 115లో అతడు వ్రాసాడు. అతడిట్లు వ్రాసాడు : "ప్రజల వలన క్రైస్తవులనబడే వారిపై నీరో ఈ అపరాధము మోపి అతి ఘోరంగా వారిని హింసించాడు. క్రిస్టస్ (క్రీస్తు) అనునతని పేరును బట్టి ఈ మతము ఉద్భవించింది. అతడు తిబెరెయ ఏలుబడిలో అధిపతియైన పిలాతు చేతులలో అతి భయంకర మరణాన్ని పొందాడు. ఈ వెర్రి నమ్మకము ప్రస్తుతానికి అదుపు చేయబడగా, మరల అది యూదయలో వ్యాపించెను. గాని సమస్త దుష్టత్వానికి అవమానమునకు కేంద్రమైన రోమాలో కూడ యిది వ్యాపించెను".

"అందువలన అపరాధులమని ఒప్పుకొనిన వారందరినీ మొదట బంధించుట జరిగెను. వారిచ్చిన సమాచారాన్ని బట్టి అసంఖ్యాకులైన ప్రజలకు శిక్ష విధించబడెను. రోమా పట్టణమును తగులు బెట్టించినందుకు గాక ప్రజలలో ద్వేషమును రెచ్చగొట్టించినందు కీలాగు జరిగెను. వారు చంపబడక ముందు రక రకాలుగా హేళన చేయబడిరి. జంతు చర్మములు కప్పబడి కుక్కలచే వారు చీల్చబడిరి. సిలువ వేయబడిరి, రాత్రివేళ దీపములుగా వెలుగునట్లు కాల్చబడిరి. ఈ దృశ్యములు తిలకించుటకు నీరో తన తోటలను సర్కస్ స్థలములుగా వినియోగించెను."


తిబెరయి ఏలుబడిలో పొంతి పిలాతు చేతులలో క్రీస్తు ఘోరమైన సిలువ మరణము పొందెనని టేసిటస్ వ్రాసాడు. మరణము పొందుటకు సహితము యిష్టపడిన క్రైస్తవుల వెర్రి నమ్మకము క్రీస్తు చనిపోయి సమాధినుండి తిరిగిలేచెనను వాస్తవమే.

క్రీస్తును గూర్చి క్రైస్తవులను గూర్చిన అదనపు సమాచారము సమోసాటకు చెందిన లూసియన్, మారాబార్ సెరాపియన్, సుటోనియస్, థేలస్ అను వారి వ్రాతలలో లభ్యమగును. ఈ చరిత్రకారుల దస్తావేజుల లో రోమా సామ్రాజ్యములో క్రీస్తు యొక్క ప్రభావము కనబడును.

– రిచర్డ్ ఏడీ

# బయల్పాటు యొక్క ఆవశ్యకత
## (The Need For a Revelation)

*- John Thieson*



మానవ చరిత్రలో ఆదినుండి మానవుడు దేవుని వెదికేవాడు. తనకంటే ఉన్నతుని, ఆదర్శమూర్తిని, గంభీర శక్తిగలవానిని వెదికే లక్షణాలను మానవుడు కలిగియున్నాడు. సృష్టికర్తను తెలిసికొనగోరతాడు.

దేవుని గూర్చిన తన అన్వేషణలో మానవుడు పెక్కు దూరము వెదుకనవుసరము లేదు. దేవుడున్నాడని ప్రకృతియే గొప్పగా బోధించుచున్నది. "ఆయన అదృశ్య లక్షణ ములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వము ను జగదుత్పత్తి మొదలుకొని సృష్టింప బడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడు చున్నవి" (రోమా 1:20). దేవుని యొక్క సృష్టించే శక్తి, ఔదార్యము, క్రమము, అందాన్ని గూర్చిన ప్రేమ మొదల గునవన్నీ ప్రకృతిలో చక్కగా చిత్రీకరించబడినవి.

### ప్రకృతి పరిమితము

అయినను ప్రకృతి మనకు తెలియజేయ లేని దేవుని సంగతులు అనేకములున్నాయి. ఉదాహరణకు అది మానవుని యెడల దేవుని చిత్తాన్ని, సంకల్పాన్ని మనకు బయలు పరచలేదు. పాపముల నుండి రక్షింపబడా లంటే యేమి చేయాలో, దేవుని నెట్లు ఆరాధిం చాలో ప్రకృతి మనకు తెలియజేయదు. మన పితరులతో దేవుడెట్లు సంప్రదింపులు జరిపారో అది మనకు తెలియజేయదు. మరియు పరలోకము, నరకము తీర్పు మొదలగు భవిష్య ద్విషయములను గూర్చి ప్రకృతి మనకు తెలియజేయదు.

ప్రకృతి ఈ విషయాలలో మౌనియై యున్నదిగాని, వాటిని గూర్చి తెలిసికొనడానికి మనకు బయల్పాటు అవుసరం.

దేవుని తెలిసికోడానికి పలు విధములుగా పలు ప్రయత్నాలు జరిగాయి. అవన్నీ విఫలమయ్యాయి. కొందరు దేవునికి బదులు ప్రకృతినే ఆరాధించుటకారంభించారు. గాని అది సృష్టికర్తకు బదులు సృష్టమునే ఆరాధించుటయగును (రోమా 1:25). మరి కొందరు చెక్కబడిన, మల్చబడిన, పోతపోసిన విగ్రహముల నారాధిస్తారు. గాని వాటిలో వూపిరి లేశమైనను లేదు. అవి చూడవు, వినవు, నడువవు, తాకవు, ఆరాధించువానికే విధంగాను సహాయపడవు. ఇంకా కొందరు వేదాంతమును, తపస్సును ఎంచుకొన్నారు, గాని అవి కూడ విఫలమే, ఏలయనగా "తమ మార్గమునేర్పరచుకొనుట మనుష్యుల వశములో లేదు" (యిర్మియా 10:23).

## దేవుడే తన్ను తాను బయలుపరచుకొనెను

చరిత్రలో పలు సందర్భాలలో దేవుడు ప్రవక్తలు, అపొస్తలులు మొ॥గు వారి ద్వారా అద్భుతములు, దర్శనములు, స్వప్నములు, సూచక క్రియల ద్వారా తన్ను తాను బయలుపరచుకొనెను. ఈ దైవజనులు పరిశుద్ధాత్మావేశముతో మాట్లాడిరి. (2 పేతురు 1:21).

కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని ఈ లోకమునకు పంపెను. ఆయనే అదృశ్య దేవుని యొక్క ప్రత్యక్ష బయల్పాటు. దేవుడు "సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పు నొందెను, దేవదూతలకు కనబడెను. రక్షకుడని జనములలో ప్రకటింపబడెను. లోకమందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను" (1తిమోతి 3:16). పూర్వ కాలమందు దేవుడు ప్రవక్తల ద్వారా నానా విధములుగా మాటలాడెను గాని "ఈ దినముల అంతమందు ఆయన కుమారుని ద్వారా మాటలాడెను" (హెబ్రీ 1:1,2).

ఆయన యిచ్చిన బయల్పాటు శాశ్వతముగా పరిశుద్ధాత్మ ప్రేరేపణచే మనకు లిఖించబడియున్నది. అదే పరిశుద్ధ లేఖనములు, బైబిలులో దేవుని ప్రత్యక్షతల యొక్క చరిత్ర, ఈ లోకములో ఆయన యొక్క పని, ఆయన శాసనములు, ఆయన బోధలు, ఆయన కుమారుడును రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క జీవిత చరిత్ర వ్రాయబడియున్నవి. మనం ఈ లేఖనములను చదివి, విశ్వసించి విధేయత చూపునప్పుడు నిత్యజీవము మన దగును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమ మందు జీవము పొందునట్లును యివి వ్రాయ బడెను" (యోహాను 20:31).

— జాన్ ధీసన్

"నీ వాక్యము
నా పాదములకు దీపమును
నా త్రోవకు వెలుగునై
యున్నది"
- కీర్తన 119:105

# అప్పుడుతడు మృతి బొందెను

## (And He Died...)

*- Bruce Buckley*

ఒక మనుష్యుడు ఆత్మీయ విషయాల్లో చాల అనాసక్తి కలిగి ఎప్పుడోగాని ఆరాధనకు వెళ్లేవాడు కాదు. ఒకనాడు అతని కోడలి యొక్క ప్రోత్సాహము వలన ఆరాధనకు వెళ్లుట కిష్టపడ్డాడు. గాని ఆరోజు బోధకుడు ఆదికాండము 5:8-20 వచనములను చదివి వినిపించగా ఆమె చాలా నిరుత్సాహపడింది. ఆ సమయంలో అక్కడ వ్రాయబడిన వంశావళిని చదివి వినిపించడం ఏమంత బాగోలేదనుకొన్నది. అది అతని మామగారిపై ఏ విధమైన ప్రభావము చూపదు, ఆయనలో మార్పురాదని అనుకొన్నది.

యింటికి తిరిగి నడుచుకొని వస్తూ వారిద్దరు మౌనముగా యుండిపోయారు, గాని ఆ మనుష్యుడు మాత్రం ఆలోచనలోపడ్డాడు. అతని ప్రతి అడుగులోను "అతడు మృతి బొందెను" అను మాటలతనికి వినిపించడం మొదలుపెట్టాయి. ఆ రాత్రి మరుసటిరోజు కూడ "అతడు మృతిబొందెను" అను మాటలను గూర్చి అతడు ఆలోచించాడు. చివరకు అతడు బైబిలును తెరచి ఆదికాండము 5వ అధ్యాయమునంతా చదివేసాడు. మెతూషెలను గూర్చి కూడ అతడు మృతిబొందెనని అక్కడ చెప్పబడింది.

ఈ సంగతి అతనిని ఆలోచనలో పడవేసింది. ఇంతకు మునుపెన్నడు అతడట్లు ఆలోచించనే లేదు. యోహాను 11:26లో "బ్రదికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు, ఈ మాట నమ్ము చున్నావా?" యను మాటలను అతడు చదివాడు.


చివరిగా అతడు కూడ పాపముల విషయమై, ఈ లోకము విషయమై మృతి బొందాడు. బాప్తిస్మము పొందాడు. "మనము దేవుని సంబంధులమనియు లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము" (1యోహా 5:19). "యెహోవాను నమ్ముకొను వాడు ధన్యుడు. యెహోవా వానికి ఆశ్రయముగా నుండును" (యిర్మీ 17:7).

– బ్రూస్ బక్లీ

> **"మనుష్యులు ఒక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను, ఆ తరువాత తీర్పు జరుగును"**
>
> **- హెబ్రీ 9:27**

# గొప్ప సువార్త ప్రకటన
## (Great Evangelistic Preaching)

*- Cecil May Jr.*



మనం సువార్త శక్తితో, సువార్త ఫలములు సాధించాలని కోరుచున్నయెడల దిగువ సంగతులపై మనం ప్రగాఢ విశ్వాసము కలిగి బోధించాలి.

**క్రీస్తు లేకుండా ఎవడు రక్షింపబడలేడు :**

"నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు చెప్పెను (యోహా 14:6). "ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి యేనామమున రక్షణ పొందలేము" (అపొ.కా. 4:12). సువార్త అందరికీ, గనుక అందరు వినాలి. నేటి లోకము ఉన్నరీతిగనే సరిగనే యుంటే, వారికి మనం ఇంకేమి చెప్పాలి?

**సువార్త రక్షించుటకు దేవుని శక్తి :**

"సిలువను గూర్చిన వార్త నశించుచున్న

వారికి వెర్రితనముగాని రక్షపంబడుచున్న మనకు దేవుని శక్తియైయున్నది" (రోమా 1:16). దేవుడు తన కుమారుని బలియిచ్చి తన ప్రేమను నిరూపించియున్నారు. అదే మనలను దేవుని యొద్దకు ఆకర్షించును (1యోహా4:19). త్రాగుబోతులను, తిట్టి బోతులను సువార్త సరిజేయును, పాపులను రక్షించును. అబద్ధ బోధలు చేయువానికి దేవుని మార్గమును పరిపూర్ణముగా బోధించును. స్వార్థపరుని నిస్వార్థపరునిగాజేయును. సువార్త వాక్యము దేవునికుమారుని శబ్దము మనలను మరణము నుండి జీవము నకు శిక్షనుండి రక్షణకు తప్పించును (యోహాను 5:24-25).

## మానవులను రక్షించుటకు సువార్త దేవుని సాధనమై యున్నది :

మంటి ఘటములైన మానవులలో సువార్త యున్నది (2 కొరింధీ 4:5). మీరు వెళ్లి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని యేసు తన శిష్యుల నాజ్ఞాపించారు (మార్కు 16:15-16). "దేవుని జ్ఞానానుసారముగా ఈలోకము తన జ్ఞానము చేత దేవుని ఎరుగకుండి నందున, సువార్త ప్రకటనయను వెర్రితనము చేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" (1కొరింధి 1:21). సువార్త ప్రకటించుటలో ఏ సాధనమునైనా వాడుకొనవచ్చును. గాని సాధనము సువార్త కాదు. రేడియో, టి.వీ. పత్రికలు, కూటముల ద్వారా, వ్యక్తిగతంగా సువార్త ప్రకటింపబడ వచ్చును.

## సువార్త ప్రకటించుటలో గొప్ప సంగతులు సాధ్యమగును :

పేతురు సువార్త బోధింపగా 3000 మందినమ్మి మారుమనస్సు బొంది బాప్తిస్మము పొందిరి (అపో.కా. 2:37). ఫిలిప్పు బోధింపగా ఒక ప్రభుత్వాధికారి నమ్మి బాప్తిస్మము పొంది సంతోషముతో తన త్రోవను వెళ్లాడు (అపో.కా. 8:27-39). పౌలు ఏథెన్సులో బోధించగా కొందరు హేళన చేసారు గాని కొందరు విశ్వసించారు. (అపో.కా. 17:32-34).


## మానవ కల్పిత బోధల వలన ప్రజలు నశింతురు :

కలిపి చెరిపెడి బోధ దురదచెవులకు ఇంపుగా యున్నను, అది ఎవరినీ రక్షించదు. బోధకుడు 'దేవుని సంకల్పమంతయు' బోధించాలి. క్రీస్తే దాని ముఖ్యాంశమై యుండాలి (అపో.కా.20:27; 1కొరి2:2). సజీవ వాక్యాన్ని జీర్ణించుకో, నీవు బోధించు ప్రజలను ప్రేమించు. వారి సమస్యల పరిష్కార మునకు దేవుని వాక్యమునే వినియోగించు, అట్టి బోధను ప్రజలువింటారు, అది ఎల్లవేళలా దేవునినే ఘనపరుస్తాది!

- సీసెల్ మే

# ఏ అధికారము చొప్పున ?
## (By What Authority ?)

*- Rod Kyle*



యెరూషలేములో హేరోదు దేవాలయము నుండి యేసు క్రయ విక్రయములు చేరువారిని అప్పుడే పారద్రోలారు. ప్రధాన యాజకులు ఆయన యొద్దకు వచ్చి "నీవు ఏ అధికారము వలన ఈ కార్యములు చేయుచున్నావు? వీటిని చేయుటకు ఈ యధికారము నీకెవడి చ్చెనని అడిగిరి" (మార్కు 11:28).

యిది నిజంగా వేయతగిన ప్రశ్నయే. అధికారము వలన జీవనము కొనసాగింప బడును. మన జీవితంలో ప్రతి అడుగులోను అధికారము నెదుర్కొందుము.

ఒక మాట, ఒక మనుష్యుని నుండియే అధికారము ఉద్భవించినయెడల ఆ మనుష్యుని నైతిక, ఆత్మీయ అధికారము యదార్థమైనదని మనం ఎట్లు ఎరుగుదుము? నా యభిప్రాయము కంటే వేరొకని అభిప్రాయ ము ఎందుకు చెల్లాలి? గనుక పొరుబాట్లు చేయు మనిషికి పొరబాట్లు చేయని దేవుని నుండి నిర్ణయించబడిన స్థాయి అవుసరం.

అట్టి స్థాయివున్నది. బైబిలు యిట్లు చెప్పుచున్నది : "ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్య లలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంతులు దేవుని ఆత్మకే గాని మరిఎవనికి తెలియవు....మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతు లను ఆత్మ నేర్పుమాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" (1కొరిం 2:11-13). దైవావేశ లేఖకులచే దేవుని యొక్క మనస్సుమనకు తెలియ జేయబడెనని ఈ లేఖన భాగము చెప్పుచున్నది. ఈ ప్రాముఖ్య సత్యాన్ని బోధించే ఈ లేఖనములను చూడుము. 2 తిమోతి 3:15-17, రోమా 10:17; ఎఫెసీ 3:3-4; వాటిని చదువుము. మనం అనుసరింపదగిన స్థాయి అక్కడ వున్నది.

"నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు, నేను చెప్పిన మాటయే అంత్యదిన మందు వానికి తీర్పుతీర్చును" (యోహాను 12:48) అని యేసు చెప్పెను. నీవు చేయు సంగతులు దేవుని అధికారముబడిసినవా?

- రాడ్ కైల్

# సంఘములో స్త్రీలు మాట్లాడ వచ్చునా?
## (Should Women Speak in the Assembly?)

*- Sunny David*



కూటములలో క్రమమును గూర్చి చెబుతు అపొస్తలుడైన పౌలు అన్యభాషలు మాటలాడే వారిని గూర్చి మొదట చెప్పాడు. వారి భాషకు అర్ధము చెప్పేవారు లేకపోతే అట్టివారు మౌనులై యుండాలని అతడు బోధించాడు. (1కొరింథి 14:28). తదుపరి ప్రవక్తలను గూర్చి చెబుతు వారు ఒకరి తరువాత ఇంకొకరు మాటలాడాలని చెప్పాడు (30వ). సమస్తము క్రమముగను, క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి యని అతడు బోధించాడు (1కొరింథి 14:26,33,40).

ఈ హెచ్చరికలనిస్తు అతడింకా ఇట్లు చెప్పాడు : "స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను. వారులోబడి యుండవలసినదే గాని మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైన నేర్చుకొనగోరిన యెడల ఇంట తమ భర్తలనడుగవలెను. సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము" (1కొరింధీ 14:34-35).

పౌలు మరల తిమోతికి వ్రాయుచు, "స్త్రీలు మౌనముగా ఉండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను; స్త్రీ మౌనముగా ఉండవలసినదేగాని ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను" అని చెప్పాడు. (1తిమోతి 2:11,12). తదుపరి రెండు వచనాల లో స్త్రీలు సంఘములో ఎందుకు మౌనముగా

యుండాలో, పురుషునిపై అధికారము ఎందుకు చేయకూడదో తెలియజేసాడు : “మొదట ఆదామును తరువాత హవ్వయు నిర్మింపబడిరికారా? మరియు ఆదాము మోసరపచబడ లేదుగాని స్త్రీ మోసగించబడి అపరాధములోపడెను” (1తిమో2:13-14).

అయితే కొన్ని మతశాఖల సంఘాలలో స్త్రీలు పాస్టర్లుగాను, బిషప్పులుగాను నియమించబడుచున్నారు. దీని సంగతేమిటి? వారు సంఘములో మౌనముగా యుంటారా? వారు సంఘములో పురుషునికి లోబడి యుంటారా? అలాగేమి యుండరని మనం ఎరుగుదుము. అట్టి స్థానముల నలంకరించు స్త్రీలు దేవుడు నేరుగా యిచ్చిన ఆజ్ఞకు నేరుగా వ్యతిరేకముగా యున్నారు.

దేవుడు మన సృష్టికర్తయని మనం జ్ఞాపకముంచుకోవాలి. పురుషుని స్త్రీని ఆయనే చేసారు. వారియొక్క వ్యక్తిత్వములను గూర్చి సామర్థ్యములను గూర్చి వారి కంటే వారిని చేసిన దేవుడే బాగుగా ఎరుగును. దేవుడు మానవులను సృజించుటయేగాక, వారికి తన చిత్తాన్ని బయలుపర్చారు. తమ జీవితాల్లో దేవుని ఘనపరచాలనుకొనేవారు తప్పక ఆయన చిత్తాన్ని బట్టి నడుచుకొంటారు.

పరిశుద్ధాత్ముని ద్వారా మరల పౌలు ఇట్లు చెప్పాడు:“ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తునియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెను”. (1కొరిం11:3). ఈ అధికార క్రమములో ఏదైనా తప్పువున్నదా? దేవుడు క్రీస్తుకు శిరస్సు అన్నప్పుడు ఆయనను కించపరచునని, బానిసగావాడుకొనునని అర్థమా?

ఒకని శరీరపై శిరస్సుంచబడియున్నది గదా. ఆ శిరస్సునా శరీరానికేమి చేయును? అది శరీరాన్ని సంరక్షించును; ప్రేమించును,



శరీరావసరములను తీర్చును. శిరస్సు యొక్క అర్థమిది. అది శరీరముపై కంట్రోలు కలిగియుండును. దానిని పర్యవేక్షించును, నడిపించును.

తన శిరస్సును గూర్చి మాట్లాడుచు యేసు, “నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు” అని

చెప్పెను (యోహాను 10:17), క్రీస్తు పాపుల కొరకు తన ప్రాణము నర్పించాలనేది దేవుని చిత్తము, ఆయన చిత్తానికి లోబడుచు క్రీస్తు తన ప్రాణమర్పించెను. శిరస్సయిన తండ్రికి లోబడినవాడాయెను. తండ్రి నన్ను ప్రేమించు చున్నాడు గనుక దీనిని చేయుచున్నానని ఆయన చెప్పెను.

దేవుడు తన చిత్త ప్రకారము పురుషుని స్త్రీకి పైగా యుంచెను, పురుషుడు గృహ యజమాని, శిరస్సు, ఎఫెసీ 5:22; 1పేతురు 3:1-7 నుండి స్త్రీలు తమ భర్తలకు లోబడి యుండాలని మనం గ్రహించుకోగలము. పురుషులైతే తమ భార్యలను ప్రేమించవలెను.

భార్య భర్తకు లోబడియుండాలని చెప్పబడినను, భర్త తన భార్యను సన్మానించాలని, గౌరవించాలని చెప్పబడినది. ఆమె బలహీన ఘటమని దేవుని వాక్యము చెప్పుచున్నప్పుడు ఆమె పురుషుని కంటే హీనమైనదని యర్థము కాదు. ప్రాముఖ్యతలో ఆమె యేమి తక్కువ కాదు. దేవుడు స్త్రీలను పురుషులను సమానముగానే ప్రేమించు చున్నారు. పునరుత్థానములో వారు దూతల వలె యుందురు. అక్కడ పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు (మత్తయి 22:30).

అయితే దేవుడు సృష్టికర్త, ఆయన వారిని స్త్రీని గాను పురుషునిగాను చేసెను. అందువలన ఎవరు బలవంతులో ఎవరు బలహీనులో ఆయన ఎరుగును. ఆయన వారిని అట్లు చేసారు. పురుషునికి స్త్రీ అవసరం, స్త్రీకి పురుషుడు అవసరం, దేవుడు వారిని భిన్నముగానే చేసారు. పురుషుని కంటే స్త్రీ సహజముగా మృదువైనది, జాలి గలది ప్రేమగలది. ఆమె సులువుగా కరిగిపోతాది, మోసగించబడ్తాది. అపవాదికి ఈ సంగతి తెలుసు. అందువలననే హవ్వను మోసగించ గలిగింది.

గనుక సంఘములోనైనా, గృహములోనైనా వారి వారి బాధ్యతలను దేవుడు స్త్రీ పురుషులకు తెలియజేసారు. గృహములో స్త్రీ గృహిణి, పురుషుడు శిరస్సు, అతడు తన భార్య పిల్లల సంరక్షణ, భద్రత మొ॥నవి చూచుకొనాలి. దేవునిలో వారిని నడిపించాలి.

సంఘములో పురుషులు నాయకత్వము వహించాలి. ఆరాధనలో, వాక్య పరిచర్యలో, ప్రార్థనలలో, పాటలు పాడుటలో, ప్రభు రాత్రి భోజన సందర్భములో వారు నాయకత్వము వహించాలి, గాని సంఘములో స్త్రీలు మౌనముగా యుండాలి. మాటలాడుటకు వారికి సెలవులేదు. అంటే స్త్రీలు పాటలు పాడరాదని, బైబిలు స్టడీలో పాలుపొందరాదని దీని యర్థము కాదు. అదంతా వారు పురుషుని నాయకత్వము చొప్పున జరిగించాలి.

- సన్నీ దేవిడ్

# మార్పు జెందుటలో పరిశుద్ధాత్ముడు వాక్యమును వినియోగించు విధానము

## (The Holy Spirit's Use of the Word in Conversion)

*- Gary C. Hampton*



చేయునని చెప్పుకొనవచ్చును. ఆయన వినియోగించుసాధనము బైబిలు.

**వాక్యమువలన జనిపంజేయబడుట**

నీకొదేముతో యేసు ఇట్లనెను: "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను... ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది" (యోహాను 3:3-8). పేతురు యాకోబు కూడ ఆ జన్మ ఎట్లు సంభవించునో మనకు తెలియ జేయుచున్నారు. క్రైస్తవులు అక్షయమగు బీజము వలన, అనగా దేవుని వాక్యము వలన జనింపజేయబడిరని పేతురు చెప్పుచున్నాడు (1పేతురు 1:23). కొరింథు లో క్రైస్తవులు

వడ్లవాడొక చెట్టును నరుకును. అతడొక గొడ్డలి వినియోగించి చెట్టును నరుకును. అదేరీతిగా పరిశుద్ధాత్ముడు మానవుని తనపాపములను గూర్చి మార్పు జెందులాగున

సువార్త ద్వారా జనింప జేయబడిరి (1 కొరింథీ 4:15). "ఆయన తాను సృజించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారముకనెను''. అని యాకోబు చెప్పుచున్నాడు (యాకో 1:18). గనుక మనుష్యుల హృదయములను మార్చుటకు పరిశుద్ధాత్ముడు దేవుని వాక్యము ను వినియోగించుట విధితమే.

## వాక్యము ద్వారా జీవము

క్రైస్తవుడు కాక ముందు మానవుడు పాపములలో యుండి మృతి జెందినవాడు. "మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను" (ఎఫెసీ2:1). ఈ మృత స్థితి నుండి బయటకు రావాలంటే దేవునిచే బ్రదికించ బడాలి. అది పరిశుద్ధాత్ముని పని. "అక్షరము చంపును గాని ఆత్మ జీవము నిచ్చునని" పౌలు వ్రాసాడు (2కొరింధి 3:6).

ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మదేవుడు మనలను సజీవులుగా చేయుడానికి వాక్యమును వినియోగించును. "నీ వాక్యము నన్ను బ్రదికించియున్నది, నాబాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది". "ఆత్మయే జీవింపజేయుచున్నది. శరీరము కేవలము నిష్ప్రయోజనము, నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి" (యోహాను 6:63; కీర్తన 119:50).

## వాక్య ఖడ్గముచే హృదయములు నరకబడును.

క్రైస్తవులు దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనాలని పౌలు బోధించాడు. "మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి" (ఎఫెసీ 6:17). "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గలప్పటు వంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు హృదయ ము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది (హెబ్రీ 4:12).

పెంతెకొస్తు దినమందు పేతురు అదే ఖడ్గమును వినియోగించాడు. అతడు యోవేలు 2:28-32, కీర్తన 68:8-11; కీర్తన 110:1, వాక్యములను ఎత్తి చూపించాడు, యేసును దేవుడు మరణమున కప్పగించి తిరిగి లేపుటకు సంకల్పించెనని చెప్పుటకతడా వాక్యములను వినియోగించాడు. "మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసి కొనవలెనని" అతడాదిన మందు యూదులను హెచ్చరించెను (అపొ.కా. 2:36).

ఈ సత్యమును వినగానే అతని వాక్యము

ను వినిన వారు హృదయములో పొడవబడిరి, "వారుహృదయములో నొచ్చు కొని, సహోదరు లారా మేమేమి చేతు మని పేతురును, మిగిలిన అపొస్తలులును అడిగిరి'. ఇంకొక మాటలో రక్షణ పొందుటకు మేమేమి చేయాలని వారడిగారు. వారు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ, నిమిత్తము వారిలో ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెనని పేతురు వారికి చెప్పెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు ఇంచుమించు మూడువేల మంది బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2:37–41).

## సమరయులు మార్పుజెందుట

స్తెఫను మరణించిన తరువాత యెరూషలేములోని సంఘము ఘోరముగా హింసింప బడెను. "అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశముల యందు చెదరిపోయిరి" (అపొ.కా. 8:1). "కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యము ప్రకటించుచు సంచారము చేసిరి" (8:4).

ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. అతడు చెప్పిన దానిని ప్రజలు వినిరి. అతడు చేసిన అద్భుతములను బట్టి వారతని వాక్యము యదార్ధమని ధృవపరచుకొనిరి. "ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించు చుండగా వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 8:1–12).

## లూదియ మార్పు జెందిన విధానము

లూదియ భక్తిగల యొక స్త్రీ. ఆమె ప్రతి సబ్బాతు దినమందు నది ఒడ్డున జరిగే ప్రార్ధనలకు తప్పక హాజరయ్యేది. అక్కడ కూడిన వారితో పౌలు మాటాలాడుచుండగా ఆమె కూడా వినుచుండెను. ఆమె పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను. గనుక ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 16:13–15).

## ముగింపు :

దేవుని రాజ్యములో ప్రవేశించాలంటే ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించాలి. అతడు ఆత్మ ద్వారా ఇయ్యబడిన వాక్యము విని విధేయత చూపితే ఆ క్రొత్త జన్మ సాధ్యమగును. ఆత్మ వాక్యమే రాజ్యము యొక్క విత్తనము, ఆత్మీయ జీవము కూడ దేవుని వాక్యములోనే లభిస్తాది. ఒకపాపి రక్షింపబడాలంటే యేమిచేయలో పరిశుద్ధాత్ముడు నేరుగా ఎన్నడు అతనికి బయలుపరచ లేదు. సరిగదా ఆ వర్తమానము ను ఎల్లవేళలా మానవుని ద్వారానే బయలు పరచెను. ఆయన పేతురు, పౌలు, ఫిలిప్పు లాంటి మానవులనే వినియోగించెను. నేడు కూడ రక్షణ సువార్త మానవుల ద్వారానే ప్రకటింపబడవలెను.

– గేరీ హేంప్టన్

# కాపరి లేని గొర్రెలు

## (Shepherdless Sheep)

*- David Deffenbaugh*

యేసు ప్రభువును చూచుటకు సకల పట్టణములనుండి జనులు గుంపులుగా వచ్చేవారు. "గనుక యేసు వచ్చి ఆ గొప్ప జన సమూహమును చూచి, వారు కాపరిలేని గొర్రెలవలె ఉన్నందున వారి మీద కనికరపడి, వారికి అనేక సంగతులు బోధింపసాగెను" (మార్కు 6:34).

ఏ స్థితిలో యున్నను ఏమి ఆలోచించాలో, యేమి చేయాలో ఎరిగిన వానిని కొనియాడాలి. అనేక విషయాలను బట్టి యేసును మనం కొనియాడాలి. ప్రజలను గూర్చి యేమి తలంచాలో, యేమి చెప్పాలో, యేమి చేయాలో ఆయన ఎరుగును. అందును బట్టి ఆయనను కొనియాడాలి.

తనకొరకు తన శిష్యుల కొరకు ఆయన ఏకాంత ప్రదేశమును వెదుకు సరికి, జన సమూహము ఆయన చుట్టూ గుమిగూడారు. వారు కాపరిలేని గొర్రెలవలె యున్నందున ఆయన వారి మీద కనికరపడ్డారు. వారిని గూర్చి ఎట్టి భావాలు కలిగియుండాలో ఆయన ఎరుగును.

కాపరిలేని గొర్రెలను చూస్తే జాలివేస్తాది. వారిది నిస్సహాయ స్థితి, ప్రమాద పరిస్థితి, ఎటూతోచని స్థితి. అయితే శిష్యులు యేసు లాంటి భావములు కలిగియుండలేదని మనం అనుకొనవచ్చును. అంతమంది వారి దగ్గరకు చేరుకొన్నందున బహుశ వారు కోపబడి యుండవచ్చును, విసుకుకొని యుండ వచ్చును, ప్రజలు ఒక్కోసారి మనకు కోపం రేపుతారనేది సత్యం. గాని క్రీస్తులేని, కాపరి లేని ప్రజలు నిజంగా జాలిగొల పుతారు. వారిది ప్రమాదస్థితి.

కాపరిలేని ఈ ప్రజలకు యేసు యేమి చేసారు? ఆధునిక క్రైస్తవ్యానికి భిన్నముగా యేసువారి యెడల స్పందించారు. వారి వ్యక్తిగత కోరికలకు, ఆత్మీయ పద్ధతులకు, మొదలగు వాటికి ఆయన వారికి తావీయలేదు. వారికి సత్యము చెప్పబడాలి! అదేమంటే వారు కాపరి లేనివారు. యేసు వారి అవసరతను ఎరిగియుండెను. దానిని ఆయన సప్లై చేసెను. అయిదు వేలమందికి సమృద్ధిగా ఆహారము వడ్డించెను.

కాపరిలేని వారియెడల యేసు స్పందన అట్లుంటే, ప్రతి యుగములో, సంఘము యెడల ఆయన స్పందన అట్లే యుండును!

– డేవిడ్ డిఫెన్ బా

# క్రొత్త నిబంధన సంఘము
## (The New Testament Church)

\- *J.C. Choate*



సంఘమును గూర్చి సత్యమును తెలిసికొనగోరిన యెడల మనము తప్పక క్రొత్త నిబంధనను సంప్రదించవలెను. అది ప్రవచనములలో చెప్పబడినను (యెషయా 2:2,3; దానియేలు 2:4). వాటి నెరవేర్పును గూర్చి తెలసికొనుటకు క్రీస్తు బోధనలలో మనము చూడవలెను.

సంఘమును గూర్చి మనుష్యుడు చెప్పిన వాటియందు మనకు ఆసక్తిలేదని గుర్తించుకొనవలెను. అయితే లేఖనములు ఏమి చెప్పుచున్నవో వాటి యందే మనకు ఆసక్తి యున్నదని గ్రహించుము. గనుక ఆరంభించుదము.

1. క్రీస్తు సంఘమును నిర్మించెను. " ఈ

బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువ నేరవు" అని ఆయనే చెప్పెను (మత్తయి 16:18). సంఘమును కట్టుదునని ఆయనే చెప్పెనని గ్రహించుము. గనుక అది ఆయనకే చెందును.

2. సంఘము యెరూషలేములో ఆరంభించబడెను. యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడును. వారు పై నుండి శక్తి పొందు వరకు యెరూషలేములో నిలిచియుండుడియని క్రీస్తు అపొస్తలులను ఆజ్ఞాపించెను. (లూకా 24:46-48). ఇది ఎట్లు నెరవేరెనో అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో మనము చూడగలము.

3. అది క్రీ॥శ॥ 33వ సంవత్సరములో స్థాపించబడెను. అది క్రీస్తు పునరుత్థానుడైన 50 దినముల తరువాత స్థాపించబడెను. అనగా ఆయన తిరిగి లేచిన తరువాత మొదటి పెంతెకొస్తు దినమున అది ఆరంభమాయెను. (అపో.కా.2).

4. అది దాని స్థాపకుడైన క్రీస్తు నామమును ధరించెను. పౌలు రోమాలోని సంఘమునకొక పత్రిక వ్రాసినపుడు అనేక సంఘములు నుండి శుభవచనములను దానికి పంపుతూ "క్రీస్తు సంఘములు మీకు వందనములు చెప్పుచున్నవి" యని చెప్పెను (రోమా 16:16). 1 కొరింథీ 12:27లో అతడు క్రీస్తు సంఘమైన శరీరమును గూర్చి పలికెను. క్రీస్తే గనుక దానిని కట్టిన యెడల సహజముగా అది క్రీస్తుకే చెందును. గనుక అది క్రీస్తు సంఘము అయి ఉన్నది. అది మరింకొక సంఘమయిన యెడల క్రీస్తు కేలాగు చెందును?

5. దాని సభ్యులు క్రైస్తవులు మాత్రమే అపో.కా. 11:26లో మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి. ఇది దైవచిత్తాను సారముగా జరిగినదని మనకు తెలియును. ఏలయనగా క్రైస్తవుడను పేరును బట్టియే మనము క్రీస్తును మహిమ పరచవలెనని పేతురు నుడివెను (1 పేతురు 4:16).

6. సంఘము కొరకు తన ప్రాణము పెట్టుట కిష్టపడునంతవరకు క్రీస్తు దానిని ప్రేమించెను. "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను" (ఎఫె 5:25-27).

7. అది క్రీస్తు రక్తముచే కొనబడినది. ఎఫెసులో నున్న సంఘపెద్దలతో పౌలు ఇట్లనెను : "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేని యందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను

గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపొ.కా. 20:28).

8. ఒకే ఒక్క సంఘమున్నది. దేవుని వాక్యము "శరీరమొక్కటే యనియు" (ఎఫెసీ 4:4), "ఆ శరీరము సంఘము" అనియు (ఎఫెసీ 1:22, 23; కొల 1:18) చెప్పు చున్నది గనుక ఉన్న శరీరము ఒక్కటే అయితే, ఉన్న సంఘము ఒక్కటే.

9. క్రీస్తు దాని శిరస్సై యున్నాడు. "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు :ఆయనకు అన్నిటిలోను ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి, మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతు డాయెను" (కొలస్స 1:18). దీనిని ఆయన ఏ మానవునితోను పంచుకొనుటలేదు.

10. క్రీస్తే సంఘమునకు రక్షకుడై యున్నాడు: "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" (ఎఫెసీ 5:23).

11. రక్షింపబడిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చును. ఒకడు రక్షింపబడు టకు క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది. (మార్కు 16:16). ఈ విశ్వాస బాప్తిస్మముల ద్వారా ఒకడు క్రీస్తు లోనికి, క్రీస్తు సంఘములోనికి ప్రవేశింప గలడని పౌలు చెప్పెను (గలతీ 3:26, 27:1 కొరింధి 12:13). ఇంకొక మాటలో పెంతుకొస్తు దినమున సువార్తనువిని, మారుమనస్సు పొంది తమ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చెను. (అపొ.కా. 2:27).

12. క్రీస్తు తన పెండ్లి కుమార్తెయైన సంఘముకొరకు మరల ఒకరోజు తిరిగి రాబోవుచున్నాడు. అది కళంకమైనను ముడత యైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైనదిగాను, మహిమ గల సంఘముగాను ఆయన తన యెదుట దాని నిలువ బెట్టుకొనవలెనని ఆయన ఆశించుచున్నాడు (ఎఫెసీ 5:27). ఆయన కొక పెండ్లి కుమార్తె సంఘము ఉన్నదని, ఆది ఆయన నామమును ధరించు ననియు మనము గుర్తుంచుకొనవలెను. సరిగదా ఆయన ఆ ఒక్కదాని కొరకే తిరిగి రాబోవుచున్నాడు.

నీవు క్రొత్త నిబంధనలో చదువుకొనదగు సంఘసభ్యుడవా? లేని యెడల నీవు క్రీస్తు సంఘ సభ్యుడవని ఏలాగు చెప్పుకొనగలవు? ఈ సంగతుల నాలోచించి త్వరలో నీకు సమీపముగ నున్న క్రీస్తు సంఘమును దర్శించుము.

- జె.సి. ఛోట్

# యేసు నిర్మించిన సంఘ ప్రాముఖ్యత
## (The Improtance of the Church that Jesus Built)

*- Perry Cotham*



ఫిలిప్పయిలోని కైసరయ పట్టణము నిజముగా ఒక బండపై నిర్మించబడెను. ఆ ప్రాంతములోనే యేసు తన శిష్యులను "మనుష్య కుమారుని గూర్చి జనులేమను కొనుచున్నారని" యడిగెను (మత్త 16:13). ఆ ప్రశ్నకు వివిధ జవాబు లీయబడెను. కొందరాయన బాప్తిస్మమిచ్చు యోహానన్నారు. కొందరు ఏలియా యనియు మరికొందరు యిర్మియా యనియు యుతలంచారు. అయితే నన్ను గూర్చి మీరేమనుకొనుచున్నారని యేసు తన శిష్యులను నేరుగా అడిగారు (మత్త 16:15). అప్పుడు పేతురు "నీవు సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తువు" అని ఆయనను గూర్చి ఘనంగా ఒప్పుకొన్నాడు. పేతురు ఈ ముగింపుకు వచ్చుటకు అనేక సంగతులు సహాయపడినవి. అతడు ప్రభువు యొక్క అద్భుతాలును చూచాడు, సాటిలేని ఆయన మాటలను విన్నాడు, ఆయన పవిత్ర జీవితాన్ని తిలకించాడు. నిజానికి పేతురు అపొస్తలు లందరి మనోభావాలను వ్యక్తపర్చాడు. ఎవరు అతని మాటను కాదనలేదు.

ఆయన దేవుని కుమారుడని పేతురు ఒప్పుకొనగానే యేసు, "సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచేనే గాని మనుష్యులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వార ములు దాని యెదుట నిలువనేరవని నేను నీతోచెప్పుచున్నాను. పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీ కిచ్చెదను. నీవు భూలో కము మీద దేని బంధింతువో అది పరలోక మందు బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను" (మత్త 16:17-19).

యిది చాల ప్రాముఖ్యమైన లేఖన భాగము. దానిలో విపులీకరించబడిన కొన్ని సత్యములను గమనించుము.

## సంఘము క్రీస్తుచే స్థాపించబడెను.

క్రొత్త నిబంధన సంఘము క్రీస్తుచే స్థాపించబడెననునది మొదటి సత్యము. "నేను నా సంఘమును కట్టుదునని" యేసు తన అపొస్తలులకు వాగ్దానము చేసెను. క్రీస్తుచే నిర్మించబడిన సంఘము ఒక దైవిక సంస్థ. దాని ఆరాధన, విశ్వాసము, ఆచరణ, నిర్మాణ పద్ధతి మొదలైన విషయాలన్నిటిలోను అది ప్రభువు ఎట్లుండవలెనని కోరుకొనునో అట్లే యుండును. ఈ విషయంలో సంఘము పరిపూర్ణమైనది. దానిని మనం అభివృద్ధి చేయలేము, ఆయన తన సంఘమును స్థాపించుట వలన మరెవనికిని అట్టి పనిచేయ డానికి అధికారము నీయలేదు.


ఆయన 'నా సంఘమును' కట్టుదు నన్నారు. గనుక సంఘము ఆయనది. గనుక అది క్రీస్తు సంఘము. సంఘాన్ని ఆయన తన స్వరక్తముతో కొన్నారు. గనుక సంఘము క్రీస్తుది (అపొ.కా. 20:28; ఎఫెసీ 5:25–27). పలుచోట్ల యున్న స్థానిక సంఘములను గూర్చి చెబుతుపౌలు వాటిని "క్రీస్తు సంఘము లన్నియు."... అని చెప్పాడు (రోమా 16:16).

## రక్షింపబడిన వారే సంఘము

"నా సంఘమును నేను కట్టుదును" అని యేసు చెప్పినప్పుడు ఆయన మనస్సులో యేమి వుండెను? ఈ ప్రశ్నకు జవాబుగా సంఘమును బైబిలు పలువిధములుగా వర్ణిం చుచున్నది.

1. లోకముతో దానికి గల సంబంధ మును బట్టి చూచిన అది 'సంఘము' అని పిలువబడినది. అనగా పిలువబడిన వారని యర్థము, లోకములో నుండి ప్రత్యేకముగా యుండుటకు పిలువబడిన వారని యర్థము (యోహాను 15:9; 2 థెస్స 2: 13:14).

2. సంఘపాలన పద్ధతని బట్టి చూచితే అది రాజ్యము అని పిలువబడినది. క్రీస్తు సార్వభౌముడైన రాజు. అన్ని పాలన విభాగములు ఆయన చేతిక్రిందే యుండును (మత్త 28:18; 1కొరింథీ 15:24–25). మత్తయి 16:18,19లో సంఘము, రాజ్యము



అనుపదములు ఒక దానిని గూర్చియే ప్రభువు వినియోగించెను (లూకా 22:29,30; 1 క రింధీ 11 20¯ష బీ 12 23 28). క్రీస్తు సంఘములో యుండుటనగా క్రీస్తు రాజ్యములో ఉండుటయే.

3. దానిపాలన యంత్రాంగమును బట్టి సంఘము క్రీస్తు శరీరమని చెప్పబడెను. క్రీస్తే

దానికి శిరస్సయి యున్నారు. క్రైస్తవులందరు ఆ శరీరములో అవయవములైయున్నారు (రోమా 12:4-5).


4. ఒక కుటుంబపరంగా దానిని చూచితే సంఘము దేవుని గృహము లేక దేవుని మందిరము అని పిలువబడినది. క్రైస్తవు లందరు దేవునిబిడ్డలు, వారందరు సంఘ సభ్యులు (1 తిమోతి 3:15; రోమా 8: 14-17).

5. ఆరాధన విషయంలో సంఘము దేవుని మందిరము లేక దేవుని ఆలయము అని పిలువబడినది (1 కొరింథీ 3:16,17; 6:19; 2 కొరింథీ 6:16; 1 పేతురు 2:5); అది ఆత్మీయ ఆలయము; దేవుడు దానిలో నివసించును, ఆరాధింపబడును. సంఘము అనుమాట ఒక భౌతిక ఆలయమునకు (గుడికి) ఎన్నడు వర్తించదు.

6. ఈ సంస్థకు క్రీస్తుతో గల సంబంధము లోనయితే అది క్రీస్తు యొక్క వధువని పిలువబడినది. వ్యక్తిగత సభ్యులు ఆయన నామమును ధరింతురు (ఎఫెసీ 5:23-32; అపో.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16).

ఒకే సంస్థ ఇన్ని నామములతో ఎందుకు వర్ణించబడెనో మనం అర్థము చేసికొన గలము. ఒక మనుష్యుడు అన్నగాను, భర్త గాను, తండ్రిగాను, డాక్టరుగాను, క్రైస్తవుడు గాను, ఎట్లు వర్ణించబడునో సంఘము కూడ అట్లే. ఉన్న మనుష్యుడు ఒక్కడే గాని వాని సంబంధములు వేర్వేరు.

– పెర్రి కోతమ్



# ఆయన సమరయ గుండా వెళ్లవలసి వచ్చెను"

## (He Needed to go through Samaria)

*- Gary C. Hampton*



యోహాను సువార్త 4వ అధ్యాయము ఆరంభములో ప్రభువును గూర్చిన ఆసక్తికరమైన మాట చెప్పబడెను. "యోహాను కంటే యేసు ఎక్కువ మందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చుచున్న సంగతి పరిసయ్యులు వినిరని ప్రభువునకు తెలిసినప్పుడు ఆయన యూదయ దేశము విడిచి గలిలయ దేశమునకు తిరిగి వెళ్లెను. అయి నను యేసే బాప్తిస్మమియ్యలేదు గాని ఆయన శిష్యులిచ్చుచుండిరి. ఆయన సమరయ మార్గమున వెళ్లవలసి వచ్చెను" (యోహాను 4:1-4).

యేసు కాలమునాటి యూదులు తరచు యోర్దాను నదిని దాటి సమరయను ముట్టకుండా పెరయ గుండా వెళ్లేవారు గనుక యేసు సమరయ మార్గము గుండా వెళ్లవలసి వచ్చెనను మాట ఆసక్తికరముగా యున్నది. గాని యేసు సమరయ మార్గము గుండా ఎందుకు వెళ్లవలసివచ్చెను? ఆయన ప్రయాణం చేయడానికి వేరే దారులు లేనందున మాత్రము కాదు. ఆత్మావేశ లేఖకుని మనస్సులో ఇంకా ఏదో వుండి ఉండాలి.

యోహాను ఉద్దేశ్యాన్ని మిగతా లేఖన భాగాలు మనకు కొంత బయలుపరచ వచ్చును. ఉదాహరణకు పౌలు తన అపొస్తలత్వమును గూర్చి చెబుతు, "ఏలయనగా మేము వెర్రివారిమైతిమా దేవుని నిమిత్తమే, స్వస్థ బుద్ధి

గలవారమైతిమా మా నిమిత్తమే. క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలాగనగా అందరి కొరకు ఒకడు మృతి పొందెను. గనుక అందరును మృతిపొంది రనియు, జీవించు వారిక మీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచిన వాని కొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతి పొందెననియు నిశ్చయించుకొనుచున్నాము" (2 కొరింథీ 5:13-15).

అట్లే పేతురు యోహానులు యేసు నామమును గూర్చి ప్రకటింపరాదని యూదుల సమాజ మందిరపు అధికారుల వలన హెచ్చరింపబడగా, వారు "దేవుని మాట వినుట కంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పకయుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి". (అపొ.కా. 4:19-20). ఈ రెండు సందర్భములలోను అపొస్తలులు చెప్పాలను కొనినది చెప్పుటకు బలవంతము చేయబడిరని గ్రహించుకొనుచున్నాము.


మన ప్రభువు సమరయ ద్వారా వెళ్లుట అత్యవసరమని తలంచెను. రాబోవు దేవుని రాజ్యమును గూర్చి వినవలసిన అనేక వేల ఆత్మలు ఆ ప్రాంతములో యుండిరి, గనుక శిష్యులు రొట్టెలు కొని తేవడానికి వెళ్లగా, యాకోబు బావిదగ్గర యేసు సమరయ స్త్రీతో సంభాషణ నారంభించెను. ఒకని జీవితంలో ఉద్భవించే జీవ జలములను గూర్చి ఆయన ఆమెకు చెప్పెను. ఆమె జీవితమును గూర్చి ఆయన ఎరిగియున్న దానిని బట్టి ఆమె తన నీటి కుండను విడిచి పెట్టి పట్టణములోనికి వెళ్లి ఆయనను గూర్చి చెప్పి, వారును ఆయన మాటలు వినునట్లు తోడుకొని వచ్చినది. తిరిగి వచ్చిన శిష్యులతో ఆయన "భుజించుటకు మీకు తెలియని ఆహారము నాకు ఉన్నదని" చెప్పగా ఆయన భుజించుటకు ఎవడైన ఏమైన తెచ్చెనేమో యని ఒకనితో నొకడు చెప్పుకొనిరి. "యేసు వారిని చూచి నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుద ముట్టించుటయు నాకు ఆహారమై యున్నదనెను." (యోహాను 4:34).

"ఇంక నాలుగు నెలలైన తరువాత కోత కాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి; అవి అప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని" ఆయన వారితో చెప్పెను (యోహాను 4:35). వారికి, మనకు ఆయన యిచ్చిన వర్తమానము విశదముగానే యున్నది. క్రీస్తును వెంబడించువారు ఆయనను గూర్చి యితరులకు అరజ్జంటుగా చెప్పాలి. శుభవర్తమానము వారికి అందియ్యాలి. పాపములో బడినశించుచున్న అనేకులైన ఆత్మలున్నాయి. సత్యమునకు లోబడుట ద్వారానే వారు రక్షింపబడగలరు. మన ప్రభువు వలె మనమును వారున్న చోటుకు వెళ్లవలసిన వారమై యున్నాము.

– గేరీ హేంప్టన్

# నీ దేవుడు సమర్థుడా ?
## (Is Thy God Able?)

*- Tim D. Shoemaker*



రాజైన దర్యావేషు వేసిన ప్రశ్ననే నేడు అనేకులు అడుగుచున్నారు. క్రైస్తవుల దేవుడు రక్షింపగలడా? యని వారు తెలిసికొన గోరుదురు. వారిని ఎవరు నిందించరాదు. రక్షింపలేని దేవుని ఎవరు సేవించాలను కొంటారు? ఆ దేవుడొక విగ్రహమయితే ఏ విధమైన సహాయము చేయ జాలదు (యిర్మియా 10:5). గాని వారడిగిన ప్రశ్నకు అవునని ఖచ్చితముగా జవాబీయ వచ్చును. ఏలయనగా మన దేవుడు రక్షింపసమర్థుడు.

దానియేలు ఒక రాత్రంతయు సింహాల బోనులో గడిపాడు గాని రాజైతే తన రాజభవనములో ఆ రాత్రంతయు నిద్రపోలేక పోయాడు. తెల్లవారగానే రాజు వేగిరమే లేచి సింహముల గృహ దగ్గరకు త్వరపడి వెళ్లి దుఃఖ స్వరముతో దానియేలును పిలిచి– ''జీవము గల దేవుని సేవకుడవైన దానియేలూ, నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా? యని అడిగెను" (దానియేలు 6:20).

### దేవుడు రక్షించుటకు సమర్థుడు :

"ఈయన తన ద్వారా దేవునియొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు, గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు" (హెబ్రీ 7:25). ఈ లేఖన సందర్భములో ఆయనకు ముందున్న ప్రధాన యాజకులందరికంటెను యేసుక్రీస్తు శ్రేష్టమైన

వాడని హెబ్రీపత్రిక లేఖకుడు తెలియజేయు చున్నాడు. ఆయనకు ముందున్న ప్రధాన యాజకులందరు మరణించుట వలన ఆపదవిలో కొనసాగలేకపోయారు. అయితే యేసు నిత్యము జీవించువాడు గనుక శ్రేష్టమైన ప్రధాన యాజకుడు. మన ప్రధాన యాజకుడు మరణించి, మనలను మధ్యలో విడిచి పెట్టుననే ప్రమాదము లేదు. అందువలన ఆయన యొద్దకు వచ్చువారిని సంపూర్ణముగా రక్షించుటకు ఆయన సమర్థుడు.

యేసు యొక్క గొప్ప పనిని పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : "తన సొంత కుమారుని అను గ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? దేవుని చేత ఏర్పరచిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతి మంతులుగా తీర్పు తీర్చు దేవుడే, శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసు; అంతేకాదు మృతులలో నుండి లేచిన వాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే' (రోమా 8:32-34).

## దేవుడు మనలను కాపడగల సమర్థుడు


"ఆ హేతువుచేత ఈ శ్రమలను అనుభవించుచున్నాను గాని, నేను నమ్మిన వానిని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నానని" అపో.పౌలు చెప్పెను (2 తిమోతి 1:12). పౌలు ఆయన పరిచర్యలో హింస పొందాడు. అయినను తన క్రీస్తునందు సంపూర్ణ విశ్వాసముంచినందు వలన సిగ్గుపడలేదు. మనుష్యులందరు శరీరములో యుండగా చేసిన క్రియలను గూర్చి తీర్పుపొందు ఆనాడు యేసు తన ఆత్మను రక్షించునని అతడు నమ్మాడు; యేసు తన ఆత్మను దేవునికెట్లు అప్పగించారో (లూకా 23:46), అట్లే పౌలు తన ఆత్మను దేవునికి అప్పగించాడు.

ఈ జీవితంలో శోధింపబడువారికి మన దేవుడు సహాయము చేయ సమర్థుడు. ఆయన "తాను శోధింపబడి శ్రమపొందెను. గనుక శోధింపబడువారికి సహాయము చేయగల వాడై యున్నాడు" (హెబ్రీ 2:18). మనందరి వలె యేసు శోధనల నెదుర్కొనినందు వలన శోధన కాలమందు ఆయన మనకు సహాయము చేయును. దేవుడొకనిని ప్రధాన యాజకునిగా నియమించితే, పాపముల నొప్పుకొను వారిని, బలియాగము ద్వారా వారి క్షమాపణను పూర్తిగా ఎరిగియున్నవాడై యుండాలి. అదే విధముగా మన ప్రధాయన యాజకుడైన యేసుక్రీస్తు శోధింపబడువారికి సహాయార్థముగా తానే శోధింపబడెను. ఆయన మనలను రక్షించుటకు, సహాయము చేయుటకు సమర్థుడు

*- టిమ్ షూమేకర్*

# నీవు విలువైన వాడవు
## (You are Valuable)

*- Clarence Deloach*



"మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా యేమి ఇయ్యగలడు? (మార్కు 8:37). గాని విచారం యేమంటే అనేకులకు తన ప్రాణము యొక్క విలువ తెలియదు. వారికి ఆత్మ గౌరవము. ఆత్మాభిలాష లేదు.

ఒక రకమైన ఆత్మాభిమానమొకటి యున్నది. అది చెడ్డది. అదే గర్వము. అది గర్వముకు దారి తీయును. కోపము, దురభిమాన ద్వేషము దాని ఫలితము. సరిగదా సరియైన ఆత్మాభిమాన మొకటి యున్నది. అది దేవుడు చూచునట్లు తన విలువను చూచునది. "తన్ను తాను ఎంచుకొనతగిన దానికంటే ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి యిచ్చిన విశ్వాస పరిమాణ ప్రకారము తాను స్వస్థ బుద్ధి గలవాడగుటకై తగిన రీతిగా తన్ను ఎంచుకొనవలెనని" పౌలు చెప్పాడు (రోమా 12:3).

తగిన రీతిగా మనలను మనం ఎంచుకొంటే, దేవుడు మనలను ఎట్లు ఎంచుచున్నారో అట్లు ఎంచుకోగలము. నీవు దేవునికి బహువిలువైన వాడవు లేక విలువైన దానవు. ఆయన నిన్ను చేసారు! ఆయన సృష్టికి కిరీటము నీవే (ఆది.కా. 2:7). నీవొక

ఆత్మవు, నీకొక శరీర మున్నది. నీవు పరిణామము జెంది అకస్మాత్తుగా ఇక్కడకు వచ్చేయలేదు. నీవు దేవుని కళాఖండము!

పాపము వలన మానవుని ఆత్మమచ్చలు పడి, గీతలుపడి యున్నను, అనంతమైన తరుణాలను అది కలిగియున్నది. అది ఎట్లు తయారుకాగలదో దేవుడెరుగును. "ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని పౌలుతో దేవుడు చెప్పినప్పుడు, కొరింధువలె పాపమునకు అప్పగింపబడిన పట్టణము పరిశుద్ధుల పట్టణము వలెనగునని ఆయన చెప్పారు (అపో.కా. 18:10; 1కొరింధీ 1:10). ఒక ఆత్మ యొక్క శక్తి సామర్ధ్యము లను దేవుడెరుగును.

అనేకులు తమ విలువను కనుగొనుటకు ఇక్కడ, అక్కడ వెదుకుతారు, అది విచారకరము. అయితే ఎల్లవేళలా అది వారి లోనే యున్నది.

గత శతాబ్ధపు చివరి భాగంలో రస్సెల్ కాన్వెల్ అనునతడు జీవించాడు. అతడు టెంపుల్ యూనివర్సిటీని స్థాపించాడు. అతడు కరువు దినాల్లో అమెరికా అంతా పయనించి ఉపన్యాసమిస్తు 70 లక్షల దాలర్లు పోగు చేసాడు. అతడు ఒకే ప్రసంగాన్ని ఆరువేల సార్లు చేసాడు. దానికతడు. "రత్నాల ఎకరాలు" అని పేరు పెట్టాడు. అతడు ఆఫ్రికాలో యున్న ఒక మనుష్యుని గూర్చి చెప్పాడు. ఆరోజులలో ఆఫ్రికాలో రత్నాలు దొరకుచున్నవని అనేకులు పొలాలను కొనేవారు. ఇతడు కూడ తన పొలాన్ని అమ్మి వేసాడు. రత్నాల అన్వేషణకై బయలుదేరాడు. గాని అతడేమీ కనుగొన లేకపోయాడు. చివరకు నిస్పృహతో అతడు నదిలో మునిగి చనిపోయాడు.


గాని అతని యొద్ద పొలాన్ని కొనిన మనుష్యుడొక రోజు చిన్న కాలువ దాటుచు ఒక పెద్ద అసాధారణమైన రాయిని చూచాడు. దాన్ని అతడు తీసికొని పరీక్షింపగా అది చాల విలువైె వజ్రమని తేలింది. అతడు కొన్న పొలాన్ని నిశితంగా పరిశోధించగా ఆఫ్రికా అంతటిలోనున్న వాటికంటే అతని పొలము లోనే ఎక్కువ వజ్రాలున్నట్లు కనుగొనబడెను.

యిది నిజంగా జరిగినకధ, దాని పాఠం యిది : వజ్రాల వేట కొరకు అమ్మివేయబడిన పొలమే వజ్రాలతో నిండియున్న పొలము! నీ విలువను తెలిసికొనడానికి ఎక్కడో వెదుక నవుసరం లేదు. నీ ఆత్మయే ఆ విలువైన వజ్రము! అత్యంత విలువైన వజ్రాన్ని నీవు నీ చేతిలో పట్టుకొని యున్నావు! ఈ ప్రపంచములో యున్న వజ్రాలన్నింటి కంటే నీ యాత్మ విలువైనది. దానిని అమ్మివేయకు! దానిని యితరులకు పారవేయుకు !

– క్లేరెన్స్ డిలోచ్

# నిత్యత్వము కొరకు నిర్మాణికులు
## (Builders For Eternity)

*- W. Douglass Harris*



కాలమనే వ్యవధిలో దేవుడు మనకు కొంత స్థలాన్నిచ్చారు, దీనినే మనం జీవితం అంటాము. రెండు నిత్యత్వాల మధ్య అది ఒక స్వల్ప వ్యవధి మాత్రమే. మన జీవితం నిత్యత్వం కొరకు సిద్ధపాటు కాలము మాత్రమే. ఈ సమయం ఎంత ప్రాముఖ్యమైనదో మనం గమనించాలి. ఏలయనగా ఈ మార్గములో ఒక్కసారి మాత్రమే మనం పయనిస్తాము. అందువలన మన ప్రవర్తన విషయంలో జాగ్రత్తగా యుండాలి. అనుదినం నిత్య సంతోషానికి గాని, నిత్యశ్రమకు గాని మన జీవితాలను, ప్రవర్తనను నిర్మించుచు

న్నాము. మనం ఈ పుడమిపై యుండగానే నిశ్చయించుకోవాలి. మరణమైన తరువాత దానిని మనం నిశ్చయించలేము. (హెబ్రీ 9:27). మనం అయితే బండమీద నిర్మిస్తాం లేదా యిసుక మీద నిర్మిస్తాము. (మత్త 7:21-23; లూకా 6:46-49). మన ఆత్మీయ భవనం పరీక్షలో నిలబడాలనుకొంటే క్రీస్తు అనే బండపై మన జీవితాలు నిర్మించబడాలి (మత్త 16:18; యెషయా 28:16; 1 కొరింథీ 3:11), క్రీస్తుపై మన మెట్లు నిర్మిస్తాము?

మనం లోతుగా త్రవ్వి సరియైన పునాది మీద నిర్మించాలి (లూకా 6:48). మానవ కల్పిత సిద్ధాంతాల గుండా మనం త్రవ్వాలి. (మత్త 15:9). డినామినేషన్లు (యోహాను 17:20-21), మానవ లిఖిత ప్రమాణ పుస్తకాలు (2 తిమో 3:16,17), మత సంబంధ విషయాల్లో మానవ నామములు, దేవుని వాక్యానికి కలుపుట తీసివేయుట మొదలగు వాటిని విసర్జించాలి.

కొర్నేలి నైతికంగా మంచివాడే, గాని అది చాలదు. మనం నైతికంగా సద్వర్తునులమైనా దేవుని మాటలకు లోబడి జీవించాలి. అప్పుడే ఆయన నీతిమంతులుగా మనలను ఎంచును.

అయితే మనం క్రీస్తుపై ఎట్లు నిర్మిస్తాము? దిగువ సంగతులను చేస్తే మనం క్రీస్తుపై నిర్మిస్తాము. 1) క్రీస్తు యొక్కయు ఆయన అపొస్తలుల యొక్కయు ఉపదేశములపై నిర్మించాలి. (మత్త 7:23; 16:18; గలతీ 11:6-9). 2) క్రీస్తు ఆదేశించిన ఐక్యతకు కట్టుబడి యుండాలి (ఎఫెసీ 4:1-6; యోహాను 17:20-21), 3) మత పరంగా బైబిలు సర్వసంపూర్ణమని గౌరవించాలి. (2 తిమో 3:16,17, 2 పేతురు 1:3). 4) సంఘమునకు దానిలోని అధికార స్థావరము లకు దేవుడిచ్చిన వర్ణనలను గౌరవించాలి. ఉదా : క్రీస్తే దానికి శిరస్సు (రోమా 16:16; యెష 62:2; అపో.కా. 11:26; ఎఫెసీ 1:22,23,. 5) దేవుని వాక్యానికి ఖచ్చితంగా లోబడాలి. (మత్త 7:21; ప్రక 22:14; 2 థెస్స 1:6-9). క్రైస్తవుడవడానికి, అటు తరువాత క్రైస్తవ జీవితానికి అవసరమైన వాటన్నిటి విషయంలో విధేయత చూపాలి. 6) దైవిక రక్షణ సంకల్పముపై నిర్మించాలి; క్రొత్త నిబంధన సంఘానికి, దైవిక ఆరాధన విధానానికి కట్టుబడియుండాలి.


**ముగింపు :**

మన నిత్య రక్షణను గ్యారంటీ చేయు ఆత్మీయ నిర్మాణముపై కడు జాగ్రత్త కలిగియుండాలి. బుద్ధిలేని వాడు నిర్మించిన భవనము కూలిపోగా "దానిపాటు గొప్పదని" యేసు ప్రభువు చెప్పారు (లూకా 6:49). ఒక ఆత్మ నశించిపోతే దేవుని దృష్టిలో అపారమైన దుఃఖము కలిగించును. మన ఆత్మీయ జీవితములు అగ్నిచే పరీక్షింపబడినా నిలబడునట్లు నిర్మించుకొనుట ప్రాముఖ్యము

- డగ్గస్ హేరిస్

# పందుల పాక పాఠములు
## (Hog Pen Lessons)

*- Owen Cosgrove*




లూకా సువార్త 15వ అధ్యాయములో యేసు మారుమనస్సును గూర్చి 3 గొప్ప పాఠములు బోధించారు. మొదటిది తప్పిపోయిన గొర్రెను గూర్చినది. గొర్రెల కాపరి 99 గొర్రెలను విడిచి తప్పిపోయిన ఒక్క గొర్రెను వెదుకుటకు వెళ్తాడు. తప్పిపోయిన ఒక్క ఆత్మ విషయమై దేవుని యొక్క చింతను గూర్చి ఆ ఉపమానము మనకు బోధించుచున్నది. మారుమనస్సు పొందిన ఒక్కపాపి విషయమై పరలోకమందు గొప్ప సంతోషము కలుగును.

రెండవది పదినాణెములు కలిగిన స్త్రీ, వాటిలో ఒక దానిని పోగొట్టుకొనిన సందర్భము. తొమ్మిది నాణెములు కలిగి యున్నా పదినాణెములున్నప్పుడు కలిగినంత సంతోషము ఆమెకు లేదు. పదియవ నాణెము దొరికినప్పుడు ఆమె సంతోషము అమితమైనది. ఒక్క ఆత్మ ప్రశస్తమైనది. ఆయాత్మ తిరిగి దేవుని యొద్దకు వచ్చినప్పుడు ప్రభువు సంతోషించును. వ్యక్తిగత అజాగ్రత్త వలన గొర్రె తప్పిపోయెను. మరొకరి అజాగ్రత్త వలన పదియవ నాణెము పడిపోయెను.

మూడవది అయితే తన స్వేచ్ఛా పూర్వకముగా తప్పిపోయిన యౌవనస్థుని గూర్చినది. అతడు ధనవంతుడైన తండ్రి యొక్క చిన్న కుమారుడు. వాడుకోరగానే తండ్రి అతని ఆస్థిలో సగము భాగము వానికిచ్చివేసాడు. యిది తప్పిపోయిన కుమారుని గాధయని మనకు తెలుసు. ఆ చిన్నవాడు ఆస్థిని సమకూర్చుకొని, దూరదేశమునకు పోయి యిష్టము వచ్చినట్లు జల్సాగా జీవించాడు. చివరకు అంతా ఖర్చయిపోగా, అతడు ఎందుకు పనికి మాలిన వాడయ్యాడు. అయితే బుద్ధివచ్చినప్పుడు అతడు తన తండ్రియొద్దకు తిరిగివచ్చాడు. మారుమనస్సు పొంది తండ్రి చిత్తానికి లోబడ్డాడు. క్షమించబడ్డాడు. తండ్రి సంతోషంలో పాలివాడయ్యాడు.

మారుమనస్సు పొంది తిరిగి వచ్చిన చిన్న వాని విషయంలో తండ్రిచూపిన ఆదరణను గూర్చి పెద్దవాడు అభ్యంతరం వ్యక్తపర్చాడు



గాని అతని తమ్ముడు చనిపోయి మరల బ్రదికెనని తప్పిపోయి దొరికెనని దయగల తండ్రి అన్నకు జ్ఞాపకం చేసాడు. మానవుడు మారుమనస్సుపొందాలని దేవుడు కోరుచు న్నారు. మానవుడు విశ్వాసమూలమున మాత్రమే రక్షింపబడడు. దేవుని సంతోష పెట్టాలంటే అతడు మారుమనస్సు పొంది విధేయత చూపాలి. ఈ యౌవనస్థుడు పందులను మేపుచు, అధోగతి పాలై కొన్ని గొప్ప పాఠములు నేర్చుకొన్నాడు.

1. స్వేచ్ఛతో కూడ బాధ్యతలుంటాయని అతడు నేర్చుకొన్నాడు. తన స్వేచ్ఛను గూర్చిన తొందరపాటు అభిప్రాయముల వలన అతడు నిర్లక్ష్యాన్ని బుద్ధిహీనతను ప్రదర్శించి కొన్ని నిర్ణయాలు గైకొన్నాడు.

2. జల్సా ఖర్చుల యొక్క నిష్ప్రయోజనాన్ని గూర్చి అతడు నేర్చుకొన్నాడు. ఆస్థిని పాడుచేయువాడు కీడు నొందునను మాట ఇతని విషయంలో నిజం.

3. నీచ బ్రతుకుయొక్క ఉన్నత మూల్యాన్ని గమనించాడు. నేరము, అవినీతి, అక్రమము, జల్సా మొదలైనవి ఒకని ధనాన్ని, మనస్సును అధోగతిపాలు చేయును.

4. జీవితం కష్టతరం అని అతడు నేర్చుకొన్నాడు. మానవులు ఎల్లవేళలా జల్సాగా యుండాలనేది జీవిత ఉద్దేశ్యం కాదు, కావలసినప్పుడు మనం కష్టపడి పనిచేయకపోతే, మనకిష్టము లేనప్పుడు కష్టపడి పనిచేయాల్సి వస్తాది, కష్టేఫలి !

5. సుఖ సంతోషాలను కోరుకొనడం అపరిపక్వతకు సూచనయని అతడు నేర్చుకొన్నాడు. నేను పిల్లవాని వలె యున్నప్పుడు పిల్లవాని వలె మాట్లాడితిని, పిల్ల వానివలె తలంచితిని, పిల్లవాని వలె యోచించితిని. ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని అని అపొ.పౌలు చెప్పాడు (1 కొరింధి 13:11). ఈ యౌవనస్థుడు పందుల పాకలో అనుభవించిన క్లిష్ట పరిస్థితులు సుఖ సంతోషాలు నేర్పని పాఠములెన్నో అతనికి నేర్పాయి.

6. తల్లిదండ్రులు ప్రేమించునంతగా ఈ లోకంలో ఎవరు ప్రేమించరు అని అతడు నేర్చుకొన్నాడు. చేతినిండా డబ్బున్నప్పుడు చేరిన అతని ఆప్తమిత్రులు, డబ్బంతా ఖర్చయి పోగానే మాయమైపోయారు.

7. దుర్భర స్థితిలో మానవులు ఏమైనా చేసేస్తారని అతడు తెలిసికొన్నాడు. అతడు ఆకలితో అలమటించుచు పందులు తినుపొట్టుతో సయితము కడుపు నింపుకొన గోరాడు. పాపపు జీవితం మానవులను మృగ మాత్రులుగా చేసి నీచకార్యములకు ప్రోత్సహించును.

8. దేవుని యొద్దకు తిరిగి చేరుకొనుటకు కృత నిశ్చయత వినయ విధేయత అవుసరమని అతడు నేర్చుకొన్నాడు. బలహీనుడై దృఢ సంకల్పములేని వాడు దేవుని యొద్దకు తిరిగి చేరుకొనుటకు సాహసించలేడు.

9. దేవుని సన్నిధానమునకు తిరిగి చేరుకొనునప్పుడు వేషధారులను లెక్కచేయరాదని అతడు నేర్చుకొన్నాడు. కృంగి కృషించి పోయిన ఈ చిన్న కుమారుడు తిరిగి రాగా అతని అన్న యేమీ సహాయపడలేదు. తండ్రి యొక్క ప్రేమ, తిరిగి రావాలనే అతని దృఢ సంకల్పము వలన తప్పిపోయిన కుమారుడు తన దీర్ఘ తిరుగు ప్రయాణం చేయగలిగాడు. యింటి నుండి, సమాధానము నుండి అతనిని యేదీ దూరము చేయకూడదని పందుల పాకలోనే అతడు నిశ్చయించుకొన్నాడు.

10. అతని తండ్రి నిజముగా ప్రేమించుచున్నాడని, సంతోషంతో అతనిని తిరిగి చేర్చుకొంటాడని అతనికి మరొక తరుణం యిస్తాడని అతడు నేర్చుకొన్నాడు. క్రీస్తుయొక్క సువార్తలోని వర్తమానం యిది. పందుల పాకలో మన జీవితాలను పాడుచేసు కోడానికి



నీవు, నేను దేవునికి ప్రశస్తమైన వారము. మనలను దేవుని యొద్దకు, పరలోకానికి చేర్చడానికి మారు మనస్సు విధేయత అనే ద్వారాలు ఎప్పుడు తెరువబడేయున్నాయి.

రెండువేల సంవత్సరముల తరువాత కూడ ఆ యౌవనస్థుని ధైర్యము నిశ్చయతలను బట్టి పాపములో అణగారిపోవుచున్న అనేక ఆత్మలు దేవుని యొద్దకు తిరిగి వచ్చి ఆయన ప్రేమలో ప్రవేశించుచున్నారు. క్లిష్ట పరిస్థితులలో కూడ మనం అనేక పాఠములు నేర్చుకొనవచ్చు. తప్పిపోయిన కుమారునివలె మనం తగ్గించుకోవాలి.

– ఆవెన్ కాస్ గ్రోవ్

# దుర్మార్గతకు నేర్పించబడిన వాడు
## (Programmed to do Evil).

- *Maxie Boren*

"దుర్మార్గముగా ప్రవర్తించుటకు అతని తల్లి అతనికి నేర్పించుచు వచ్చెను గనుక అతడును ఆహాబు సంతతి వారి మార్గములందు నడిచెను. ఆహాబు సంతతి వారివలెనే అహజ్యా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను. అతని తండ్రి మరణమైన తరువాత వారు అతనికి ఆలోచనకర్తలై అతని నాశనమునకు కారకులైరి" (2 దినవృ 22:3-4).

యెహోరాము కుమారుడైన అహజ్యా యూదా రాజులలో 6వ వాడు. అతడు ఏలిన స్వల్పకాలములో అతడు "యెహోవా దృష్టికి చెడునడత నడిచెనని" బైబిలు చెప్పుచున్నది. విచారం యేమంటే అతడు దుర్మార్గముగా ప్రవర్తించుటకు అతని తల్లియే అతనికి నేర్పించెను. అతని తల్లి దుర్మార్గతను నేర్పినందు వలన అతడు యెహోవా దృష్టికి చెడునడత నడిచెను.

అయితే అహజ్యా యొక్క తల్లి యెవరు? ఆమె ఆహాబు రాజు కుమార్తెయగు అతల్యా. ఆహాబు ఇశ్రాయేలు రాజ్యపు 7వ రాజు, అతని భార్య దుర్మార్గురాలైన యెజెబెలు, ఆహాబు ఒమ్రి కుమారుడు. ఒమ్రి కూడ బహు దుర్మార్గుడైన రాజు. గనుక అతల్యా ఒమ్రి యొక్క మనుమరాలు (1రాజులు 1-:16-33 చదువుము). అంత దుర్మార్గ వంశములో



నుండి వచ్చినందున అహజ్యా తన తల్లి యొక్క శిక్షణ వలన దుర్మార్గుడుగా తయారగుట ఆశ్చర్యము కాదు (2 దినవృ 24:7).

అతల్యాకును బైబిలులో కనబడు ఘనులైన తల్లులకును ఎంత వ్యత్యాసమున్నదో! మోషే తల్లియైన యాకెబెదు (నిర్గమ 2:1-10; 6:20). సమూయేలు తల్లియైన హన్నా (1 సమూయేలు 1), బాప్తిస్మమిచ్చు యోహాను తల్లియైన ఎలీసబెతు, యేసు తల్లియైన మరియ (లూకా 1:5-80, 2:4-40), తిమోతి అవ్వయైన లోయి, తల్లియైన యునీకే (2 తిమో 1:5) అనువారికి అతల్యాకు ఎంత వ్యత్యాసమున్నదో! తన బిడ్డలపై తల్లియొక్క ప్రభావము ఎంత గొప్పదో చెప్పలేము!

- మేక్సీ బోరెన్

# సౌలు రాజు
# (King Saul)

- Roy Beasley



సౌలు ఇశ్రాయేలీయుల మొదటి రాజు. అతడు నలుబది సంవత్సరములు పాలించాడు. ఇశ్రాయేలీయులందరిలో పొడవాటి వాడతడు. మొదట్లో అతడు దేవుని చిత్తానికి లోబడుచు వినయము గలవాడు. అతడా స్థానములో యుండు టకు ముందు సందేహించాడు. అత నిని రాజుగా అభిషేకించు సమయం వచ్చు సరికి అతడు ఎక్కడో సామా

నులలో దాగుకొన్నాడు. గాని తదుపరి అతడు తన పనిని స్వీకరించాడు. మొదట్లో సమస్య తలెత్తగా అతనిని ఒక పొలము లో కను గొన్నారు.

గాని తదుపరి సౌలు మారిపోయాడు. కొంతకాలానికి ఈ లోక రీత్యా మంచి రాజుగానే తయారయ్యాడు. పనిచేస్తు అతడు శిక్షణ పొందాడు. రాజుగా యుండడం ఆనందింప మొదలు పెట్టాడు. దేవుడతని పక్షమున నుండి, అతనిని ఆశీర్వదించారు. అతడు సంపన్నుడయ్యాడు. వ్యవసాయం కంటే అది అతనికి బాగున్నది. అతడు సైనిక వ్యూహాలలో నిపుణుడయ్యాడు. కొన్నిప్రాముఖ్య యుద్ధాలను జయించాడు. జాతీయ హీరో అయ్యాడు. ప్రఖ్యాతి గాంచాడు. ప్రతి యింటి వారు అతని పేరును ఎరిగివారే. ప్రజలందరు అతనిని కొనియాడారు. చివరకు సౌలు గర్వాంధుడును, అహంకారుడును అయ్యాడు.

ఒక సందర్భములో సౌలు పోయి అమాలేకీయుల నందరినీ శాశనము గావించాలని దేవుడుతనికి చెప్పారు. వారందరినీ అతడు హతముచేసేయాలి. వారి గొర్రెలను, బర్రెలను కూడ నాశనం చేయాలని దేవుడు చెప్పారు.

ఇశ్రాయేలీయులు అరణ్యములో యుండగా వారు ఇశ్రాయేలీయులకు చేసిన దాని నిమిత్తము దేవుడు అమాలేకీయుల నందరినీ నాశనము చేయాలనికోరారు. ఇశ్రాయేలీయుల అరణ్యయాత్రలో ఒక ప్రదేశము నుండి మరొక చోటికి పోవునప్పుడు అమాలేకీయులు వారిపై దండెత్తిరి. ఇశ్రాయేలీయులందరు దండుగా ప్రయాణము చేసేవారు. ముందుగా సైనికులుండేవారు. వారి వెనుక నిబంధన మందసమును ప్రత్యక్ష గుడారమును మోయుచున్న యాజకులుండేవారు. అందరికంటే వెనుక స్త్రీలు, పిల్లలు, వృద్ధులు ఉండేవారు.

అమాలేకీయులు మాటువేసి దాగుకొని ఇశ్రాయేలీయులపై పడేవారు. సైనికులు, యాజకులు దాటిపోయిన తరువాత వెనుక నున్న స్త్రీలను, పిల్లలను వృద్ధులను దండెత్తేవారు. సైనికులు వారి యొద్దకు వచ్చేలోగా వీలైనంత ఎక్కువ మందిని చంపేవారు. సైనికులను చూచి వారు పారిపోయేవారు. అప్పుడే మోషేవారిని తరిమి చంపాలనుకొన్నాడు గాని దేవుడు వద్దన్నారు. వారికి తరువాత శిక్ష విధింపబడ్తాది. అందువలననే దేవుడు అమాలేకీయులను బొత్తిగా నాశనము చేయుమని సౌలుకు చెప్పారు.


సౌలు అమాలేకీయుల మీదికి తన సైన్యమును పంపాడు. అతడు అందరీని హతమార్చాడు. గాని వారి రాజైన అగగును సజీవముగా పట్టుకొన్నాడు. గొర్రెలలోను ఎడ్లలలోను క్రొవ్విన వాటిని కొన్నింటిని మినహా పనికిరాని పశువులన్నిటిని అతడు నిర్మూలము చేసాడు.

అగగు అనునది ఫరోవలె ఒక బిరుదు.

అతడు అమాలేకీయుల రాజు, యుద్ధములో విజయము సాధించిన రాజు తానుకొల్ల గొట్టిని సొమ్మును ప్రదర్శించుట ఒక ఆనవాయితీ, మరియు తాను పట్టకొన్న శత్రు రాజును, నాయకులను కూడ ప్రదర్శించేవారు. శత్రువును హీనపరచాడానికే అంతా అట్లు చేసేవారు. ఆ రాజును దిగంబరునిగా చేసేవారు. అతని మెడకు ఒక గొలుసు తగిలించబడేది. కొన్నిసార్లు క్రూర జంతువు వలె అతనిని బోనులో బంధించేవారు. శపించేవారు ఉమ్మివేసేవారు.

అందుకొరకే సౌలు అతనిని సజీవంగా పట్టుకొని తెచ్చాడు. గాని అట్లుచేయుమని దేవుడు తనికి చెప్పలేదు. అమాలేకీయుల నందరినీ సమూలముగా నాశనం చేయాలని దేవుడు చెప్పారు. దానినతడు చేయలేదు.

ప్రవక్తయైన సమూయేలు రాజైన సౌలును కలిసికొనుటకు వెళ్లాడు. ప్రవక్త వచ్చి అతనిని అభినందిస్తాడని బహుశ సౌలు తలంచాడు. "నేను యెహోవా అజ్ఞను నెరవేర్చితినని" సౌలు సమూయేలుకు చెప్పాడు. ఈమాట వినగానే సౌలు ఒక నిమిషం అతని కంటిలోనికి చూచియుండవచ్చును. "అలాగైతే నాకు వినబడుచున్న గొర్రెల అరుపులు ఎడ్ల రంకెలు ఎక్కడివని?" సమూయేలు రాజును అడిగాడు. అందుకుసౌలు "అమాలేకీయుల యొద్ద నుండి ప్రజలు వీటిని తీసికొని వచ్చిరి", యెహోవాకు బలి అర్పించుటకు తెచ్చిరని చెప్పాడు. "అందుకు సమూయేలు తాను



సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను బలులును అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుట కంటే మాట వినుటయు శ్రేష్టము" అని చెప్పాడు (1 సమూయేలు 15:22).

ఇట్టి పాపము వలన సౌలు తన సింహాసనము కోల్పోయాడు. అటు తరువాత కొంత కాలానికి అతడు అతని కుమారుడు యుద్ధములో మరణించారు. దేవుని మాటలకు పాక్షిక విధేయత చూపి అతడు పొరబాటు చేసాడు. దేవుడాజ్ఞపించిన దానిలో కొంత మట్టుకే అతడు చేసాడు.

నేడు అనేకులు చేయుచున్న పొరబాటు కూడ అదే, పాక్షిక విధేయత. దేవుడైతే ఆయన చిత్తానికి సంపూర్ణంగా, పరిపూర్ణంగా మనం విధేయులము కావాలని కోరారు.

- రోయ్ లీస్లే

## దేవుని ప్రజలను మోసపుచ్చిన మనష్షే
## (Manasseh, the man who Seduced God's People)



యూదాను పాలించిన మంచిరాజు హిజ్కియా యొక్క కుమారుడు మనష్షే. తన తండ్రి నీతిక్రియలను చేయుటలో ఆసక్తికలిగి యుంటే మనష్షే "యెహోవా దృష్టికి చెడునడత నడిచెను" (2 దినవృ 33:2). "మనష్షే యూదావారిని యెరూషలేము కాపురస్థులను మోసపుచ్చిన వాడై ఇశ్రాయేలీయుల యెదుట ఉండకుండ యెహోవా నాశనము చేసిన అన్యజనుల కంటెను వారు మరింత అక్రమముగా ప్రవర్తించునట్లు చేయుటకు కారకుడాయెను" (2దిన 33:9).

ఒక జాతి నాయకుడుగా మనష్షే కనానీయులు చేసినట్లు ప్రతివిధమైన విగ్రహారాధనను జరిగించుటకు తన ప్రజలను ప్రోత్సహించెను. అన్యదేవతలకు యెహోవా మందిర స్థలమందు అతడు బలిపీఠములను కట్టెను (2 దిన 33:4). ఆ మందిరమందు తాను చేయించిన చెక్కుడు విగ్రహములను మనష్షే నిలిపెను. (33:7). అన్యదేవతలకు తన కుమారులను సహోబలి యిచ్చెను (33:6).

తెలివిగల వారిని బుద్ధిలేని పనులు చేయించుటకు నడిపించు నాయకుల యొక్క

శక్తిని గూర్చి మనం ఆశ్చర్య పడుదుము. కొందరు రాజీకయవేత్తలు దుర్మార్గులైనను, ప్రజలు వారిని వెంబడించునట్లు చేయుదురు. జర్మనీ దేశస్థులపై హిట్లరుకు అట్టి శక్తియుండెను. క్యూబాలో ఫిడేల్ కేస్ట్రోకు అట్టి శక్తి యుండెను. ఇట్టి వారనేకులు చరిత్రలో యున్నారు.

విద్యాలయాల్లో యున్న కొందరు ప్రొఫెసర్లు తమ విద్యార్థులలో విప్లవాత్మక అభిప్రాయములను రెకేత్తించే రీతిగ బోధిస్తారు. తుఫానులో చెలరేగు ఆకులవలె యౌవనులు ఇట్టి విప్లవాలలో తలదూర్చి పాడగుదురు. వినోద ప్రపంచము కూడ ప్రజలను మోసగించడంలో ముందంజ వేయుచున్నది. వేలకొలది యువకులు సినిమాలకు, వ్యసనాలకు లోనై తమ జీవితములను పాడుచేసికొనుచున్నారు.

కొందరు బోధకులు మోసకరమైన మాటలను, ఇచ్చకములను చెప్పుటలో ఆరితేరిన వారు. వారు సత్యమునకు చెవియి య్యక కల్పనా కథలను చెబుతారు, అబద్ధ సిద్ధాంతములను బోధించి, తమ అను చరులను నాశనమునకు నడుపు చున్నారు. క్రీస్తును గూర్చియు ఆయన సంఘ మును గూర్చియు సత్యమును బోధింపక తమ అనుచరులను మతశాఖల బంధకములలోనే యుంచుటకు వారిని మోసగించుచున్నారు. "కీడుమేలనియు మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ, చేదు తీపి అనియు తీపి చేదనియుఎంచుకొను వారికి శ్రమ, తమ దృష్టికి తాము జ్ఞానుల మనియు తమ ఎన్ని కలో తాము బుద్ధిమంతులనియు తలంచుకొనువారికి శ్రమ" (యెషయా 5:20-21).

– జాన్ వాడీ

"నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని;
మంచి కాపరి గొఱ్ఱెలకొరకు
తన ప్రాణము పెట్టును. ।
జీతగాడు గొఱ్ఱెల కాపరికాడు
గనుక గొఱ్ఱెలు తనవికానందున
తోడేలు వచ్చుట చూచి గొఱ్ఱెలను
విడిచి పెట్టి పారిపోవును;
తోడేలు ఆ గొఱ్ఱెలను పట్టి
చెదరగొట్టును. । జీతగాడు
జీతగాడే గనుక గొఱ్ఱెలను
గూర్చి లక్ష్యము చేయక పారిపోవును
నేను గొఱ్ఱెల మంచి కాపరిని ।
తండ్రి నన్ను ఏలాగు
ఎరుగునో అలాగే నేను
నా గొఱ్ఱెలను ఎరుగుదును,
నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును
మరియు గొఱ్ఱెలకొరకు
నా ప్రాణము పెట్టుచున్నాను. "

యోహాను **10:11-15**

# “రాజైన యెహోషాపాతు యొక్క ప్రఖ్యాతి, పతనము
## (The Rise and Fall of King Jehoshaphat)

*- Kabita Gootam*

సౌలు, దావీదు, సొలొమోనులు సమైక్య ఇశ్రాయేలు రాజ్యమును ఒక్కొక్కరు నలువది సంవత్సరములు మట్టుకు పాలించిరి. సొలొమోను తరువాత అది ఉత్తర రాజ్యముగను, దక్షిణ రాజ్యముగను విభజింపబడెను. ఉత్తరాన్న ఉన్న ఇశ్రాయేలు రాజ్యములో పది గోత్రములుండగా, దక్షిణాన్న యూదా రాజ్యములో దావీదు వంశస్థులగు రెండు గోత్రములుండిరి. ఇశ్రాయేలు దేశమును పాలించిన రాజులందరు దేవుని దృష్టిలో దుర్మార్గులైరి. వారు విగ్రహముల నారాధించుచు విగ్రహారాధనను ప్రోత్సహించిరి. యూదయను పాలించిన వారిలో కొంతమంది మంచి వారుండిరి. వారిలో యెహోషాపాతు ఒకడు.

“యెహోషాపాతు యూదయను 25 సంవత్సరముల మట్టుకు జ్ఞానము గలవాడై పాలించెను. అతడనేక సంస్కరణలను ప్రవేశ పెట్టెను. అతడు లేవీయులను, యాజకులను, ఉపదేశకులను దేవుని ధర్మ శాస్త్రమునుప దేశించుటకు ఆయా పట్టణములకు పంపు చుండెను. తద్వారా ప్రజలను దేవునివైపు మళ్లించుటకు ప్రయత్నించెను. “యెహోషాపాతు యెరూషలేములో నివాసము చేయుచు బేయేర్షెబా నుండి ఎఫ్రాయిూము మన్యము వరకు జనుల మధ్యను సంచరించుచు, వారి పితురుల దేవుడైన యెహోవావైపు వారిని మళ్లించెను. మరియు అతడు ఆయా పట్టణములలో న్యాయాధిపతులను నిర్ణయించెను” (2 దినవృ 19:4,5). అతడు తన పితరుల మార్గములో నడిచెను గనుక దేవుడతనికి తోడైయుండెను. దావీదు వలె అతడును బయలు దేవతను గాక యెహోవా దేవుని నారాధించెను. అతడు తన పితరుల మార్గములో నడుచుచు, ఇశ్రాయేలు వలె గాక దేవుని ఆజ్ఞలను పాటించెను. అతడు తన రాజ్యమును స్థిరపరచెను. యూదావారందరు అతనికి బహుమానము లిచ్చిరి. ఫిలిష్తీయులలో కొందరును, అరబీయులును అతనికి పన్నును, కానుకలను ఇచ్చుచు వచ్చిరి. అందువలన అతనికి ఐశ్వర్యమును, ఘనతయు అధికముగా కలిగెను. దేవుని మార్గములో నడుచుటకు అతని హృదయము సంతోషించెను. అతడు ఉన్నత స్థలములను దేవతా స్థంభములను యూదాలో నుండి తీసివేసెను (2 దినవృ17:3-6).

### రాజు యొక్క ప్రఖ్యాతి

2 దినవృత్తాంతములు 18వ అధ్యాయ

ములో అతడు ఇశ్రాయేలు రాజైన ఆహాబుతో కలిసి రామోత్గిలాదు మీదికి యుద్ధమునకు వెళ్లవచ్చునో లేదో యని దేవుని విచారించి నట్లు మనము కనుగొనగలము. అయితే దేవుని ప్రవక్తయగు మీకాయా యొక్క సలహాకు వేరుగా వారు యుద్ధమునకు పోయిరి. ఆ యుద్ధములో ఇశ్రాయేలు రాజగు ఆహాబు చనిపోయెను.

యెహోషాపాతు అంతకంతకు గొప్పవాడై యూదా దేశము నందు కోటలను, సామాగ్రిని నిలువచేయు పట్టణములను కట్టించెను. అతని క్రింద పరాక్రమశాలులైన సైన్యముం డెను. (2దినవృ 17:12-19).

మోయాబీయులును, అమ్మోనీయులును, మెయోనీయులలో కొందరును దండెత్తి యెహోషాపాతు మీదికి రాగా అతడు భయపడి యెహోవా యొద్ద విచారించుటకు మనస్సు నిలుపుకొనెను. యూదా అంతట ఉపవాస దినము ఆచరింపవలెనని ప్రకటింపగా ప్రజలందరు యెరూషలేములో దేవుని సహాయము నభ్యర్థించుటకు గాను కూడుకొనిరి. ఆసాపు సంతతివాడును లేవీయుడునగు యహజీయేలు మీదికి దేవుని ఆత్మరాగా, అతని ద్వారా ప్రభువు వారికి విజయాన్ని వాగ్దానం చేసెను.

అంతటవారు ఉదయముననే లేచి తెకోవ అరణ్యమునకు పోయిరి. యెహోషాపాతు జనులను హెచ్చరిక చేసి యెహోవాను స్తుతించుటకు గాయకులను ఏర్పరచి, వారు పరిశుద్ధాలంకారములు ధరించి సైన్యము ముందర నడుచుచు, యెహోవా కృప నిరంతర ముండును. ఆయనను స్తుతించుడి అని స్తోత్రము చేయుటకు వారిని నియమిం చెను. వారు పాడుటకును స్తుతించుటకును మొదలు పెట్టగా యెహోవా యూదా వారి మీదికి వచ్చిన అమ్మోనీయుల మీదను మోయాబీయుల మీదను శేయీరు మన్యవా సుల మీదను మాటుగాండ్రను పెట్టెను గనుక వారు హతులైరి. దేవునికి స్తుతి గానము చేయుచు వారు యుద్ధము జయించిరి. సరిగదా శత్రుశవముల యొద్ద విస్తారమైన ధనమును, ప్రశస్తమైన నగలును వారికి కన బడెను. వారు కొంచుపోలేనంత విస్తారమైన ధనము వారి వశమాయెను. కొల్ల సొమ్ము విస్తారమైనందున దానిని కూర్చుటకు మూడు దినములు పట్టెను. ఇశ్రాయేలీయుల శత్రువు లతో యెహోవా యుద్ధము చేసెనని దేశముల రాజ్య నివాసులు వినగా దేవుని భయము వారందరి మీదికి వచ్చెను. ఈ ప్రకారము అతని దేవుడు చుట్టు వున్న వారిని జయించి అతనికి నెమ్మది ననుగ్రహింపగా యెహోషా పాతు రాజ్యము నిమ్మళముగా నుండెను. దేవునితో అతడు సహవాసము కలిగి యున్నం తవరకు దేవుడ తనికి తోడైయుండెను.

## రాజు యొక్క పతనము

యెహోషాపాతు ఇశ్రాయేలు రాజైన ఆహా

బుతో వియ్యమందినందున దేవుని ఉగ్రతను తనమీదికి తెచ్చుకొనెను. ఆహాబుతో కలసి అతడు రామోత్గిలాదు మీదికి యుద్ధమునకు పోయెను. ఆ యుద్ధములో ఆహాబు చనిపోగా, దీర్ఘ దర్శియగు యెహూ నీవు భక్తిహీనులకు సహాయము చేసి యెహోవా శత్రువులకు స్నేహితుడవైతివి గదా? అందువలన యెహోవా సన్నిధినుండి కోపము నీ మీదికి వచ్చునని చెప్పెను (2 దినవృ19:2). యెహోషాపాతు తన పాలన చివరిభాగములో మిక్కిలి దుర్మార్గముగా ప్రవర్తించిన అహజ్యాతో స్నేహము చేసెను. అప్పుడు మారేషా వాడునుదోదావాహూ కుమారుడునగు ఎలీయెజరు–నీవు అహజ్యాతో స్నేహము చేసికొంటివి గనుక యెహోవా నీ పనులను భంగము చేయునని యెహోషా పాతు మీద ప్రవచనమొకటి చెప్పెను (2 దినవృ 20:35–37).

యెహోషాపాతు దేవునితో నడిచినంత కాలము ఆశీర్వదించబడెను, ధనికుడయ్యెను. అయితే దుర్మార్గులైన రాజులగు ఆహాబు, అహజ్యాలతో అతడు ఏకీభవించినప్పుడు ఆయన దృష్టికి కీడుచేసిన వాడాయెను.

అవిధేయతను బట్టి సౌలు రాజు శిక్షించబడెను. వ్యభిచార కారణము వలన దావీదు శిక్షననుభవించెను. సొలొమోను అన్యస్త్రీలను వివాహమాడినందున ఇశ్రాయేలు దేశము రెండు ముక్కలాయెను. ఇశ్రాయేలు దేశపు దుర్మార్గ రాజులతో సహవాసము చేసినందున యెహోషాపాతు శిక్షింపబడెను.

“మీరు అవిశ్వాసులతో విజోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసికి విశ్వాసితో పాలెక్కడిది?” యని అపో.పౌలు చెప్పుచున్నాడు (2కొరింధీ 6:14–16). హానోకు దేవునితో నడిచెను గనుక దేవుడతని కొనిపోయెను. విగ్రహారాధికులతో సాంగత్యము చేయకుండు నిమిత్తము అబ్రాహామును దేవుడు పిలిచెను. అతడు దేవునికి లోబడి ఈలోక జనాంగముల న్నిటికి దీవెనకు కారకుడాయెను. పోతిఫరు భార్యతో సహవసించనందున యోసేపు దీవించబడెను, ఐశ్వర్యవంతుడాయెను. మోషే, అల్పకాలము పాపభోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ఫరో కుమార్తె యొక్క కుమారుడనని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు” (హెబ్రీ 11:24–25). యెహోషువాయు, అతని కుటుంబమును విగ్రహములను గాక సజీవుడైన దేవుని సేవించుటకు ఎంచుకొనెను.

## దుష్ట సాంగత్య ఫలితము


దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపునని వారందరు ఎరుగుదురు (1 కొరింధీ 15:33). దుష్టుల నుండి మనం దూరముగా యుండాలని ప్రభువు మనకు తరచు హెచ్చరిక చేయుచున్నారు. ఏలయనగా పులిసినపిండి కొంచెమైనను ముద్ద అంతయు పులిచేయును (గలతీ 5:9).

– *కవితా గూటం*

# మరియ భర్తయైన యోసేపు

## ( Joseph, Husband of Mary)

*- Royce Frederick*



తన భర్తయైన యోసేపు కంటె మరియను గూర్చి బైబిలు మనకు ఎక్కువ చెప్పుచున్నది. అయినను యోసేపును గూర్చి కొన్ని ఆసక్తి కరమైన వాస్తవములు మనకీయబడినవి.

దేవుడేర్పరచుకొనిన పురుషుడు యోసేపు. మరియ యోసేపుకు ప్రధానము మాత్రమే చేయబడెను. గాని ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించెనని అతనికి తెలియజేయ బడింది. (లూకా 1:27-35). అందువలన యేసుకు భూ సంబంధమైన తల్లిగా ఉండుటకు దేవుడు మరియను మాత్రమే ఏర్పాటు చేసికొనలేదు. గాని యేసు పుట్టబోవు గృహ యాజమానిని కూడా ఆయన ఎంపిక చేసెను.

యోసేపు కలత జెందిన పురుషుడు. మరియ గర్భము ధరించెనని అతడు వినగానే బహుగా కలత జెందియుండును. (మత్తయి 1:18). ఆమె దాల్చిన గర్భముకు తాను బాధ్యుడు కాడని అతడెరుగును. గనుక ఆమె అతని యెడల నమ్మకముగా యుండలేదని తలంచాడు.

యోసేపు నీతిమంతుడు. "యోసేపు నీతిమంతుడై యుండి ఆమెను అవమాన పరచనొల్లక రహస్యముగా విడనాడ ఉద్దేశించెను" (మత్త 1:19). దీనిని బట్టి నైతిక పవిత్రత ముఖ్యమని అంతడెంచినట్లుగు పడుచున్నది. అతడు తన్నుతాను పవిత్రునిగా యుంచుకొనెను, అదే విధమైన పవిత్రతను తనకు కాబోయే భార్యనుండి కోరుకొనెను.

యోసేపు కనికరము గలవాడు. మరియతో తన వివాహమును కొనసాగింప కూడదని నిశ్చయించుకొనినను, ఆమెను గాయపరచి అవమానపరచాలని అతడును కొనలేదు. బహిరంగముగా ఆమెను అవమాన పరచడం కంటే తన వివాహ ఒడంబడికను రహస్యముగా తెగత్రెంచుకోదలిచాడు (మత్త 1:19).

యోసేపు విధేయత గలవాడు. "అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడైన యోసేపూ, నీ భార్యయైన మరియను



చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది, ఆమె యొక కుమారుని కనును, తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును. గనుక ఆయనకు యేసు అనుపేరు పెట్టుదువనెను" (మత్త 1:20-21). యోసేపు ఈ యాజ్ఞకు, తదుపరి దేవుడిచ్చిన ఆజ్ఞలన్నిటికి విధేయత చూపెను.

యోసేపు ఎదుర్కొన్న సందిగ్ధావస్థను ఏ మనుష్యుడు ఎన్నడు ఎదుర్కొనడు. గాని జీవితంలో మనం అనేక సమస్యలను ఎదుర్కొనుచునే యున్నాము. అది మన నిర్ణయాన్ని, క్రియను కోరునట్టివి. యోసేపు వలె మన నిర్ణయాలు నీతిని, యదార్థతను, కనికరమును, దేవుని వాక్యము యెడల విధేయతను చూపునట్టివై యుండును గాక!

- రోయస్ ఫ్రెడరిక్

# బర్నబా, హెచ్చరిక పుత్రుడు
## (Barnabas, Son of Consolation)

*- Don W. Walker*

"కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపొస్తలులు హెచ్చరిక పుత్రుడు అను అర్థమిచ్చు బర్నబా అనుపేరు పెట్టియుండిరి" (అపొ.కా. 4:36). పెద్దగా చెప్పుకోలోని బైబిలు హీరోలలో బర్నబా ఒకడు. బర్నబా అనగా ఆదరణ పుత్రుడు, లేక హెచ్చరిక పుత్రుడని యర్థము. బర్నబా అవుసరములలో ఆదుకొనేవాడని మనం చెప్పుకోవచ్చును. బైబిలులో అతడు మనకు పరిచయం చేయబడి నప్పటినుండి ఈ విషయంలో అతడు నిజవేయని గ్రహించుకోగలము.

అపొ. కార్యములు నాలుగవ అధ్యాయం చివరిలో సంఘములో గొప్ప అవుసరత యున్నట్లు కనుగొనగలము. "భూములైనను, ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, అమ్మినవాటి వెలతెచ్చి అపొస్తలులు పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి. వారు ప్రతివానికి వాని వాని అక్కర కొలది పంచి పెట్టిరి గనకు వారిలో ఎవనికిని కొదువ లేక పోయెను.. బర్నబా కూడా భూమిగలవాడై యుండి దానిని అమ్మి దాని వెలతెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను" (అపొ.కా. 4: 34-37).

ఇక్కడ ప్రభువు సంఘములో ఆర్థికావుసరతలు గలవారు ఉండుట మనం చూస్తాము. అవుసరములలో ఆదుకొనే బర్నబావారి అవుసరాన్ని తీర్చుటకు యితరులతో కూడ తన భూమి అమ్మి దాని వెలను అపొస్తలుల కిచ్చెను. "పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము అని అపొ.కా. 20:35లో మన ప్రభువు చెప్పిన మాటల భావమును బర్నబా నిజంగా గ్రహించుకొన్నాడు.

బర్నబా యొక్క ఆదరించే గుణాన్ని మరొకసారి అపొ.కా. 9వ అధ్యాయములో మనము చూడగలము. తార్సువాడైన సౌలు క్రైస్తవుడుగా మారిన గొప్ప సందర్భము అందులో వ్రాయబడింది. సౌలు మార్పు నొందిన తరువాత యేసేక్రీస్తని రుజువుపరచుచు యూదులను కలపరపెట్టెను (అపొ.కా. 9:20-22). అందువలన వారాతనిని చంపజూచిరి. వారి కుట్ర నుండి సౌలు (పౌలు) తప్పించుకొని యెరూషలేములో శిష్యులతో కలిసికొనుటకు అసక్తి కలిగి యుండెను గాని అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి. "అయితే బర్నబా అతనిని దగ్గరకు తీసికొని అపొస్తలుల యొద్దకు తోడుకొని వచ్చి-అతడు త్రోవలో

ప్రభువును చూచెననియు ప్రభువు అతనితో మాటలాడెననియు, అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా బోధించెననియు వారికి వివరముగా తెలియపరచెను" (అపొకా. 9:27). తరువరి సౌలు పౌలుగా పిలువబడెను. అతడు దేవుని గొప్పసేవకుడును క్రొత్త నిబంధనలో సగము మట్టుకు వ్రాసినవాడును ఆయెను. అయినను అతని జీవితములోని అవుసరమును గుర్తించి బర్నబా దానిని తీర్చెను.

అపొ.కార్యములు 11వ అధ్యాయము వరకు చదువుకొని వచ్చుసరికి, స్తెఫను మరణించిన తరువాత సంఘమునకు హింసలు చెలరేగుటయు శిష్యులు చెదరిపోవుటయు చూడగలము. "స్తెఫను విషయములలో చెదరిపోయినవారు యూదు లకు తప్ప మరెవరికిని వాక్యము బోధింపక ఫేనీకే, కుప్ర, అంతియొకయు ప్రదేశము వరకు సంచరించిరి" (అపొ.కా 11:19). ఈ గొప్ప సువార్త ప్రకటన వలన అనేకులు నమ్మి ప్రభువు తట్టు తిరిగిరి (20వ). "వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో నున్న సంఘపు వారు విని బర్నబాను అంతియొకయ వరకు పంపిరి. అతడు వచ్చి దేవుని కృపను చూచి, సంతోషించి ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను" (అపొ.కా. 11:22-23).

ఇక్కడ క్రొత్తగా మార్పు జెందిన వారిని బలపరచుటకు హెచ్చరించుటకు అవుసరము రాగా, బర్నబా పంపబడినట్లును, వెళ్లుటకు అతడు ఇష్టపబడినట్లును చూడగలము. బర్నబాలాంటి హెచ్చరిక పుత్రులను గూర్చి దేవునికి స్తుతులు.

బర్నబా పౌలుతో కలిసి సువార్తను బలముగా ప్రకటించాడు, సత్యాన్ని చాటాడు (అపొ.కా. 14). పౌలు మార్కులో నమ్మకము కోల్పోయినప్పుడు బర్నబా అతనిని చేర్చుకొన్నాడు. (అపొ.కా. 15:39). మొదటి శతాబ్ధపు సంఘములో ఎప్పుడు ఎక్కడ అవసరత యేర్పడినా, దాన్ని తీర్చుటకు బర్నబా ముందున్నాడు. అతని తరువాత వచ్చిన తరములకు అతడెంత బలమైన మాదిరి చూపాడో! మనందరం బర్నబా వలె ఆదరించి, హెచ్చరించువారముగా యుందుము గాక!

– డాన్ వాకర్



# మీరు బోధకులై యుండవలసిన వారు

## (You ought to be Teachers)

*- Wayne Barrier*



యేసు గొప్పబోధకుడని వర్ణించబడెను. బోధకుల వలన నేడు సువార్త వ్యాప్తి జెందుచున్నది. సంఘములో మంచి బోధకులు అవసరము. బోధకుల వలన మంచి నాయకులు తయారవుతారు. క్రీస్తు సంఘానికి మంచి ఉపదేశకులు అవసరం. కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసిన వారై యుండగా, దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెను. మీరు పాలు త్రాగవలసిన వారేగాని బలమైన ఆహారము తినగలవారు కాదు" (హెబ్రీ 5:12).

మొదటి శతాబ్ధములోవలెనే నేడు కూడ అనేకులు బోధకులు, ఉపదేశకులుగా ఉండ వలసివారు అట్లు కాకుండా యున్నారు. వారు ఇతరులకు బోధింపవలసిన వారై యుండగా వారికే అనుభవజ్ఞులైన వారు బోధింపవలసి వచ్చుచున్నది. మొదటి మూలపాఠములను వారికి పదే పదే బోధింప వలసి వచ్చుచున్నది. కొందరైతే అట్టి తరుణాన్ని పొందలేక తమ నిత్య గమ్యంలోనికి పోవుచున్నారు.

"మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్యవిషయంలో అనుభవము లేనివాడై యున్నాడు. వయస్సు వచ్చినవారు అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములను కలిగి యున్నారు. గనుక బలమైన ఆహారము వారికే తగును" (హెబ్రీ 5:13-14). ప్రతి వ్యక్తి ఆత్మీయముగా పెరిగి అభివృద్ధి జెందునట్లు దేవుని వాక్యమును పఠించుట అతని బాధ్యతయై యున్నది.

జ్ఞానయుక్తమైన బోధకునిగా పెరగక పోవుట వలన ఆత్మీయ మరణము సంభవించును. ఏలయనగా "ఒకసారి వెలిగింపబడి పరలోక సంబంధమైన వరమును రుచిచూచి పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయిన వారు, తమ విషయంలో దేవుని కుమారుని మరల సిలువ వేయుచు బాహాటముగా ఆయనను అవమానపరచు చున్నారు" (హెబ్రీ 6:4-6).

మనము రక్షింపబడి యితరులను రక్షించాలని దేవుడు కోరుచున్నారు. అయితే మనం మన బాధ్యత నిర్వర్తించాలని ఆయన కోరుచున్నారు. "మీరు మందులు కాక విశ్వాసము చేతను ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొనిన వారిని పోలినడుచుకొనునట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిది వరకు కనుపరచిన ఆసక్తిని తుదమట్టుకు కనుపరచవలెనని ఆపేక్షించుచున్నాము" (హెబ్రీ 6:11-12).

నీవు బోధకుడవా? ఉపదేశకుడవా? నీవు యితరులకు బోధింపవలసిన వాడవై యుండగా ఇంకొకరు నీకు బోధింపవలసి వచ్చెనా? ఎంతకాలము నుండి నీవు క్రైస్తవుడవై యున్నావు? ఆత్మీయాభివృద్ధి కొరకు దేవుని వాక్యాన్ని నీవు ఎంత మట్టుకు పఠించు చున్నావు? ఆలోచించుకొనుము!

– వెయిన్ బేరియర్

**WHO WILL GO?**

*There is someone out*
*there waiting*
*Who has never heard of Christ.*
*There is someone out there*
*dying*
*Who must face eternal loss.*
*Can I sit in easy comfort*
*And ignore the plaintive cry?*
*Can I live for self and safety*
*When the world's about to die?*
*Can I spurn the blood of*
*Calvary*
*And seek the easy way,*
*When He died for me*
*and saved me*
*Changing all my night today?*
*No ! I have got to face the task*
*of the work yet to be done.*
*Yes ! I have got to take my cross*
*Until the victory is won.*
*So hold on, Oh child of sorrow*
*for the Word is drawing night !*
*You shall hear the gospel story*
*And no longer shall you die !*

**- Anonymous**

# మూడు చెట్టుల ఉపమానము
## (Parable of Three Trees)



అడవిలో యున్న మూడుచెట్లు తమ కలలను ఒకదానితో నొకటి పంచుకొన్నాయి. "ఒక దినమందు నేను పెద్ద ఆభరణముల పెట్టెగా తయారవ్వాలను కొనుచున్నాను. అప్పుడు ప్రశస్తమైన బంగారము, వెండి, వెలగల వజ్రములు, వైడూర్యములు నాలో దాచిపెట్టబడి యుండును. నాపై అందమైన చిత్రములు చెక్కబడియుంటే అందరూ నా అందాన్ని చూచి ముగ్ధులవుతారు" అని మొదటి చెట్టు అన్నది.

రెండవ చెట్టు ఇట్లన్నది : "నేనొక భారీ నౌకగా తయారవ్వాలను కొనుచున్నాను, రాజులను రాణీలను సముద్రముల మీద, నదుల మీద నేను కొనిపోవుదును. నేను ప్రపంచ నలుమూలలా పయనింతును. నాకున్న బలాన్ని బట్టి ప్రతివారు నాలో భద్రత కలిగియుందురు".

మూడవ చెట్లు ఇట్లు చెప్పినది : 'ఈ అడవిలో నేను అన్నిటికంటే పొడవుగా, తిన్నగా పెరగాలను కొనుచున్నాను. కొండ శిఖరము పైనన్ను చూచిన వారందరు నేను ఆకాశము నంటుట వలన ప్రజలు పైకి చూచి పరలోకాన్ని గూర్చి ఆలోచిస్తారు. దానికి దగ్గరగా నేను ఎదిగినట్లు భావిస్తారు. కాలంలో యున్న చెట్లన్నిటికంటే నేనే గొప్పదానినవుతాను. ప్రజలు నన్ను ఎల్లప్పుడు జ్ఞాపకం జేసికొంటారు".

అవి ఆలాగ అనేక సంవత్సరములు కలలుకనిన తరువాత వాటిని నరుకుటకు ఒక వ్యాపారి వచ్చాడు. మొదటి చెట్టును అతడు నరుకుచు, "యిది చాల అందమైన వృక్షము. దీని కలపను ఒక వడ్రింగి వానికి అమ్మివేస్తానను" కొన్నాడు. ఆ చెట్టు చాల సంతోషించింది. ఏలయనగా వడ్లవాడు దానిని అందమైన ఆభరణముల పెట్టెగా తయారుచేస్తాడు.

రెండవ చెట్టును నరుకుతు ఆ వ్యాపారి, "యిది చాల దృఢమైన వృక్షము, దానిని ఓడల రేవు వారికి అమ్మివేస్తానను కొన్నాడు" అందు వలన ఆ చెట్టు సంతోషించింది. ఏలయనగా అది ఒక నౌకగా తయారు కాబోవుచున్నది.

అతడు మూడవ చెట్టు దగ్గరకు రాగా, ఆ చెట్టు చాల భయపడింది. అది నరికి వేయబడితే దాని కలలు ఎన్నడు నెరవేరవు! ఆ వ్యాపారి దానిని నరుకుచుండగా మూడవ చెట్టు చాలా ఏడ్చింది. అలాగుండగా...

మొదటి చెట్టు వద్ద వాని దుకాణమునకు రాగా అతడు పశువులు మేత మేయు తొట్టిగా దానిని తయారుచేసాడు! గాని అది కలలు కని ప్రార్థించినది అందుకొరకు కాదు.

రెండవ చెట్టు ఒక పల్లె వాని నావగా తయారు చేయబడింది. గొప్ప నౌకగా తయారై, రాజులను, రాణీలను తనపై తీసుకు వెళ్లుదుననే కలలు కన్నీరైపోయాయి.

మూడవ చెట్టు ముక్కలుగా కోయబడి, చీకటి కొట్టులో పడవేయబడింది.

సంవత్సరాలు దొర్లిపోయాయి. ఆ చెట్లు తమ కలలు మరచిపోయాయి. గాని ఒక దినమందు ఒక పురుషుడు ఒక స్త్రీ ఓ పశువుల పాకలోకి వచ్చారు. ఆమె ఒక శిశును కని ఆ శిశువును పొత్తిగుడ్డలతో చుట్టి ఆ పశువుల మేత మేయు తొట్టిలో పరుండ బెట్టినది. ఆ మనుష్యుడైతే తానే ఒక వడ్లవాడు గనుక ఆ శిశువుకు చక్కటి ఊయల చేసి యుంటే బావుండుననుకొన్నాడు. గాని ప్రస్తుతానికి ఆ పశుల తొట్టెచాలనుకొన్నాడు. ఈ విశ్వమంతటికి పైగా యున్న ప్రశస్తమైన వ్యక్తిని తాను మోయుదునని ఆ మొదటి చెట్టు ఎన్నడు తలంచనే లేదు!

మరికొన్ని సంవత్సరాల తరువాత కొందరు పల్లెవాని నావలో ఎక్కారు. అందులో ఒకాయన అలసినావలో నిద్రపోయాడు. సముద్రము మీద ప్రయాణం చేయుచుండగా గొప్ప తుఫాను చెలరేగింది. తనపై ప్రయాణం చేయుచున్నవారిని కాపాడ గలిగినంత ధృఢ మైన దాననుకానని ఆ రెండో చెట్టు తలంచింది. ప్రయాణికులు నిద్రపోవుచున్న ఆయనను లేపారు. ఆయన లేచి "నిశ్శబ్ధము గా యుండు మని" అరిచాడు. వెంటనే తుఫాను నిమ్మళమ య్యింది! నేను రారాజును తీసికొని వెళ్తున్నాని ఆ రెండవ చెట్టు అప్పుడు తెలికొన్నది!

మూడవ చెట్టు దగ్గరకు చివరగా కొందరు వచ్చారు. వారు దానిని ఒక మనుష్యుని వీపు పైకి ఎక్కించి అతనిచే మోయించారు. ప్రజలు దానిని చూచి వెక్కిరించారు. అరిచారు. చివరిగా వారా మనుష్యుని పట్టుకొని ఆ చెట్టుకు అతనిని మేకులతో దిగగొట్టి, కొండ శిఖరముపై త్రవ్విన గోతిలో దానిని నిలబెట్టారు. అతడు దానిపై చనిపోయాడు. నాటినుండి ఆదివారం రాగానే ప్రజలు దానిని జ్ఞాపకం చేసికొంటారు. ఏలయనగా యేసు దానిపై సిలువ వేయబడ్డారు! "మీరు మ్రానున వ్రేలాడ వేసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను. ఇశ్రాయేలునకు మారుమనస్సును పాప క్షమాపణను దయ చేయుటకై దేవుడాయనను అధిపతినిగాను రక్షకుని గాను తన దక్షిణబలము చేత హెచ్చించియున్నాడు" (అపో.కా. 5:30-31).

# యెషయా యొక్క పిలుపు
## (The Call of Isaiah)

*- Kevin L. Moore*



**పరిచయము :**

పాత నిబంధన ప్రవక్తలలో యెషయా గొప్పవాడు.

'యెహోవా రక్షణ' యని అతని పేరు యొక్క భావము

క్రీ॥పూ॥ 740లో ప్రవక్తగా నుండుటకు అతడు పిలువబడెను.

అతని పిలుపును మనం పఠించుచుండగా నేటి ప్రజలకు దానిలో యున్న పాఠము లేమిటో తెలిసికొందము.

## చర్చ:

ఎ) దేవుని యొక్క మహిమ (యెష6:1-5)

దేవుని యొక్క గొప్పతనము, ఘనత (1-3వ)

అయన అత్యున్నత సింహాసనముపై ఆసీనుడాయెను (1వ)

అయన పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు ! (3వ)

సర్వలోకము అయన మహిమతో నిండియున్నది.

బి. దేవుని సమక్షములో మానవుని స్థితి (4-5వ)

దేవుడు ఉన్నతుడు, మానవుడు ఘనహీనుడు (రోమా 9:20).

దేవుడు పరిశుద్ధుడు, మానవు పాపి (రోమా 3:10).

దేవుడు మహిమాన్వితుడు, మానవుడా మహిమకు లోపించినవాడు (రోమా 3:10).

## దేవుని యొక్క కృప:

మనం దేవుని సమక్షములో యుండుటకు అనర్హులము (కీర్తన 5:4-5; హబక్కూకు 1:13; యెష 59:2).

దేవుడు మరల మనకొక తరుణం యిచ్చారు (రోమా 5:8; హెబ్రీ 8:12; అపొ.కా. 2:38; 1 యోహా 1:7-9).

## దేవుని ఆకాంక్ష: (యెష 6:8-13).

దాని అవసరత ... 'నేనెవరిని పంపుదును?" (లూకా 10:2).

దాని జవాబు (8వ) "నేనున్నాను, నన్ను పంపుము" (రోమా 1:14-16).

దానిపని-వెళ్లి ప్రకటింపుము (మార్కు 16:15; మత్త 28:19-20).

దానికి అవాంతరము (9-10వ) - మందమతులై వినువారు, గ్రహింపరు, అంగీకరింపరు (లూకా 8:4-18; మత్త 7:13).

ఎంత కాలము మట్టుకు? (11,12వ) మత్త 28:20; 2 పేతురు 3:9, దాని నిరీక్షణ (13వ) పరిశుద్ధులుగా శేషించిన వారు (మత్త 7:14).

## ముగింపు:

యెషయా 6 నుండి మనము దిగువ సంగతులు నేర్చుకొన్నాము.

దేవుని మహిమ, మన యొక్క బలహీన స్థితి

దేవుని కృప, మన పాపములను క్షమించుటకాయన సిద్ధముగా యున్నారు.

దేవుని ఆకాంక్ష, ఆయన పిలుపుకు లోబడిన వారి యెడల అయనకున్న కాంక్ష.

యెషయా వలె విశ్వాసమునకు మనం విధేయులమవుతు జీవించుదుము గాక!

- కెవిన్ మూర్

# మరణమైన తరువాత - ఏమిటి ?

## (After Death - What then ?)

*- Perry Cotham*

మరణమును గూర్చియు దాని తరువాత జరుగబోయే దానిని గూర్చియు, ప్రజలు తెలిసికొన గోరుదురు. "సమాధియనంతరము జీవమున్నదా?లేక మరణముతో సమస్తమును అంతమగునా?" యని వారడుగుదురు. ఈ భూమిపై మరణము ఏలునంత కాలము "మనుష్యుడు మరణించిన యెడల అతడు మరల బ్రతుకునా?" యని మానవులు అడుగుచుందురు (యోబు 14:14).

## 1. మానవుడెవరు?

మరణానంతరము మానవుని గమ్యమును పరిశోధించునప్పుడు మానవుని యొక్క ఆరంభము, తత్వము అతని నిర్మాణములను కూడ పరిశోధించుట అత్యవసరము. మానవుడెవరు మరియు అతడెక్కడనుండి వచ్చెను?" నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?" (కీర్తన 8:4). దీనికి రేండే రెండు జవాబులున్నవి. 1. మానవుడు అనేక యుగముల తరబడి జరుగుచుయున్న పరిణామ కార్యక్రమము వలన పరిణమించిన ఒక జంతువు : లేదా 2. మానవుడు దేవునిచే సృజింపబడిన ఒక ఆత్మీయ వ్యక్తి. మానవుడు అల్ప జీవరాసుల నుండి పరిణమించిన వాడై కేవలము మర్త్యుడేయని కొందరు చెప్పునది నిజమే అయిన యెడల మరణించిన వారిని గూర్చిన ప్రశ్నలన్నిటికిని సులభముగా జవాబీయవచ్చును. మరణించిన వారిక లేకుండపోయిరి. వారు నిర్మూలింపబడిరి. మరియు చనిపోవువారందరు కూడ అట్లే నిర్మూలించబడుదురు.

మానవుని ఆరంభమును గూర్చియున్న పరిణామ సిద్ధాంతము ఎప్పుడు నిరూపించబడలేదు, నిరూపించబడనేరదు. మానవుని ఆరంభమును గూర్చియు, అతని తత్వమును గూర్చియు లేఖనములు దానికి వేరుగా బోధించుచున్నవి. మానవుడు దేవుని స్వరూపమందు యెహోవా వలన సృజింపబడెనని లేఖనములు ఖచ్చితముగా చెప్పుచున్నవి : "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను : దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను" (ఆదికాండము 1:27). ఆ కార్యము యొక్క సరియైన క్రమము ఇట్లు వర్ణించబడెను : "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది 2:7).

మానవుని సంపూర్ణతత్వమంతయు

శరీరము, జీవము, ఆత్మ అని అపో.పౌలు బోధించుచున్నాడు. "మీ ఆత్మయు, జీవమును, శరీరమును మనప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితము గాను సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక" (1థెస్స 5:23). మానవుడు బాహ్య పురుషుడు, అంతరంగ పురుషుడు అని చెప్పినప్పుడు పౌలు మానవుని మిశ్రమ తత్వమును మరల సూచించెను (2 కొరింధి 4:16). శరీరములో ఆత్మ నివసించును.

"దానియేలను నేను నా దేహములో మనో దుఃఖము గలవాడనైతివి" యని దానియేలు పలికెను (దాని 7:15). మనుష్యుని యొక్క యదార్ధమైన "నేను" అనునది శరీరములో నివసించు అదృశ్య ఆత్మ. మనుష్యుల అంతరంగములో జీవాత్మను సృజించువాడు యెహోవాయని జెకర్యా చెప్పెను (జెకర్యా 12:1) మరల, "అయినను నరులలో ఆత్మ ఒకటి యున్నది, సర్వశక్తుడగు దేవుని ఊపిరి వారికి వివేచన కలుగజేయును" (యోబు 4:49; 44:22). గనుక మానవుడు శరీరములో నివసించుచున్న ఒక ఆత్మ. ఆయాత్మయే అతని నిజ వ్యక్తిత్వము.

మానవుని ఆత్మ దేవుని యొక్క సంతానమై యున్నందున అది తండ్రివలె యుండి అమర్త్యమైనదని బైబిలు బోధించుచున్నది. దేవుడు ఆత్మయై యున్నాడు (యోహాను 4:24). మన శరీర సంబంధులైన తండ్రులకు వ్యత్యాసముగా దేవుడు మన ఆత్మలకు తండ్రి (హెబ్రీ 12:9). మనము దేవుని సంతానమై యున్నామని పౌలు ప్రకటించెను (అపో.కా. 17:29). దేవుడు ఆత్మయై యున్నాడు. మరియు మానవుని ఆత్మ దేవుని సంతానమై యున్నది. దేవుని నుండి కలిగిన ప్రత్యేక వ్యక్తి ఆత్మ గనుక అది మానవుని అమర్త్య భాగమై యున్నది. శరీరము ద్వారా మానవుడు ఈ భూమితో సంబంధము కలిగి యున్నను తన ఆత్మ ద్వారా అతడు దేవుని స్వరూపమందున్నాడు. ప్రతిజాతి నుండి ఆ జాతియే ఉద్భవించును. దేవుడు మానవుని ఆత్మను తన అమర్త్య ఆత్మను బట్టి సృజించెను గనుక మానవుని ఆత్మ అమర్త్యమైనది (1 తిమోతి 1:17). దేవుడు నిత్యుడు (కీర్త 90:1,2); ఆయన సమస్త జీవమునకు ఆధారభూతుడు (యోహాను 5:26; 1తిమో 6:16; లూకా 3:38). మరియు దేవునివలె మావుడు అమర్త్యుడు ఏలయనగా అతని ఆత్మదేవుని ఆత్మ స్వరూపమందు సృజింపబడెను.

మానవుని ఆత్మ గాలిని, ఊపిరిని సూచించక మానవునిలో వివేక విశిష్టమైన భాగమును, మరణమునొందని ఆత్మను సూచించుచున్నది. మానవునిలో దేవుని స్వరూపము మానవునికున్న దైవలక్షణములగు నైతికతత్వము, జ్ఞానములతో కలిగియున్నది (యాకోబు 3:9). మానవుని ఆత్మ మానవుని సంగతుల నెరిగియున్నట్టిది :"ఒక మనుష్యుని సంగతులు అతని లోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవరికి తెలియును?"

(1కొరింథీ 2:11; ఆది 6:5; యోబు 38:36; రోమా 10:1,10). పౌలు ఆత్మతో దేవుని సేవించెను. మనస్సుతోను సేవించెను (రోమా 1:9; 7:25, 22; ఎఫెసీ 4:23). మానవుని ఆత్మమంటిలో నుండి గాక నిత్య దేవుని నుండి కలిగెను. గనుక ఆత్మ నిత్యము ఉండునట్టి దియు, శరీరము క్షీణించిపోయినను అది జీవించునట్టిదియునననినమ్ముట సమంజసమే.

Thayer Greek-Engilish Lexicon ఆత్మను ఇట్లు నిర్వచించెను. "వివేక విశిష్టమైన ఆత్మ, మానవుడు దేవనివలన భావించునో, ఆలోచించునో, ఇచ్ఛయించునో, ఆశక్తి; "The Soul". "అది శరీరమునుండి వేరైనట్టిది. మరణము వలన క్షీణించనట్టిది".

అందువలన యెహోవాచే సృజింపబడిన మానవుడు మరణానంతరము కూడ జీవించు నట్టి అమర్త్య ఆత్మయై యున్నాడు. కంటికి కనబడు అతని భౌతిక కాయము విషయమైతే మానవుడు మర్త్యుడు; కాని మరణము లేని, దేవుని నుండి కలిగిన అంతరింగిక జ్ఞానము గల ఆత్మ విషయమైతే అతడు అమర్త్యుడు.

## ౨. మరణ మనగా యేమిటి ?

శరీరము నుండి ఆత్మ ఎడబాటగుట భౌతిక మరణమని బైబిలు బోధించుచున్నది; ఆ ఎడబాటులో మన్నయినది వెనుకటివలె మరల భూమికి చేరును; ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును (ప్రసంగి 12:7). శరీరము దాని ఆరంభమునకు మంటికి చేరుకొనును. నిజమైన మనుష్యుడగు ఆత్మ అయితే వాని ఆరంభమునకు, దేవుని యొద్దకు చేరుకొనును (ఆది 3:19). ప్రాణములేని శరీరము మృతము అని యాకోబు 2:26లో వ్రాయబడెను. శరీరము లేకుండ ఆత్మ (ప్రాణము) మృతమైనదని బైబిలు చెప్పుటలేదు గాని ఆత్మ లేకుండ శరీరము మృతమైనదని చెప్పుచున్నది. ఆత్మ మరణించదు. మరణమును థేయర్ (Thayer) ఇట్లు నిర్వచించెను : "శరీరము నుండి ఆత్మ (సహజముగా గాని లేక అసహజముగా గాని) వేరగుట ద్వారా భూమిపై జీవము అంత మగుట"(GK-Eng Lex. Page 282).

మరణమునందు ఆత్మ శరీరమును విడిచి పెట్టిపోవును; రాహేలు చనిపోయినప్పుడు ఆమె ప్రాణముపోయెను (ఆది 35:17). ఆ దుఃఖ గడియలో శరీరాత్మలు ఒండొరుల నుండి ఎడబాటు పొందెను. ఆత్మను విడిచి పెట్టుట మరణము అని వర్ణించబడియున్నది. ఉదాహరణకు : అబ్రాహాము ప్రాణము విడిచి మృతిపొందెను (ఆది 25:8). యేసు సిలువపై వ్రేలాడుచు, "తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను" (లూకా 23:46, ఆది 35:29; 45:33; అపొ.కా. 5:15:10; 7:59,60). మరణమునందు ఆత్మయొక్క ఎడబాటును ఒక పక్షి ఎగిరిపోవు చున్నట్లు బైబిలు పోల్చుచున్నది. "మేము

ఎగిరిపోవుదుము" (కీర్తన 90:10). ఈ ఎగిరిపోయే మేము శరీరములు కాదు గాని ఆత్మలు. గనుక ఈ లోకము నుండి ఆత్మ నిష్క్రమించుట మరణమని చెప్పబడెను. రోమాలో ఒక చెరసాలలోయుంటూ మరణము 'వెడలిపోవుట' యని పౌలు పలికెను : 'ఈ రెంటి మధ్యను ఇరుకునబడి యున్నాను. నేను వెడిలిపోయి క్రీస్తుతో కూడ యుండవలెనని నాకు ఆశయున్నది, అది నాకు మరివేలు. అయినను నేను శరీరమందు నిలిచి యుండుట మిమ్మును బట్టి మరి అవసరమైయున్నది" (పిలిప్పి 1:23,24). తరువాత "నేను వెడలిపోవు కాలము సమీపమై యున్నది" యని అతడు వ్రాసెను (2 తిమోతి 4:6); ఇక్కడ 'వెడలిపోవుట' అనుమాటకు ఆదిమ గ్రీకు భాషలో ఓడయొక్క లంగరు త్రాళ్ళు విప్పుట, లంగరు ఎత్తుట,ప్రయాణము నకై తెరచాపలు ఎత్తుట అనుభావము కలదు.

మానవుని శరీరము నిజమైన మనుష్యుడు నివసించే ఒక గుడారము లేక నివాసస్థలము. మరణము అనగా గుడారమును విడిచిపెట్టుట యని చెప్పబడెను. (2 పేతురు 1:13-15). అపొ.పౌలు ఇట్లు వ్రాసెను. "భూమి మీద మన గుడారమైన యీ నివాసము శిథిలమై పోయినను, చేతిపని కాక దేవునిచేత కట్టబడి నదియు, నిత్యమైనదియునైన నివాసము పరలోకమందుమనకున్నదని యెరుగుదుము" (2 కొరింథీ 5:1). ఈ గుడారములో యుండుటను గూర్చి దేహములో నివసించుటను గూర్చి కూడ అతడు పలికెను. (4-8వ) గనుక శరీరాత్మలు రెండు కలిసియున్న స్థితియే జీవము, శరీరము నుండి ఆత్మ ఎడబాటు పొందిన స్థితి మరణము.

బైబిలులో చనిపోయినవారిని తిరిగి బ్రతికించే అద్భుతములు కేవలము ఆత్మలను మరల శరీరములోనికి తెచ్చుటవలన జరిగెను. సారెపతు లోని విధవరాలి కుమారుని ప్రాణము తిరిగి ఇమ్మని ఏలియా ప్రార్థించెను. "యెహోవా నాదేవా.. ఈ చిన్నవానికి ప్రాణము మరల రానిమ్మని యెహోవాకు ప్రార్థింపగా యెహోవా ఏలియా చేసిన ప్రార్థన ఆలకించి ఆ చిన్నవానికి ప్రాణము రానిచ్చినప్పుడు వాడు బ్రతికెను" (1 రాజులు 17:21,22). శరీరము నుండి ప్రాణము వేరైపోయినప్పుడు మరణము వచ్చెను. అతని ప్రాణము మరల రాగా ఆ చిన్నవాడు బ్రతికెను. సమాజ మందిర అధికారి యొక్క కుమార్తెను క్రీస్తు లేపినప్పుడు 'ఆమె ప్రాణము తిరిగి వచ్చెను' (లూకా 8:55; అపో.కా. 9:36-41). ఆమె చనిపోయినప్పు డామె శరీరము నుండి ఆత్మ వెడలిపోయెను; ఆమె మరల బ్రతికినప్పుడు ఆమె ఆత్మ తిరిగి రావలసివచ్చెను. అందువలన ఆమె చనిపోయి యుండగా ఆమె ఆత్మ తప్పక జీవించి యుండెను.

భౌతిక దేహములకు వేరై ఆత్మీయ జీవులు న్నారు; దేవుడు, దూతలు అట్టివారే

(యోహాను 4:24; కీర్తన 104:4; లూకా 24:39; హెబ్రీ1:14). నిజానికి మరణమైన తరువాత మానవుని ఆత్మ ఉనికిని కలిగియుండునని బైబిలు అనేకసారులు వక్కాణించుచున్నది. గోత్ర కర్తలు చనిపోయి తమ పితరుల యొద్దకు చేర్చబడిరి (ఆది 25: 8,9, 17:; 35:29; 49:33; సంఖ్యా 20 :26; ద్వితీ 32:50). దీని భావము ఒకే ఒక్కటై యుండును; ఈ జీవితము తరువాత కూడ వారు ఉనికిని కలిగియున్న వారితో కలిసిరి; ఈ కలయిక ఆత్మల కలయిక గాని శరీరముల కలయిక కాదు. దావీదు చనిపోయిన తన కుమారుడు ఇక ఉనికి లేకుండ పోయెనని తలంచలేదు గాని అతడు శరీరము నుండి వేరై వేరొక స్థలమున జీవించుచున్నాడని నమ్మెను, అతడిట్లనెను : "నేను వాని యొద్దకు పోవుదును గాని వాడు నా యొద్దకు మరల రాడు" (2 సమూ 12:33). అతని జీవితము ను ఒకానొకప్పుడు వీడి తన కుమారుని యొద్దకు వెళ్ళుటకు అతడు నిరీక్షించెను.

"ఆత్మను చంపనేరక దేహమునే చంపు వారికి భయపడకుడి" యని యేసు చెప్పినప్పుడు, శరీరము చనిపోయిన తరువాత ఆత్మ జీవించునని యేసు బోధించెను (మత్తయి 10:28; లూకా 12:24). శరీరము చనిపోయినప్పుడు ఆత్మ చనిపోదు అని దీనిభావము. సరిగదా మానవుడు చంపలేని ఆత్మ మరణము తరువాత జీవించుచునే యుండును, కాని మనుష్యుడు కేవలము మంటితోను జంతు జీవముతోను తయారైన వాడయితే, శరీరమును చంపువాడు అదే సమయములో ఆత్మను కూడ చంపును.

పశ్చాత్తాపపడి చనిపోవుచున్న దొంగతో క్రీస్తు 'నేడు నీవు నాతో కూడ పరదైసులో యుందువని' సిలువపై చెప్పుట వలన మృతులైన వారు జీవించుచు యుందురని మరింత ధృవపరచబడెను (లూకా 23:43). చనిపోయిన తరువాత ఆ దొంగ ఉనికిని కలిగి యుండెనని, ఈ మాటల భావము. అతడు క్రీస్తుతో వెంటనే వేరొక ప్రదేశములో ప్రవేశించబోవుచున్నాడు. వారు చనిపోయిన ఆ దినమందు ఆ దొంగ యొక్క ఆత్మగాని క్రీస్తుయొక్క ఆత్మగాని ఉనికి లేకుండ పోలేదు.

అంతేగాకుండా క్రీస్తు రూపాంతరము పొందినప్పుడు మోషే ఏలియాలు ఆయనతో మాటలాడిన సందర్భములో ఆత్మ వ్యక్తిగతముగా విదేహియై మానవుని మరణ పునరుత్థానము మధ్య జీవించునని బోధింపబడెను. (మత్తయి 17: 1-8; లూకా 9: 28-36). క్రీస్తు రూపాంతరము పొందు సరికి 1500 సంవత్సరములకు ముందే మోషే చనిపోయెను. మరియు నెబో కొండమీద తెలియని ప్రదేశములో అతని శరీరము పాతిపెట్టబడెను. ఏలియా కూడ ఈ భూమిమీద నుండి వెడలిపోయి చాల కాలమాయెను. అయినను మోషే ఏలియాలు ఇంక జీవించుచుండిరి; వారు తమ వ్యక్తిగత రూపురేఖలను వ్యక్తిత్వమును ఇంకను కలిగి

యుండిరి. మోషే ఏలియాలు ఇప్పుడు కూడ లేకుండ పోలేదు.

మానవుడు మృగమువలె శరీరమును మించి జీవించే ఆత్మలేనివాడని ప్రసంగి 3:19,20 బోధించుచున్నదని కొందరు వాదింతురు. అయితే ఆ లేఖన భాగము శరీర విషయములలో మనుష్యుని యొక్కయు మృగముల యొక్కయు మృతి ఒకే రీతిగ యుండునని బోధించుచున్నది. వారిద్దరు చనిపోయి వారువచ్చిన మంటికే తిరిగి పోవుదురు. అయితే ఇంకొక విషయములలో వారు చాలా వేరుగా యున్నారు : మృగములకు గాక మానవునికి అమర్త్యమైన ఆత్మయున్నది (21వ). అల్పజాతి జంతువుల వలె మానవుని శరీరము భూసంబంధమైనది. మరియు అతని మరణము తథ్యము. గనుక ఈ మాటకును కీర్తన 146:4లో చెప్పబడిన 'వారి సంకల్పములు నాడే నశించును' అను మాటలకును సంపూర్ణ సమన్వయత యున్నది. అంతే గాకుండా మరణమైన తరువాత మానవుని ఆత్మ దేవుని యొద్దకుపోవును అని ప్రసంగి 12:7 చెప్పుచున్నది.

సద్దూకయ్యులు ఒకనాడు యేసునొద్దకు వచ్చి ఒక స్వల్పమైన సందర్భమును చెప్పిరి. ఏడుగురు మనుష్యులను వరుసగా పెండ్లి చేసుకొనిన ఒక స్త్రీ చనిపోయెను. అయితే ఆ ఏడుగురిలో ఎవడు పునరుత్థాన దినమందు ఆమెకు భర్తయగునని వారు యేసును అడిగిరి. వారు పునరుత్థానమును, భవిష్యత్ జీవమును అపార్థము చేసుకొనిరని యేసువారికి చెప్పెను: "లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక మీరు పొరబడుచున్నారు. పునరుత్థాన మందు ఎవరును పెండ్లి చేసికొనరు, పెండ్లి కియ్యబడరు; వారు పరలోక మందున్న దేవుని దూతల వలె నుందురు". మోషే వ్రాసిన లేఖనములను బట్టి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు ఇంకా జీవించుచున్నారని యేసు వారికి నిరూపించెను. "మృతుల పునరుత్థానమును గూర్చి నేను అబ్రహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడనై యున్నానని దేవుడు మీతో చెప్పిన మాట మీరు చదవలేదా? ఆయన సజీవులకే దేవుడు గాని మృతులకు దేవుడుకాదని వారితో చెప్పెను" (మత్తయి 22:29,32; మార్కు 12:18-27). ఈ మాటలను మండుచున్న పొదలో నుండి దేవుడు ముందు మోషేతో చెప్పునరికి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు చనిపోయి అనేక తరములాయెను (నిర్గమ 3:6). అయినను అప్పటికి వారు జీవించుచుండిరి; మరియు ఇప్పుడు కూడ వారు జీవించుచున్నారు. వారి దేహము మాత్రమే నాశనమయ్యెను. చనిపోయిన మిగతా వారందరియెడల కూడ ఇది సత్యమే. క్రీస్తు యొక్క వాదనలోని ప్రముఖ సూత్రమేమంటే "దేవుడు సజీవులకు దేవుడు". ఆయన సజీవులకే దేవుడు కాని మృతులకు దేవుడు కాడు; ఆయన దృష్టికి అందరును జీవించుచు

చున్నారని" యేసు వారికి ఉత్తర మిచ్చినట్లు లూకా వ్రాసెను (లూకా 20:38). ఆత్మ శరీరములో యున్నను, శరీరములో లేకపోయినను ఆయనలో అందరును జీవించుచున్నారు. క్రీస్తు యొక్క సమాధానము సద్దూకయ్యులను ఎల్లప్పటికి సద్దణిచెను.

అనాత్మవాదులు మరణము యొక్క బైబిలు భావమును కోల్పోయిరి. మరణమనగా ఇక లేకుండపోవుటయని వారి నిర్వచనము. కాని అది దేవుని లేఖనములలో ఈ మాట నేరుగా గాని లేక అలంకార రీతిగా గాని ఉపయోగింపబడినను మరణమనగా ఎడబాటే గాని సంపూర్ణ నాశనమని మాత్రము అర్థము కాదు. మూడు రకములైన మరణమున్నది : **1) భౌతికము** – శరీరము నుండి ప్రాణము వేరగుట (యాకోబు 2:26; ఆది 35:18). **2) ఆత్మీయము**– దేవుని నుండి ఆత్మ వేరగుట (ఎఫెసీ 2:1; యోహాను 5:25; ఆది 2:17; యెషయా 59:1,2; మత్తయి 8:22; 1 తిమో 5:6; 1యోహాను 3:14). **3) నిత్యమరణము** – దేవునితో వేరై నిత్యము నరకములో యుండుట (ప్రక 20:14,15; 21:8; మత్తయి 25:46; రోమా 6:23; యాకోబు 5:19,20; 2 థెస్స 1:7-9; యెహెజ్కేలు 18:20). పాపము దేవునికిని మానవునికిని మధ్య ఎడబాటును తెచ్చును, కాని ఆత్మ యెన్నడు ఉనికి లేకుండ నాశనము చేయబడదు.

జీవము కూడ ఈ మూడు భావములలో యున్నది. **1) భౌతికము** (1 రాజులు 17:21,22; లూకా 8:55); **2) ఆత్మీయము** (యోహాను 11:25, 26; 8:51; 1యోహాను 5:21); **3) నిత్యజీవము** (మత్తయి 25:46; తీతు 1:3; 3:7; 1 యోహాను 2:25; ప్రకటన 22:14). నిత్య జీవమునకును నిత్య ఉనికిని ఒక బేధము ఉన్నది. ఈజనన మరణములు రెండు పరిస్థితులును సూచించుచున్నవి. ఐక్యత, ఎడబాటు. మరణమనగా ఒక వ్యక్తి ఒక సంపూర్తిగ లేకపోవుట యని అర్థము కాదు. మానవులందరికి నిత్య ఉనికి యున్నది. పరిశుద్ధ జీవితము వలన కొందరు ఆనందముతోను, మిగిలిన వారు పాపపు జీవితము వలన నిత్య యాతనలోను జీవింతురు. గనుక ఒక విధముగా మానవుడు మరణించి యుండవచ్చును గాని వేరొక విధముగా అతడు జీవించుచున్నాడు; అతడు భౌతికముగా జీవించుచుండినను ఆత్మీయ ముగా చచ్చిన వాడు కావచ్చును.

## 3. మృతులు స్మృతి కలిగినవారా ?

'మరణించిన తరువాత పునరుత్థానమునకు ముందు ఆత్మయొక్క పరిస్థితి యేమిటి? వెడలిపోయిన ఆత్మ స్మృతి కలిగినదా?కాదా? అని అనేకులు అడుగుదురు. ఈ ప్రశ్నలకు పరిశుద్ధ లేఖనములు జవాబిచ్చుట మాత్రమే గాకుండ ఖచ్చితమైన సమాచారమును మనకియ్యగలవు.

ధనవంతుడు, లాజరు గూర్చి ప్రభువు చెప్పినది భౌతిక మరణమునకును పునరుత్థాన

మునకును మధ్య ఆత్మ స్మృతి కలిగియుండునని బోధించుచున్నది (లూకా 16:19-31). భూమిపై జీవించిన జీవితము ను బట్టి శరీరము మరణించిన తరువాత ఆత్మ ఆనందముతో గాని లేక ఆవేదనతో గాని జీవించును. ధనవంతుడు చనిపోయెను. వెంటనే అతడు మహాయాతనలో ఉండెను. అతడు తన వేదనను ఎరిగిన వాడు మాత్రమే గాక భూమిపై ఇంకను జీవించుచున్న తన అయిదుగురు సహోదరుల ను జ్ఞాపకము చేసికొనెను. వారు అతడున్న చోటికి రాకుంటే మంచిదని కోరెను. అతడు భూమిపై తన గత జీవితమును జ్ఞాపకము చేసికొనిన యెడల అతడిప్పుడు ఎందుకు యాతన పడుచున్నాడో అర్ధమగునని తండ్రియైన అబ్రాహాము అతనికి చెప్పెను. ఈలోగా లాజరు కూడా చనిపోయెను. గాని అతడు వెంటనే ఆనందముతో యుండి నెమ్మది పొందుచుండెను. గనుక ఈ ధనవంతుడును, లాజరును చైతన్యము కలిగిన స్థితిలో యుండిరి. భూమిమీద వారి జీవితము ను ఇంకను జ్ఞాపక ముంచుకొన గల్గిరి.

యేసు బహుతేటగా చెప్పిన ఈ సంఘటనను ఒక ఉపమానముగా భావించి దానిని శక్తిహీనముగా చేయుటకు కొందరు ప్రయత్నింతురు. అయితే ఉపమానమేమి, చరిత్ర యేమిలేక ఈ రెండునేమి, లేఖనములు సత్యమునే బోధించును గాని అసత్యమును కాదు. అదొక ఉపమానమని చెప్పుటలో ఈ ఇద్దరి మనుష్యులను గూర్చిన సత్యము మార్చబడదు. కట్టుకథలవలె గాక క్రీస్తు యొక్క ఉపమానములు వాస్తవములు. యేసు ఇక్కడ వర్ణించిన జీవితానంతర పరిస్థితులు యదార్ధమైనవి; ఆయన వాటియొక్క వాస్తవిక స్థితిని వర్ణించెను. "ధనవంతుడొకడుండెను" అని యేసు చెప్పెను. అతడెక్కడ ఉండెను? మరల "లాజరు అను దరిద్రుడుండెను" అని ఆయన చెప్పెను అతడుండెనా? ధనవంతుడు చనిపోయెనా? లాజరు చనిపోయెనా? వారు చనిపోయిరా? వారు చనిపోయిరని యేసు చెప్పెను. ఆత్మీయ సత్యమును బోధించుటకు క్రీస్తు చారిత్రక వాస్తవములను పలుమారులు ఉపయోగించెను. ఈ సంఘటన ఒక కట్టుకథ యని తలంచుట ఎంత బుద్ధిహీనతయో?

ధనవంతుడు, లాజరును గూర్చిన ఈ వర్ణన నుండి రెండు గొప్ప వాస్తవములను మనము నేర్చుకొనవచ్చును 1) మరణమనగా ఇక లేకపోవుట (Annihilation) కాదు; శరీరము క్షీణించి పోయినను ఆత్మ జీవించును మరియు శరీరము తిరిగి మన్నైపోయిన తరువాత అది జీవించును. 2) అశరీరులుగా యున్న ఆత్మలు స్మృతి కలిగిన స్థితిలో యుండును. సంతోషముతో గాని దుఃఖముతో గాని, వారు శరీరములో యుండి జీవించిన దానిని బట్టి అవి యుండును. వారియొక్క ఉనికిని వారెరిగిన వారైయుందురు. వారియొక్క ఉనికిని వారెరిగిన వారై యుండి భూసంబంధ జీవితమును గూర్చి జ్ఞప్తి

కలిగినవారై యుందురు. గనుక శరీరము క్షీణించిన తరువాత మానవుని ఆత్మ స్మృతి కలిగి ప్రత్యేకముగా జీవించగలదని బైబిలు బోధించుచున్నది.

మరణము నష్టము కాదు గాని లాభమే యని పౌలు తలంచెను; అది క్రీస్తుతో కూడ నుండుటకు వెడలిపోవుట, మరియు అది వేలు (ఫిలిప్పీ 1:23). సంతోష దుఃఖములతో మిళితమై ప్రభువును సేవించుట కంటె చనిపోయి సంపూర్తిగ స్మృతి కోల్పోవుట శ్రేష్ఠమని పౌలు చెప్పుచున్నట్లు ఎవరు ఊహించలేదు! ఈ లోకములో జీవించుట కంటె చనిపోయిన తరువాత నున్న పరిస్థితి మరి మేలైనది ఎట్లు కాగలదు? నిజముగా క్రైస్తవునికి చావైతే లాభము (21వ).

పౌలు 2 కొరింధి 12:2–4లో వర్ణించిన తన అనుభవము, అనగా 3వ ఆకాశమునకు, పరదైసులోనికి కొనపోబడుట శరీరమునకు వెలుపల స్మృతి గల ఉనికిని బోధించుచున్నది. ఆ సమయమందు పౌలు శరీరముతో యుండెనో లేక శరీరము లేక యుండెనో నిజానికి అతడెరుగడు. శరీరము లేకయుండిన యెడల అతడు స్మృతి కలిగియే యుండెను. ఈ సందర్భములో ఏమైతే సత్యమో అదే శరీరము నుండి ఆత్మ వేరైన ప్రతి సందర్భము లోను సత్యము, శరీరము నుండి వెడలి పోయిన తరువాత ఆత్మ స్మృతి కలిగి జీవించు చునే యుండును. ఆదిమ హతసాక్షుల యొక్క ఆత్మలు శరీరము లేని స్థితిలో జీవించుచు స్మృతి కలిగి తీర్పు దినము కొరకు కనిపెట్టు చున్నట్లు చెప్పబడెను. (ప్రక 6:9–11). మృతినొందిన నీతిమంతులు ధన్యులు లేక సంతోషముగా యున్నవారు : “ప్రభువు నందు మృతినొందు మృతులు ధన్యులు... వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంటపోవును” (ప్రక 14:13). సంపూర్తిగా స్మృతిని కోల్పోయిన వాడు సంతోషముగా యుండడు; అయినను ప్రభువు నందు మృతినొందు వారు ధన్యులని బైబిలు చెప్పుచున్నది. వారు సంతోషముగా ఉండబోవుదురు అని అది చెప్పుటలేదు కాని వారిప్పుడు సంతోషముగా యున్నారని అది చెప్పుచున్నది.

కొందరు ‘ఆత్మ నిద్రించుటను’ నమ్ముదురు; అంటే మరణమైన తరువాత ఆత్మ స్మృహ కోల్పోయిన స్థితిలో యుండునని వారి భావము. చావును నిద్రగా వర్ణించు లేఖనము లను దీనిని నమ్ము వారుపయోగించి మరణ మునకు పునరుత్థానమునకు మధ్య ఆత్మ స్మృహ లేనిదై యుండునని వారు బోధింతురు (ఉదా: మార్కు 5:39; యోహాను 11:11, అపో.కా.7:60; 1 థెస్స 4:31–35). అయితే నిద్ర అనుమాట భౌతిక మరణము గూర్చి ఉపయోగించబడినప్పుడు ఎల్లప్పుడు అది శరీరములకే గాని ఆత్మలకు వర్తించదు. శరీరములు సమాధులలో నిద్రించును (దాని 12:2; మత్తయి 27:52,

53). గనుక చనిపోయిన వారిని పాతిపెట్టె సమాధుల దొడ్డి నిజానికి మృతదేహములు పునరుత్థానమునకు కనిపెట్టు నిద్రిందు స్థలము, ఆత్మలు సమాధు లలో లేవు. అవి ఎక్కడ నిద్రించుట లేదు గాని అవి చైతన్యము కలిగియున్నవి. ఏలయనగా జీవించుచున్నను మరణించినను 'అందరు జీవింతురు' (లూకా 20:38). గనుక మరణమును వర్ణించుటకు నిద్రించుట అలంకార రీతిగా ఉపయోగింపబడెను; ఏలయనగా నిద్రించుచున్న శరీరమునకు మరణించిన శరీరమునకు పోలికలున్నవి. చనిపోయిన మనుష్యులు నిద్రించుచున్నట్లు అగుపడుదురు. మరణములో శరీరము నిద్రించును గాని ఆత్మ నిద్రించదు. నిద్రించిన మానవుడు ఉదయాన్నే తన పనుల నెట్లు చక్కబెట్టుటకు లేచునో అట్లే సమాధులలో నిద్రించు శరీరములు ఒక క్రొత్త జీవితము కొరకు లేపబడును.

ఆత్మలు నిద్రించు భావము బైబిలులో బోధింపబడలేదు. మరణమునకు పునరుత్థాన మునకు మధ్య గల దీర్ఘకాలములో ఆత్మలు స్మృతి తప్పిన స్థితిలో కాలము గడుపవు. బైబిలులో మరణము అనగా ఆత్మ 'సంపూర్తిగ లేకపోవుట' గాని లేక స్మృతి లేకపోవుట గాని కాదు. వెడలిపోయిన ఆత్మలు జీవించుచున్నవి, స్మృతి కలిగినవి.

### 4. మృతులు ఎక్కడ ఉన్నారు?

మరణములో ఆత్మ శరీరమును విడనాడి ప్రత్యేకముగా స్మృతి కలిగి జీవించును. గాని ఎక్కడ? ఆత్మ సమాధిలో శరీరములో నిద్రించదు. సరిగదా అది సమాధి చుట్టూ ఆవరించుకొని యుండదు. లేక మరికొన్ని మతస్థులు ఊహించుచున్నట్లు అది వేరొక శరీరములో ప్రవేశించదు. ఆత్మలు ఒక శరీరము నుండి వేరొక దానిలోకి వెళ్లుట లేక తిరిగి జన్మించుట అను భావములు బైబిలు బోధకు కేవలము ప్రతికూలముగా యున్నవి. మరణించిన తరువాత ఆత్మ దానిని దయచేసిన దేవుని యొద్దకు పోవునని బైబిలు చెప్పుచున్నది (ప్రసంగి 12:7).

అయితే మరణించిన తరువాత పునరుత్థానము కొరకు కనిపెట్టుటకు ఆత్మలు ఎక్కడికి పోవును? తీర్పు తరువాత చివరి గమ్యమగు పరలోకము లేక నరకము లోనికి అవి పోవునా? లేక మధ్యస్థ నివాసములోనికి పోవునా? ప్రభువు మరల వచ్చునప్పుడు తీర్పుదినమందు, క్రీస్తు విమోచింపబడిన వారితో, "నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" యని చెప్పును. దుర్మార్గులతో ఆయన "శపింపబడిన వారలారా, నిత్యాగ్నిలోనికి పోవుడి. వీరు నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్యజీవమున కును పోవుదురు" (మత్తయి 25:31-46). ఆ దినమందు క్రీస్తు అనుచరులు నీతి కిరీటమును పొందుదురు (2తిమో 4:8; 1

పేతురు 5:4; లూకా 14:14). క్రీస్తు ఇట్లనెను : "మీ హృదయములను కలవరపడ నియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు, నా యందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు. లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును" (యోహాను 14:1-3). పాత నిబంధన కాలములో జీవించిన పరిశుద్ధులు కూడ నిత్యనీతి నివాసములోనికి ప్రవేశించుటకు కనిపెట్టుచున్నారు. పెంతెకొస్తునాడు పేతురు దావీదును గూర్చి చెబుతూ, "దావీదు పరలోకమునకు ఎక్కిపోలేదు". అని ప్రకటించెను (అపో.కా. 2:3-4). గనుక చనిపోయిన వెంటనే ఆత్మలు నిత్యస్థితిలోనికి అనగా పరలోకములో గాని నరకములో గాని ప్రవేశింపవు.

అశరీరులుగా యున్న ఆత్మలన్నియు మరణ పునరుత్థానముల మధ్య జీవించుటకు ప్రభువు ఒక మధ్యస్థ స్థలమును సిద్ధపరచెను. అది పాతాళ లోకము లేక మృతుల లోకము అని (Hades) పిలువబడెను. క్రొత్త నిబంధనలోని రెండు వచనములు ఈ సత్యమును తెలియజేయుచున్నవి : 1) లూకా 16:23, మరణించిన తరువాత ధనవంతుని యొక్కయు లాజరు యొక్కయు ఆత్మలు పాతాళములో (Hades) యుండెను. ధనవం తుడు పాతాళము నుండి కనులెత్తి చూచినట్లు యేసు చెప్పెను. 2) అపో.కా. 2:27:31. యేసు చనిపోయినప్పుడు ఆయన ఆత్మ పాతాళమునకు కొనిపోబడెను. పెంతెకొస్తు నాడు పేతురు దావీదు చేసిన "నీవు నా (క్రీస్తుయొక్క) ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు" అను ప్రవచనమును చెప్పెను. మరల "క్రీస్తు పాతాళములో విడువబడలేదని" అతడు చెప్పెను. మనుష్యుడు చనిపోయినప్పుడు ఆత్మ పాతాళమునకు, శరీరము సమాధిలోనికి కొనిపోబడును. పాతాళము రెండు భాగములుగా విభజింపబడియున్నది. నీతిమంతుల నివాసమగు పరదైసు మరియు దుర్మార్గుల నివాసమగు చీకటి బిలము. పునరుత్థానము నందు నీతిమంతుల ఆత్మలు పరదైసును, దుర్మార్గుల ఆత్మలు చీకటి బిలమును విడుచును. అప్పుడు తీర్పు జరిగిన తరువాత నీతిమంతులు పరలోకములోను దుర్మార్గులు నరకములోను నిత్యము నివసింతురు.

పాతాళము అనగా వాటి నైతిక తత్వమెట్లున్నను ఆత్మలు వెళ్లు ప్రదేశమని అర్థము. పాతాళము అనగా అదృశ్యలోకమని దాని యొక్క ప్రాముఖ్యార్థము. వెడలిపోయిన ఆత్మలుండు ప్రదేశము. భూమిమీద నుండి ప్రజలకు అగోచరమైనను అది దేవునికి అగోచరము కాదు. క్రొత్త నిబంధనలో పాతాళము అనునది ఎల్లప్పుడు అశరీరులుగా

యున్న ఆత్మల ప్రదేశమును సూచించుచున్నది. సమాధి కేవలము శరీరమును స్వీకరించు స్థలము మాత్రమే. Hades అనగా అశరీరులైన ఆత్మల యొక్క సాధారణ స్థలము అని Thayer నిర్వచించెను. గ్రీకు భాషలో Hades అనే పాతాళము అను పదము ఈ దిగువ క్రొత్తనిబంధన వచనములలో కనబడును; మత్తయి 11:23; 16:18; లూకా 10:15; 16:23, అపో.కా. 2:27; 31; ప్రక 1:18, 6:8;20:13-14).

దుష్టుల యొక్క ఆఖరి నివాసము నరకము. అదియే నరకాగ్ని యనికూడ చెప్పబడినది. నరకము లేక నరకాగ్నియను పదములు క్రొత్త నిబంధనలో ఈ దిగువ వచనములలో కనబడుచున్నవి; మత్తయి 5:22, 29, 30; 10:28; 18:9; 23:15,33; మార్కు 9:43, 45, 57; లూకా 12:5; యాకోబు 3:6; గనుక ధనవంతుడు నరకములో నుండి కనులెత్తి చూచెనని యేసుగాని లేక యేసు యొక్క ఆత్మ నరకములో ఉండిపోయెనని పేతురుగాని చెప్పుటలేదు. గాని ఆయన శరీరము సమాధిలో యుండగ ఆయన ఆత్మ పాతాళములో యుండెను. అట్లే ధనవంతుడు, లాజరు కూడ తమ కడవరి స్థితిలో అనగా నరకములో గాని లేక పరలోకములో గాని లేరు. వారి సంఘటన తీర్పు జరుగక ముందున్న స్థితిని వర్ణించెను. ఏలయనగా ఆ ధనవంతునికి భూమి మీద ఇంకా అయిదుగురు సహోదరు లుండిరి. మృతుల పునరుత్థానము, తీర్పు ఇంకా జరుగలేదు; అది కాలాంతమయ్యే వరకు జరుగదు.

Tartarus అనగా కటికచీకటి గల బిలము అనుపదము గ్రీకు నిబంధనలో ఒక్కమారే అగుపడును; "దేవదూతలు పాపము చేసిన ప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళ లోకమందలి కటికచీ కటిగల బిలము లోనికి త్రోసి, తీర్పుకు కావలి లో ఉంచబడుటకు వారిని అప్పగించెను" (2 పేతురు 2:4). పాపములో పడిన దూతలను గూర్చి అక్కడ చెప్పబడినది. యూదా 6వ వచనములో కూడ ఇదే సంగతి చెప్పబడినది. గనుక దుష్టుల యొక్క ఆత్మలు మరణ పునరు త్థానముల మధ్యకాలములో ఆఖరి తీర్పు కొరకు కనిపెట్టుచుయుండు ప్రదేశము పాతాళ లోకములో గల కటిక చీకటిగల బిలము.

పరదైసు అనుపదము పాతాళములో నీతిమంతుల ఆత్మలుండు ప్రదేశమును సూచించుచున్నది. నేడు నీవు నాతో కూడ పరదైసులో యుందువని క్రీస్తు సిలువపై నున్న దొంగతో చెప్పిన దానితో పోల్చిచూచిన, పరదైసు పాతాళములో ఒక భాగమని గ్రహించుకొన గలము. క్రీస్తు పాతాళమునకు వెళ్లెను. క్రీస్తు పరదైసునకు కూడ వెళ్ళెను. గనుక పాతాళములో పరదైసు ఉన్నది. అందువలన పాతాళములో రెండు భాగములున్నవని బైబిలు బోధించుచున్నది. అవి పరదైసు, చీకటి బిలము అనునవి. మరణించిన తరువాత మంచివారు, చెడ్డవారు పాతాళ

మునకు వెళ్లినను, అక్కడ వారి పరిస్థితి సమానముగ యుండదు; కొందరు సంతోష స్థితిలోను మరి కొందరు వేదనగల స్థితిలోను యుందురు.

తీర్పు జరిగిన తరువాత అమర్త్యమైన శరీరములతో విమోచింపబడిన వారుండు నిత్య నివాసమును పరదైసు అను పదము సూచించుచున్నది. (ప్రక 2:7; 2 కొరింధీ 12:4). పరదైసు, అను పదమునకు ఆనంద వనము, సంతోష స్థానము అని యర్థము. లేఖనములలో ఆ పదము ఈ దిగువ భావము లతో వినిగియోగించబడెను:1) ఏదేను వనము 2) నీతిమంతుల ఆత్మలు విశ్రాంతి గైకొనుప్రదేశము 3)పరలోకము (ప్రక 22:1-5).

వినోదము కొరకు స్థిరపరచబడిన ఏదైనా ఒక స్థలము పరదైసు. అది సంతోషస్థితిని కూడ సూచించును. గనుక మానవుని ఆదిమ గృహమును వర్ణించుటకు లేక మరణమైన తరువాత నీతిమంతుల ఆత్మలు పునరుత్థానము కొరకు కనిపెట్టు స్థలమును వర్ణించుటకు లేక తీర్పు తరువాత వారి ఆఖరి నివాసమును, అనగా పరలోకమును వర్ణించుటకు 'పరదైసు' అనుపదము వినియోగింపబడవచ్చును.

క్రీస్తును, సిలువపై నున్న దొంగయు ఆనాడే పరదైసులో యుందురని క్రీస్తు చెప్పినప్పుడు ఆయన అశరీరులుగా యున్న ఆత్మల విశ్రాంతి స్థలమును గూర్చి చెప్పెను (యోబు 3:17; ప్రక 14:13). పరదైసులో ఉండుటయనగా నిస్పృహ గల స్థితిలో యుండుటయని గాని, ఇక ఉనికి కలిగియుండకపోవుటయని గాని లేక పరలోకమని గాని అర్థము కాదు. క్రీస్తు పునరుత్థానుడైన 40 దినముల వరకు పరలోకమున కెక్కి పోలేదను దానిని గమనించుము (లూకా 24:50-51; అపొ.కా. 1:3-11). యేసును, మారుమనస్సు నొందిన దొంగయు పరదైసులో కలిసియున్న యెడల, యేసు మరణించిన తరువాత పాతాళమునకు వెళ్లిన యెడల (అపొ.కా. 2:27,31) పరదైసు పాతాళములో యున్నది. మరియు యేసును ఆ దొంగయు పరదైసులో కలిసి యున్నప్పుడు పరదైసు పాతాళములో యున్నది. మరియు యేసును ఆ దొంగయు పరదైసులో కలిసి యున్నప్పుడు పాతాళములోయుండిరి. గనుక లూకా 23:42లో యున్న పరదైసు రక్షింపబడిన వారి నిత్య నివాసము కాదు; ఏలయనగా క్రీస్తు చనిపోయినప్పుడాయన పరలోకమునకు వెళ్లలేదు.

ఆయన సిలువ వేయబడిన మూడు దినముల తరువాత క్రీస్తుయొక్క ఆత్మ పాతాళము నుండి వెడలివచ్చెను. మరియు ఆయన శరీరము మృతులలో నుండి లేపబడెను. అయితే ఆ దొంగ యొక్క ఆత్మ పాతాళము నుండి వెడలి రాలేదు మరియు అతని శరీరము సమాధిలోనే యుండిపోయెను. పునరుత్థానదినము వరకు అతని ఆత్మ పాతాళములోను, అతని శరీరము సమాధిలోను ఉండును. అదే విధముగా అశరీరులైన ఆత్మలన్నియు వారి శరీరముల

పునరుత్థానము వరకు పాతాళములోనే యుండును. అందువలన నీతిమంతుడు చనిపోగానే అతని ఆత్మ పరలోకమునకు వెళ్లుననియు, దుష్టుడు చనిపోగానే అతని ఆత్మ నరకమునకు వెళ్లుననియు కొందరు చెప్పు సంగతి తేటగా యున్నలేఖనములతో సమన్వయిం చుటలేదు.

ధనవంతుడు లాజరు కూడా పాతాళములో యుండిరి. అయితే వారిద్దరు ఒకే అరలో లేరు. ఏలయనగా వారిలో ఒకడు విశ్రాంతి పొందుచుండెను. మరొకడు యాతన పడుచుండెను. మరియు వారిద్దరి మధ్య గొప్ప అగాధముండెను (లూకా 16:23-26). లాజరు అబ్రాహాము రొమ్మునానుండెను. లూకా 23:43 లోయున్న విశ్రాంతి స్థలమగు పరదైసు అని దీని అర్థము. మరణమైన తరువాత విశ్వాసుల ఆత్మలు ధన్యస్థితిలో ప్రవేశించును. పునరుత్థానము వరకు వారా స్థితిలో యుందురు. అటు తరువాత వారు నిత్య ఆనందములో ప్రవేశింతురు. అంతే కాకుండా, మరణమైన వెంటనే నీతిమంతులకు ఒక ధన్యస్థానము ఎట్లున్నదో అట్లే దేవుని చిత్తప్రకారము నడువని వారికొక యాతన పడు ప్రదేశము పాతాళములో యున్నది. ధనవంతుడు మరణించగా పాతాళమునకు వెళ్లెను మరియు ఆ ప్రదేశములో అతడు నరకములో లేడు. నీతిమంతుల యొక్కయు దుర్మార్గుల యొక్కయు ఆత్మలు పాతాళములో యుండెను; ధనవంతుడు చీకటి బిలము లోను, లాజరు అబ్రాహాము రొమ్మునను ఉండిరి. తీర్పుకు ముందు, తీర్పు తరువాత కూడ భక్తిహీనులకు శిక్ష లభించును. "దుర్నీతిపరులను శిక్షలో ఉంచబడిన వారిని తీర్పు దినము వరకు కావలిలో ఉంచుటకు ప్రభువు సమర్థుడు" (2 పేతురు 2:10). అశరీరులైన దుష్టుల ఆత్మలు చీకటిబిలములో పొందే శిక్షకును ఆఖరి తీర్పు తరువాత వారు పొందే నరక శిక్షకును గల వ్యత్యాసమును గమనించవలెను. పునరుత్థానము, తీర్పు తరువాత కలుగు నరక శిక్షలో శరీరాత్మ లుండును (మత్తయి 10:28; 25:46).

పునరుత్థానమునకు ముందు పాతాళములో ఆనందమును యాతనము ఉండినను, కడపటి ఆనందము లేక శిక్షలు శరీరములు ఆత్మలతో పునరుత్థానము నందు ఏకమగు వరకు, తీర్పు జరుగువరకు కనిపెట్టవలెను; పాతాళములో మంచివారి యొక్కయు చెడ్డ వారి యొక్కయు పరిస్థితి ఎట్లుండినను, పునరుత్థాన మందు వారి స్థితి అదే రకమైన వేరొక పరిస్థితిలోనికి మార్చబడును.

సంగ్రహముగా పాతాళము అనుపదము అశరీరులైన ఆత్మలు మరణమునకు పునరుత్థానమునకు మధ్య యుండు ప్రదేశమును సూచించుచున్నది. పరదైసు, చీకటి బిలము అనునవి పాతాళములోని రెండు అరలు; నరకమనునది పునరుత్థానము తరువాత కలుగు నిత్యశిక్షాస్థలము, గనుక తీర్పు తరువాత దుష్టులు ఉండే ప్రదేశము నరకము. పాతాళమనునది ఆఖరి శిక్షా

స్థలమని లేఖనములలో ఎన్నడు వినియోగింపబడలేదు. సరిగదా నరకము అనుమాట వినియోగింపబడెను. దుష్టుల ఆత్మలు తీర్పు కొరకు కనిపెట్టుచుండు ప్రదేశమగు చీకటి బిలము నరకము కాదు.

తీర్పును గూర్చియు, నిత్యత్వమును గూర్చియు వక్కాణించుచు దేవుని వాక్యము అశరీరులైన ఆత్మల యొక్క మధ్యస్థితిని గూర్చి బహు స్వల్పముగా మాత్రమే చెప్పుచున్నది. ఈ ఆత్మల స్థానము నుండి వచ్చిన బైబిలు వృత్తాంతము ఏదియు లేదు. లాజరు తిరిగి బ్రదికి వచ్చిన తరువాత అక్కడ ఉన్న పరిస్థితులును గూర్చి ఏమియు చెప్పలేదు (యోహాను 11). పౌలు కూడ తాను మూడవ ఆకాశములో ఏమి చూచెనో దానిని గూర్చి కూడా ఏమియు చెప్పలేదు. ఏలయనగా ఆ మాటలు మనుష్యులు పలుకకూడదు. (2 కొరింథీ 12:3,4).

మరణమైన తరువాత ఒకడు తన జీవిత వృత్తాంతమును మార్చుకొను తరుణమేమియు లేదని గమనించుట ప్రాముఖ్యము. మరణము సంభవించినప్పుడు ఆత్మ పాతాళమునకు వెళ్ళగా రక్షింపబడినవారికి, నశించిన వారికి మధ్య గల అగాధము నిర్ణయించబడి యుండెను. (లూకా 16:26; అపొ.కా. 1:25; ప్రక 14:32; ప్రసంగి 14:3; ప్రక 22:11). భూమిపై ఒకడు జీవించిన దానిని బట్టి పాతాళములో అతని పరిస్థితి నిర్ణయించ బడును. అట్లే భూమిపై అతడు చేసిన క్రియలను బట్టి అతని నిత్యబహుమానము నిర్ణయించబడును. (యోహాను 8:21; రోమా 14:12; 2 కొరింథీ 5:10; తీతు 2:11,12). మధ్యస్థస్థితిలో అతని ఆత్మ పరీక్షణములో లేదు. మరణములో పరీక్షణము అంతమగును; అదృష్టము ముద్ర వేయబడును. మరియు అతని గమ్యము చిర కాలము నిర్ణయించబడును. మరణమైన తరువాత పరీక్షణమును గూర్చి బైబిలు ఏమియు చెప్పుట లేదు. "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). శవపరీక్ష సువార్త ఏమియు లేదు (హెబ్రీ 3:7,15). కొందరు తలంచురీతిగా క్రీస్తు నోవహు కాలపు ప్రజలకు పాతాళములో రెండవ తరుణము నేమియు ఈయలేదు. అట్టి వారు 1 పేతురు 3:18-20లో యున్న వచనము లను అపార్థము చేసికొందురు. పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన నోవహు ద్వారా క్రీస్తు సువార్త ప్రకటించెను. దానిని వినిన వారు ఓడ సిద్ధపరచబడుచుండగా ఆ కాలము లో జీవించినవారే (2 పేతురు 2:5; 1 పేతురు 1:10,11; ఆది 6:3; లూకా 4:18; ఎఫెసీ 2:17).

రెండవతరుణము అనే అంశము గూర్చి తరుచుగా అపార్థము చేసికొనబడుచున్న మరియొక వచనము 1పేతురు 4:6, అది మృతులకు కూడ సువార్త ప్రకటింపబడెను. అని చెప్పుచున్నది. అది వ్రాయబడుసరికి మృతులైన వారికి వారు సజీవులై యుండగా

సువార్త ప్రకటింపబడెనని ఆ లేఖనభాగము యొక్క అర్థము.


ఒకడు మరియొకనికి బదులుగా పొందే బాప్తిస్మమును గూర్చి అనగా చనిపోయిన వారిని గూర్చి బ్రతికి యున్నవారే పొందే బాప్తిస్మమును గూర్చి బైబిలు బోధించుటలేదు. 1 కొరింథీ 15:29లో పౌలు చెప్పినదేమంటే ప్రజలు తమ శరీర పునరుత్థానమును మననస్సులో నుంచుకొని బాప్తిస్మము పొందుచున్నారని దానియర్థము. (అపొ.కా. 18:8; రోమా 6:3,4). 1కొరింథీ 15వ అధ్యాయము యొక్క ప్రముఖ భావమేమంటే క్రీస్తుయొక్క పునరుత్థానముపై మానవుని పునరుత్థానము ఆధారపడి యున్నది. జీవించినను, మృతుడైనను ఒకడు మరియొకని కొరకు బాప్తిస్మము పొందుట అసాధ్యము.

అంతేకాకుండా మృతులైన వారికిగాని లేక వారి నిమిత్తముగాని ప్రార్థించవలెనని బైబిలు ఆజ్ఞాపించుటలేదు (1తిమో 2:5; రోమా 8:34; హెబ్రీ 7:25). ప్రతి క్రైస్తవుడు ఒక యాజకుడు మాత్రమేగాక అతడు పరిశుద్ధుడు (1 పేతురు 2:5; 1 కొరింథీ 1:2). అతడు పరిశుద్ధులకు లేక పరిశుద్ధుల ద్వారా గాక క్రీస్తు ద్వారా దేవునికి నేరుగా ప్రార్థన చేయును. చనిపోయిన వారిని గూర్చి ప్రార్థించుట ఒక మూఢనమ్మకపు విచారము. అట్లే చనిపోయినవారు భూమిపై యున్నవారికి ఏ మేలును చేయలేరు. జీవించియున్న తన సహోదరుల సహాయము నిమిత్తము ధనవంతుడు బతిమాలుకొనినను అది నిష్ప్రయోజనమాయెను. మనలను విడిచి వెళ్ళిపోయిన వారి స్థితిని మార్చుటకు మనము ఇప్పుడు చేయగలిగినది ఏమియులేదు; ఏలయనగా ఒక గొప్ప అగాధ అప్పుడే నిర్ణయింపబడి యున్నది.

## 5. శరీరము లేపబడునా?

మృతుల పునరుత్థానమును గూర్చి బైబిలు బోధించుచున్నది. యేసు ఇట్లనెను : "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలోనున్న వారందరు ఆయన శబ్దమువిని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడుచేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28,29). నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగ బోవుచున్నదని పౌలు చెప్పెను (అపొ.కా. 24:15). పునరుత్థాన శరీరము మార్చబడిన శరీరము. మన మందరము మార్చబడు దుము అని పౌలు చెప్పెను. ఈ మార్పు తృటి కాలములో, కనురెప్ప పాటు కాలములో జరుగును. మృతులు లేపబడుదురు; క్రీస్తు వచ్చుసరికి జీవించుచున్నవారు చనిపోరు గాని వారి శరీరములు అమర్త్యములగును (ఫిలిప్పీ 3:21). "క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది;

# మృతులు ఎక్కడ ఉన్నారు ?



మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించు కొనవలసియున్నది" (1కొరింథీ 15:53).

యేసు మరల వచ్చునప్పుడు మానవులు ఆత్మలు పాతాళమును వీడుననియు, ఆ యాఖరి దినమున శరీరములు లేపబడు ననియు లేఖనములు చెప్పుచున్నవి. కాలాంతమున ఆత్మలు పాతాళమునుండియు. పునరుత్థానము నొందిన శరీరములు సమాధుల నుండియు వచ్చును; ఆ సమయ మందు ఆత్మలన్నియు పునరుత్థానమునొందిన వాటి అమర్త్య శరీరములతో ఏకమగును (యోహాను 5:28,29; 1థెస్స 4:14; ప్రకటన 1:18; 20:13). ఇది పాతాళము యొక్క అంతమగును (ప్రకటన 20:14). అప్పుడు మానవులు నిత్య బహుమానమును లేక నిత్య శిక్షను పొందు గొప్ప తీర్పుదినముండును. (మత్తయి 12:41,42; 16:27; 25; 31-46; అపొ.కా. 17:31; 24:15).

క్రీస్తు మృతులలో నుండి పునరుత్థానుడ గుట వలన మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను (2 తిమో 1:10). దేవునికి నమ్మకముగా యున్న కుమారుడు భయపడవలసినది మరణములో ఏమియు లేదు (హెబ్రీ 2:14,15). క్రీస్తు మరణమును జయించెననియు, చివరిగా మృతులందరు లేతురనియు అతడెరుగును. అందువలన కీర్తనల గ్రంధకర్తతో గాఢాంధకారపు లోయలో నేను సంచరించినన ఏ అపాయమునకు భయపడను అని అతడు చెప్పగలడు (కీర్తన 23:4; రోమా 8:38,39).

## 6. భావిలో గుర్తుపట్టు సంగతి ఏమిటి?

చివరిగా, విమోచింపబడినవారు పర లోకములో ఒకరినొకరు ఎరుగుదురా? ఈ అంశముపై బైబిలు నేరుగా చెప్పకపోయినను, వారు ఒకరినొకరు గుర్తెరుగుదురనే భావమునిచ్చు అనేక లేఖనములు కలవు. భౌతిక సంబంధ బాంధవ్యములు పరలోకములో యుండవని యేసు చెప్పెను (మత్తయి 22:30; మార్కు 12:25); కాని జ్ఞాపకశక్తియు, వ్యక్తిగత రూపురేఖలును భవిష్యత్ స్థితిలో యుండునని ఆయన బోధించెను. ఇది గుర్తెరుగుట కవుసరమైన ప్రముఖ విషయములు (మత్తయి 25:34-46; ప్రక 6:9,10). పాతాళములో యుండి ధనవంతుడు లాజరును గుర్తుపట్టి కృపకొరకు బ్రతిమాలెను (లూకా 16:23,24). క్రీస్తు రూపాంతరము పొందిన కొండపై పేతురు మోషేను, ఏలియాను గుర్తెరుగ గలిగెను (మత్తయి 17:3,4).

పరలోకమునొక విందుగా యేసు పోల్చి చెప్పుటలో ఒకరినొకరు గుర్తుపట్టుట అందులో ఇమిడియున్నది; "అనేకులు తూర్పు నుండియు పడమట నుండియు వచ్చి అబ్రాహాముతో కూడను ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను, పరలోక రాజ్యమందు కూర్చుందురు" అని ఆయన చెప్పెను

(మత్తయి 8:11). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు తెలియుదురా? వారు తెలియు వారయిన యెడల తప్పక ఇతరులు కూడ తెలియబడుదురు. అన్ని యుగములలో యున్న దేవుని కుటుంబము అంతయు తండ్రి యింటిలో యుండుటయే పరలోకము. అక్కడ దేవుడు వారి కన్నుల ప్రతి బాష్పబిందువు తుడిచివేయును (ప్రకటన 21:4). నీతిమంతుల ఆత్మలు దయ్యములవలె గాక అమర్త్యమైన పునరుత్థాన శరీరములో యుండును. (1కొరింథీ 15:42-54).

చనిపోయిన దావీదు కుమారుడు ఇంకా సమాధి చేయబడకముందు దావీదు "నేను వానియొద్దకు పోవుదును గాని వాడు నా యొద్దకు మరల రాడు" అనెను (2 సమూ 12:23). నేను త్వరలో అతనితో యుందును అని దీని భావము. తన కుమారుని గుర్తెరుగు భావము ఇందులో ఇమిడి యుండలేదా? మరణమైన తరువాత ఆ కుమారుని అతడెన్నడు గుర్తెరుగని యెడల నేను వాని యొద్దకు పోవుదునని దావీదు చెప్పుటలో అతనికి లభించే ఆదరణ యేమున్నది? పౌలు ద్వారా క్రైస్తవులుగా మార్చబడినవారు నమ్మకముగా యుండి, రక్షింపబడినవారి లెక్కలో యున్న యెడల పరలోక మందతడు ఆనందించునని అతడు చెప్పెను (ఫిలిప్పీ 2:16; 4:1; 1థెస్స 2:19,20; 2 కొరింథీ 1:14; 4:14). జ్ఞాపకశక్తి నిర్మూలించ బడదని పౌలు ఎరుగును. పాత సహవాసము ను ఒండొరుల శ్రమలను గూర్చిన సంభాషణను, దేవునికి స్తుతి చెల్లించే అవకాశమును అతడు ఎదురు చూచెను. పత్మానుదీవిలో యోహాను క్రీస్తును గుర్తుపట్టెను. ఇది రక్షింపబడిన వారు ఒండొరులను గుర్తుపెట్టుదురని సూచించు చున్నది (ప్రక 1:13).

మనుష్యుడు భూమిమీద ఉండగా పరలోకము గూర్చియు భవిష్యత్ జీవమును గూర్చియు అతనికున్న జ్ఞానము సంకుచితమైనది. సమాధియనంతరమున్న సంతోషము ను గూర్చి అతనికి కొద్దిగా మాత్రమే ఆచూకీ తెలియును. అపొస్తలుడైన యోహాను ఈ తలంపును దిగువ మాటలలో వ్యక్తపరచెను; "ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపర చబడలేదు. గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లు గానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1యోహాను 3:2).

ఇక్కడ పొందే యెడబాటు తాత్కాలికమైన దని క్రైస్తవులు ఎరుగుదురు. వారొకరినొకరు కలసికొని పరలోకమందు ప్రభువుతో నిత్యము జీవింతురు. సమాధియనంతరము జీవము ను, రాబోవు లోకములో విమోచింపబడిన వారందరితో ఏకమై యుండుట అను క్రైస్తవుని కున్న నిరీక్షణ ఎంత ధన్యమైనదో. "కాబట్టి

మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి" (1థెస్స 4:18).

## సంగ్రహము

సమాధియనంతరము మానవులందరికీ నిత్య ఉనికి యున్నదని లేఖనములు ఖచ్చితముగా బోధించుచున్నవి.

మానవుడు దేవుని స్వరూపమందు సృజింపబడినవాడై మూడు పరిస్థితులలో ఉనికిని కలిగియున్నాడు : 1) శరీరము, ఆత్మ భౌతిక కాయములో ఏకమై యున్నవి. 2) శరీరము, ఆత్మ ఎడబాటు నొంది ఆత్మ పాతాళములోను, శరీరము సమాధిలోను ఉండును. 3) పునరుత్థానము నొందిన శరీరము ఆత్మలో మరల లీనమై కడవరి నివాసమగు పరలోకములోనో లేక నరకము లోనో యుండును.

దేవుని మహిమగల పట్టణమగు పరలోకము అతి సుందరమైన పదములతో వర్ణించబడినది. విశ్వాస నేత్రము ద్వారానే పరలోక రమ్యములను మనము పరికించ గలము. అది నిత్యానంద సంతోషములు గల స్థితి. రోగమైనను, బాధయైనను, మరణమైనను, దుఃఖముతో కూడిన ఎడబాటైనను లేని ప్రదేశము అది. దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడడునై యున్నాడో ఆ నిత్య నగరములో జీవించుట ఎంత ధన్యతయో!

- పెర్రి కోతమ్

*I am the good shepherd.*
*The Good shepherd gives*
*His Life for the Sheep.*

*But a hireling, he who*
*is not the shepherd, one*
*who does not own the*
*sheep, sees the wolf*
*coming and leaves the*
*sheep and flees; and the*
*wolf catches the sheep*
*and scatters them.*

*The hireling flees because*
*he is a hireling and does not*
*care about the sheep*

*I am the good shepherd ;*
*and I know my sheep, and*
*am known by my own.*

*As the father knows Me,*
*even so I know the father ;*
*and I lay down*
*My life for the sheep.*

**- John 10 : 11-15**